తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 241 పేజీలు: 8+4 వెల: 6.50











# పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

22 సెప్టెంబర్ 2025 నుండి అమల్లోకి వచ్చిన తగ్గించిన GST రేట్లు

రోజువారీ ఉపయోగించే అనేక వస్తువులపై **0% లేదా 5% GST** ఇప్పుడు ప్రధానంగా 2 పన్ను స్లాబ్ లు మాత్రమే

## సూపర్ GST సూపర్ సేవింగ్స్

ప్రతి కుటుంబానికి ₹15,000 వరకు ఆదా!

వ్యాపారులకు అమ్మకాల పెరుగుదల!

సులభతరమైన GST స్లాబ్ పద్ధతి

పన్ను తగ్గింపుతో సంక్షేమం... ప్రజల ఆర్థికాభివృద్ధికి సోపానం...

## 99% వస్తువులు మరియు సేవలు పన్ను రహితం... (లేదా) కేవలం 5% లేదా 18% GST మాత్రమే..

| వర్గం | గతంలో | ఇప్పుడు | ఆదా |
|---|---|---|---|
| కిరాణా సామాగ్రి | 18/12/5% | NIL/5% | 13% వరకు ఆదా |
| రోజువారీ నిత్యావసరాలు | 18/12% | 5% | 13% వరకు ఆదా |
| ఆరోగ్యం & జీవిత బీమా | 18% | NIL | 18% వరకు ఆదా |
| దుస్తులు & పాదరక్షలు | 12% | 5% | 7% వరకు ఆదా |
| మందులు | 12% | NIL/5% | 7-12% వరకు ఆదా |
| స్టేషనరీ | 12/5% | NIL/5% | 7% వరకు ఆదా |



### వీటిపై కూడా GST రేట్ తగ్గింపు

| వస్తువు | సేవింగ్స్ |
|---|---|
| ట్రాక్టర్లు (1800 సీసీ వరకు) | దాదాపు ₹ 40,000 |
| చిన్న కార్లు (1500 సీసీ వరకు) | దాదాపు ₹ 70,000 |
| సైకిళ్లు/స్కూటర్లు (350 సీసీ వరకు) | దాదాపు ₹ 8,000 |
| టెలివిజన్లు | దాదాపు ₹ 3,500 |
| ఎయిర్ కండిషనర్లు | దాదాపు ₹ 2,800 |

**GST బెటర్ & సింపుల్!**

జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్క నెలలో మీరు ఎంత ఆదా చేస్తున్నారో ఈ QR కోడ్ ద్వారా తెలుసుకోండి.

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**డబుల్ ఇంజిన్ సర్కార్ - ఏపీలో డబుల్ బెనిఫిట్స్ - సూపర్ 6 & జీఎస్టీ 2.0**



మంగళవారం వికె మల్హోత్రా భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఎపిలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సిఎం ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్సీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సిఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఎపిలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పి4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి

## వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ఆ నిధులే కీలకం

## కేంద్ర ఆర్థిక మంత్రికి సిఎం చంద్రబాబు వినతి

**విజయవాడ సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు.

# ఎపిలో ఎయిర్‌బస్ ప్రాజెక్టు

>> గ్లోబల్ క్వాలిటీ మాన్యుఫాక్చరింగ్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌కు అనుకూలంగా ఉన్న రాష్ట్ర ఏరో స్పేస్ పాలసీని వివరించారు. తద్వారా రాష్ట్రాన్ని ఎగుమతి ఆధారిత ఏరోస్పేస్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. ప్రధాన యూనిట్‌తో పాటు సరఫరాదారులు, ఎంఎస్‌ఎంఇలు, భాగస్వాములు కలిసి పనిచేయగల ఇంటిగ్రేటెడ్ క్లస్టర్ ను ఏర్పాటుచేయాలని మంత్రి నారా లోకేష్ ఎయిర్ బస్ ను కోరారు. దీనివల్ల టైమ్ లైన్ రిస్కులు తగ్గడంతో పాటు లోకలైజేషన్ పెరిగి తక్కువ ఖర్చుతో విస్తృతస్థాయిలో తయారీ సాధ్యం అవుతుందని వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న ఏరోస్పేస్ కారిడార్‌లలో అనేక సైటింగ్ ఆప్షన్స్ ఉన్నాయని, అవి ఎయిర్ బస్ ప్రోగ్రామ్ అవసరాలకు, సరఫరాదారుల క్లస్టరింగ్, రవాణ సౌకర్యాలు, భవిష్యత్ విస్తరణలకు అనుగుణంగా ఉంటాయని వివరించారు. ఈ భేటీ కోసం మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా న్యూఢిల్లీ వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడిదారుల ప్రాధాన్య విధానాన్ని, వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండో సౌకర్యం, నిర్దిష్ట గడువులోగా ప్రాజెక్ట్ అమలు వంటి అంశాలతో పాటు చంద్రబాబు బ్రాండ్, ప్రపంచస్థాయి పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించిన ఆయన ట్రాక్ రికార్డ్‌ను వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఎపి దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రపంచ ఏరోస్పేస్ రంగంలో ప్రఖ్యాతిగాంచిన ఎయిర్ బస్ రాష్ట్రంలో యూనిట్ నెలకొల్పేందుకు అవసరమైన పూర్తి ఎకో సిస్టమ్ అందించేందుకు ఎపి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# పెట్టుబడుల ధామం ఎపి

>> వాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం పెట్టుకున్నాం. ఎపిలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ సులభతర వాణిజ్య విధానం అమలు చేయటంలో అగ్రస్థానంలో ఉంది. పోటీ ప్రపంచంలో పెట్టుబడులు ఆకర్షిస్తూ ఉండాలి. సంస్కరణలు ఆలస్యంగా ప్రారంభించినా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నాం. ప్రస్తుతం జిఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా మరింత సులభంగా వాణిజ్యం జరుగుతుంది. కోవిడ్ సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం. యూపిఐ పేమెంట్ విధానాన్ని సింగపూర్, ఫ్రాన్స్ లాంటి దేశాలకూ పరిచయం చేశాం. ఎపి సోలార్, పంప్డ్ ఎనర్జీ, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేలా ప్రాజెక్టులు చేపట్టాం. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని తయారు చేస్తాం. భారత కర్బన ఉద్గారాల రహిత ప్రయాణంలో కీలక భాగస్వామిగా ఏపీ ఉంటుంది."అని ముఖ్యమంత్రి వివరించారు. తీర ప్రాంతంలో ప్రపంచ ప్రమాణాలతో పోర్టులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల నిర్మాణం చేస్తున్నాం. అడ్వాన్స్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహిస్తాం, రైతులకు లబ్ధి కలిగేలా బిగ్ టెక్ కంపెనీలకు ఎపి కీలక స్థానంగా మారుతోంది. సెమీకండక్టర్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులతో గ్లోబల్ టెక్ పవర్ హౌస్ గా భారత్ మారుతుంది. సహజ పర్యాటక ప్రాంతాలు ఏపీకి ఉన్న అతిపెద్ద వనరు, విద్య, వైద్య రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. అమెరికా తర్వాత ఇదే రెండో అతిపెద్ద కేంద్రం అవుతుంది. ఎపిలో మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎపిని సందర్శించిన తర్వాతే ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను. పెట్టుబడులను ఆకర్షించటంలో మాకు ట్రాక్ రికార్డు ఉంది. ఐటీ రంగంతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి అత్యుత్తమ నివాస నగరంగా మార్చాం. ప్రస్తుతం అమరావతి నగరాన్ని గ్రీన్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. అమరావతి సమీపంలో ప్రస్తుతం రోజుకు 7 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. కృష్ణా గోదావరి నదులను అనుసంధానించాం. ఈ ఏడాది ఈ రెండు నదుల నుంచి 5 వేల టిఎంసిల నీరు సముద్రంలో కలిసింది. ప్రపంచంలోని అత్యధిక తలసరిఆదాయం కలిగినవ్యక్తులు ఆంధ్రప్రదేశ్ నుంచేఉన్నారు. సుస్థిరమైన ప్రభుత్వాలు.. సుస్థిరమైన విధానాలు దేశంలో, రాష్ట్రంలో ఉన్నాయి" అని సిఎం చంద్రబాబు చెప్పారు.

# నిర్మాణ అనుమతుల ఫీజు రూపాయే

>> రూపాయి ఫీజు చెల్లిస్తే అనుమతులిచ్చేలా ఏర్పాట్లు చేసింది. ఈ నిర్ణయంతో ప్రజలకు ఏటా రూ.6 కోట్ల ఫీజుల భారం తప్పనుంది. ఈ మేరకు పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఏటా 35 వేలకు పైగా ఇళ్లు,అపార్ట్‌మెంట్లు,ఇతర నిర్మాణాలకు అనుమతులిస్తున్నారు. వీటిపై ఫీజుల కింద రూ.1,500 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. మొత్తం అనుమతుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలు 50 చదరపు గజాల్లోపు విస్తీర్ణంలో నిర్మించుకుంటున్న ఇళ్లు 25-30% వరకు ఉంటున్నాయి. రెండస్థుల్లో వీరు నిర్మించుకుంటున్నా ఇళ్లకు ఫీజుల కింద రూ.3 వేలు నుంచి రూ.4వేల వరకు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో పేదలకు ఈ భారం తగ్గనుంది50 చదరపు గజాల్లోపు ఇళ్ల నిర్మాణాలకు మిగతా నిర్మాణాల్లా పనులు పూర్తయినట్లుగా ధృవీకరణ అవసరం లేదు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను పట్టణ ప్రణాళిక విభాగం తీసుకోవాల్సిన పనికూడా లేదు. ఇందుకు సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం సవరించింది. ఇళ్లనిర్మాణానికే రూపాయి ఫీజువర్తిస్తుంది. ఇదే స్థలంలో దుకాణాల వంటివి నిర్మిస్తే వాటికి యథా ప్రకారం ఫీజులు చెల్లించాలి 60 చదరపు గజాల విస్తీర్ణంలో స్థలంఉండి.. దాన్ని 50 గజా లకు కుదించి చేపట్టేఇళ్ల నిర్మాణాలకు రూపాయి ఫీజు వర్తించదు.

# ప్రకాశం వద్ద తీవ్రస్థాయికి వరద

>> మండలం రామాపురం వద్ద వరద నీరు భారీగా రావడంతో ఆ గ్రామస్తులను పునరావాస శిబిరాలకు అధికారులు తరలించారు.

**లంక గ్రామాలకు ముప్పు**

వరద మరింత పెరిగితే గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని దాదాపు 50 లంక గ్రామాలకు ముంపు సమస్య ఏర్పడనుంది. నాగార్జునసాగర్, పులిచింతల జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి.

**ఒకటిన మరో అల్పపీడనం**

అక్టోబరు ఒకటిన బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. సోమవారం ఉత్తరాంధ్రతోపాటు నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కృష్ణా, గోదావరి పరీ వాహక ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం రెండు ఎన్‌డిఆర్ఎఫ్, నాలుగు ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. పర్యాటకశాఖ బోట్లను తాళ్లతో కట్టేశారు. కృష్ణా నది పరీవాహక లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. గురటూరు జిల్లాలోని తుళ్లూరు, తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని నదీ పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాలకు వరద నీరు చేరింది. తుళ్లూరు, కొల్లిపర మండలాల్లోని లంక గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. కొల్లిపర, దుగ్గిరాల తుళ్లూరు, తాడేపల్లి మండలాల్లో 12 వేల ఎకరాల్లో వరి పంట నీటమునిగింది. కంద, అరటి, పసుపు, కూరగాయల తోటలు నీట మునిగాయి. దాదాపు నాలుగు వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు నీట మునిగినట్లు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లా దాచేపల్లి, అమరావతి, అచ్చంపేట, మాచవరం మండలాల్లో పది వేల ఎకరాల్లో పత్తి పంట దెబ్బతింది. కృష్ణాతీరంలోని ఎనిమిది మండలాల్లో పంటలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కృష్ణాలో 1634 మంది రైతులకు సంబంధించిన 2174 ఎకరాలు ఉద్యానవన పంటలు నీట మునిగాయి. కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లోని అరటి, కంద, బొప్పాయి, తమలపాకులు, కూరగా యలు, మల్బరీ తదితర పంటలు ముంపుకు గురయ్యాయి. ఉత్తర కోస్తా బంగాళాఖాతం అనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆ ప్రాంతంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని వాతావరణం కేంద్రం మంగళవారం వెల్లడించింది. రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వివరించింది. ఇక ఉత్తర అండమాన్ పరిసర ప్రాంతాలలో మంగళవారం అంటే.. ఈ రోజు ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుందని.. అది రేపు అంటే.. అక్టోబర్ 1వ తేదీ నాటికి మధ్య బంగాళఖాతంలో అల్పపీడనంగా మారుతుందని స్పష్టం చేసింది. 2వ తేదీ నాటికి పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించి.. అది వాయుగుండంగా మారుతుందని చెప్పింది. ఇది 3వ తేదీ నాటి దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా జిల్లాల మధ్య తీరం దాటే ఆవకాశం ఉందని వివరించింది. ఈ నేపథ్యంలో అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానాం, ఉభయ గోదావరి జిల్లాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. మరోవైపు.. వర్షాల నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ అప్రమత్తమైంది. అందులోభాగంగా జిల్లా కలెక్టర్లకు కీలక సూచన చేసింది. ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. బాపట్ల, ప్రకాశం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

# విద్యార్థులకు టీచర్లే మార్గదర్శకులు

>> సేవగా భావించి అంకితభావంతో పనిచేస్తారో అప్పుడే విద్యార్థులు వారిని ఎంతో గౌరవిస్తారన్నారు. ఆలా కాకుండా సింప్లి సిటింగ్ అండ్ మంత్లీ టేకింగ్‌లా ఉంటే వారికి సమాజంలో అంత గౌరవం ఉండదని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం పేదవర్గాల పిల్లలే చదువుకుంటున్నారని అన్నారు. ఆ పిల్లల భవిష్యత్తు వారి తల్లితండులను కూడా తెలియదని వారికి తెలిసిందల్లా మా పిల్లవాడు బాగా చదువుకుని పట్టణంలో మంచి ఉద్యోగం చేసుకోవాలని ఆశిస్తారన్నారు. ఒకప్పుడు తమ పిల్లలు ఇంజినీర్లు, డాక్టర్లు కావాలని తల్లిదండ్రులు కోరుకునేవారని, ఇప్పుడు ఐఎఎస్, ఐపిఎస్ కావాలని కోరుకుంటున్నారన్నారు. స్కూల్ దశలోనే విద్యార్థులకు మంచి పునాది వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని అందుకు నిదర్శనం మంత్రి నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు ఎన్నుకోవడమే అని తెలుసుకోవాలన్నారు. సూపర్ 6లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సీపై మొదటి సంతకం పెట్టారన్నారు. మెగా డిఎస్సీ పూర్తి కాకుండా ఋషులు యజ్ఞాలు చేస్తుంటే రాక్షసులు ఆ యజ్ఞాలను పాడుచేసే విధంగా డిఎస్సీ పూర్తి కాకుండా ఉండడానికి ఎన్నో కేసులు వేశారన్నారు. అయినా మంత్రి నారా లోకేష్ అనుకున్న విధంగా మెగా డిఎస్సీని పూర్తి చేయడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతీ పిల్లవాడు చదువుకోవాలని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం అందించారన్నారు. గతంలో ఇంటికి ఒకరికి ఇస్తే నేడు ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మంది పిల్లలకు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో చదువుకుంటున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు పెట్టుబడిదారులకు రాష్ట్రంలో అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అమరావతి నగరాన్ని అమెరికాలో సిలికాన్ వ్యాలీ లాగా క్వాంటం వ్యాలీ లా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుని విద్యార్థులకు పాఠాలు నేర్పించటంలో సఫలీకృతం కావాలని కోరారు. మెగా డిఎస్సీలో 50 శాతం ఉద్యోగాలు సాధించడంలో ఎస్ఎస్ పబ్లికేషన్స్ కృషి అనితర సాధ్యం అన్నారు. లాభా పేక్ష లేకుండా ఈ సంస్థను నిర్వహించడం చాలా గొప్పవిషయం అని మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేసారు.ఎస్ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డిఎస్సీలో 50 శాతం కంటే పైన ఉద్యోగాలు సాధించడం మా సంస్థ పురోభివృద్ధికి నిదర్శనం అన్నారు.

అంతే కాకుండా మా సంస్థ నుంచి రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం మా సంస్థకు గర్వకారణం అని తెలిపారు. ఎన్నో రాష్ట్రస్థాయి ర్యాంకులను స్వంతం చేసుకుని మా సంస్థ గౌరవాన్ని ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కాపాడారన్నారు. మెగా డిఎస్సీలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు పొందిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన శేషాద్రి నాయుడు, విత్తనాల వంశీ కృష్ణలకు రూ. 50,000 చెక్‌లను మంత్రి పార్థసారథి అందించారు. అదేవిధంగా ఎస్ఎస్ పబ్లికేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాకం శేషావలి కుటుంబాన్ని మంత్రి పార్థసారథి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కె. లక్ష్మణ రావు, కె. శ్రీనివాస్, ఐపిఎస్, సైకాలజిస్ట్ నాగేశ్వరరావు, అంగలూరు డైట్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ ఎన్వీజీ ఆంజనేయులు, మెగా డిఎస్సీలో ఉద్యోగాలు సాధించిని ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

01-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, శుక్లపక్షం
నవమి సా.6.56
పూర్వాషాఢ ఉ.8.04
వర్జ్యం : సా.4.26-సా.6.07
దు.ఉ.11.34-మ.12.22
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**వృషభం:** గృహం, స్థలాల కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు.

**మిథునం:** కోర్టుకేసుల నుండి బయట పడతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లాభిస్తాయి.

**సింహం:** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు. మానసిక ప్రశాంత పొందుతారు.

**కన్య :** రాజకీయ, కళా రంగాల వారికి విదేశీ పర్యటనల సూచన.

**తుల :** చేపట్టిన పనులలో అనేకమైనవాటిని విజయవంతంగా పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. నూతన వ్యక్తులు పరిచయాలు.


**ధనుస్సు:** సన్నిహితుల నుండి అతి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

**మకరం:** ఒత్తిడుల నుండి బయట పడతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**కుంభం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం ఉదయ్‌పూర్‌లో బాలేశ్వరి మాతను రూ.51,51,151 కరెన్సీ నోట్లతో అలంకరించిన దృశ్యం

# కరెన్సీ నోట్లతో దుర్గామాత అలంకరణ

**ఉదయ్‌పూర్ (రాజస్థాన్), సెప్టెంబరు 30:** దసరా నవరాత్రుల సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్‌లో బాలేశ్వరి మాతను మంగళవారంనాడు దుర్గాష్టమి సందర్భంగా రూ.51,51,151 కరెన్సీ నోట్లతో అలంకరించి పూజలు నిర్వహించారు. బాలేశ్వర్ యువ మండల్ నేతృత్వంలో రూ.50, రూ.100, రూ.200,రూ.500 నోట్లతో దుర్గామాతను అలంకరించారు. గత మూడేళ్లుగా కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ చేస్తున్నామని, తొలి ఏడాది రూ.11,11,111లతో, రెండో ఏడాది రూ.21,21,121, మూడో రూ.31,31,131,ఈ సంవత్సరం రూ.51,51,151ల విలువైన కరెన్సీ నోట్లతో బాలేశ్వరి మాతను అలంకరించినట్లు బాలేశ్వర్ యువ మండల్ నిర్వాహకులు తెలిపారు.

# జిఎస్టీ తగ్గింపుతో సాగుకు ఊపిరి

>> సేవింగ్స్' కార్యక్రమం జరిగింది. పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు. పరిణితితో కూడిన కలెక్టర్ డ్రైవింగ్ చూసి ప్రజలు ఆశ్చర్యపోయారు. మంత్రి శ్రీనివాస వర్మ కూడా నాగరాణితో కలిసి ట్రాక్టర్‌లో ప్రయాణించారు. ఉప సభాపతి రఘురామకృష్ణరాజు కూడా ట్రాక్టర్ నడిపి రైతులకు ప్రోత్సాహం ఇచ్చారు.

# బేబీ కిట్‌లో మరో రెండు వస్తువులు

>> వేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక 'ఎన్టీఆర్ బేబీ కిట్' పేరుతో పథకాన్ని పునః ప్రారంభించాలని నిర్ణయించింది. మొదట్లో 11 వస్తువులతో బేబీ కిట్ పంపిణీ చేయాలనుకుంది. ఈ కిట్‌కు అయ్యే ఖర్చును రాష్ట్ర బడ్జెట్ నుంచి అమలు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. గతంలో వీటికి ప్రజాదరణ ఉండడంతో బేబీ కిట్‌ల సరఫరా పథకాన్ని పునః ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ పథకాన్ని 2014-19లో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసింది. తర్వాత అధికారంలో వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం కొన్ని సంవత్సరాలు అమలు చేసి రద్దుచేసింది. ప్రస్తుతం నవజాత శిశువుల ఆరోగ్యం కోసం 13 వస్తువులతో కూడిన బేబీ కిట్ అందుబాటులో తీసుకురానున్నారు. రాష్ట్రంలో సగానికి పైగా ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరుగుతున్నాయి.

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి: మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/అపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-11-25) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL13561572, 13713176, 13757381. అనంతపూర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL13757728, 13779448. అనంతపూర్ - సుభాష్ రోడ్; PGA7SGL13406290, 13442827, 13575962, 13605135, 13619241, 13697610, 13696490, 13716691, 13776279. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PJU6SGL13460343, 13639577, 13657187. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL13801625. చీరాల - సంత బజార్; PEJ9SGL13409515, 13639464, 13822429. (11-11-25) గుడివాడ - బిజిఎల్; P563SGL11932377, 11936008, 12037615, 13648715, 13742738, 13776421. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL13442241, 13441837, 13477937, 13496762, 13504858, 13547682, 13548520, 13550063, 13597433, 13624907, 13658771, 13773270, 13801425. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL13774788. కదిరి - ఎన్టీఆర్ సర్కిల్; PIW8SGL13492348, 13617920. మదనపల్లె - ఎన్టీఆర్ సర్కిల్; PEG6SGL13404838, 13458566, 13542860, 13543131, 13683429. నందిగామ - మైన్ రోడ్; PLN1SGL13695757, 13827422, 13822422. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL13696981, 13774587. (12-11-25): కడప - భాగ్యనగర్ కాలోనీ; PGA9SGL13784626. కాకినాడ - జగన్నాయుకపూర్; PBW1SGL13405421. నరసారావుపేట్ - అరుండేల్ పేట్; PEO2SGL13542493. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL13463951, 13807683. నెల్లూర్ - బీజిఎల్; P468SGL13715174. నెల్లూర్ - కనకమహల్ సెంటర్; P19ISGL13406782, 13629581. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL13550900, 13631174, 13618891, 13679720, 13721478, 13746284, 13816778. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL13441144, 13581927. నెల్లూర్ అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL13409099, 13441346, 13530779, 13662459, 13698294. (13-11-25): పీలేరు - కడప రోడ్; PEG3SGL13443632. పొన్నూర్ - బస్ స్టాండ్; PLN2SGL13542945, 13746962. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL13426577, 13574140, 13620135, 13619044, 13676214, 13739159, 13755182. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL13466800, 13512713, 13533561, 13549707, 13544764, 13561002, 13589593, 13629683, 13665655, 13678051, 13744678, 13781482, 13806352, 13826029. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL13432853. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL13444655, 13491841, 13592643, 13660258, 13720997. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL13458560, 13543766, 13595555. (14-11-25) తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL13406990, 13441118, 13444393, 13459469, 13476419, 13527873, 13550829, 13637331, 13697270, 13736930. తెనాలి - గాంధీ చౌక్; PEK2SGL13700545. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL13431094, 13449453, 13715776. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL13582070. తిరుపతి - బీజిఎల్; P442SGL13641339, 13738998, 13804032. తిరుపతి - కోర్లగుంట; PNB1SGL13624003. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL13411678. (17-11-25) తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL13780189, 13780369. తుని - సినిమా రోడ్; PBW9SGL13607273, 13666360. విజయవాడ - అజిత్ సింగ్ నగర్; PLB9SGL13604113, 13820557. విజయవాడ - భవానీపురం; PMB1SGL13450231, 13698652, 13742855, 13780034. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL13528320, 13607970, 13619223. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL13563257, 13701609, 13757270. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL13579523. విజయవాడ - రామవరపాడు; PMB5SGL13681933. (18-11-25): శృంగవరపు - కోట; PBW6SGL13575423. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL13478032. వైజాగ్ - బీజిఎల్; P408SGL13444052, 13607186. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL13462227, 13473171, 13655350, 13719512, 13757002. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL13449446, 13458901, 13648127, 13684621, 13679965, 13738227, 13761204, 13761542, 13800430. వైజాగ్ - హెచ్‌బీ కాలోనీ; PI58SGL13458949, 13745287, 13818227. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL13530188, 13666691, 13762362, 13780224. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL13623477, 13621876, 13680836. (19-11-25) వైజాగ్ - మధురవాడ; PI93SGL13458846, 13579288, 13661569, 13656038, 13759232. వైజాగ్ - ఎన్ఏడీ జంక్షన్; PI94SGL13404545, 13442663. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL13441155, 13561782, 13677552, 13741412, 13740580, 13785393. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL13534827. వైజాగ్ - పెందుర్తి; PI92SGL13457396, 13547769, 13563783, 13638235, 13685939, 13714673, 13737328, 13743594, 13776678, 13817561. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL13509625, 13645216, 13736932, 13756140, 13779765, 13778388. విజయనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL13472969, 13558406, 13807161, 13827582. విజయనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL13403011, 13586890, 13694616, 13717662.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 241 పేజీలు: 8 వెల: 6.50

### అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

పూర్వోదయ పథకం కింద నిధులివ్వండి : కేంద్రమంత్రితో సిఎం

2లో

# పెట్టుబడుల ధామం ఎపి



మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మా విధానం

## ఇన్వెస్ట్‌మెంట్ల ఆకర్షణలో మాకు ట్రాక్ రికార్డు ఉంది

## తీర ప్రాంతం మాకున్న బలం

## విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామికవేత్తలు రావాలి

## ఢిల్లీ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో పెట్టే పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్థానంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పరిశ్రమలకు అనుమతులిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సిఎం పిలుపునిచ్చారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖలో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సిఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విశాఖలో నిర్వహించే 30వ భాగస్వామ్య సదస్సుకు పారిశ్రామిక వేత్తలను, వివిధ దేశాల రాయబారులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం. నవంబరు 14, 15వ తేదీల్లో సిఐఐ భాగస్వామ్య సదస్సు జరుగుతుంది. పరిశ్రమలకు అనువుగా ఉండేలా లాజిస్టిక్స్‌ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల నిర్మాణం చేపడుతున్నాం. సంపద సృష్టికి పెట్టుబడులు రావాలి, సంపద సృష్టిస్తేనే పేదరికాన్ని నిర్మూలించగలం.

ప్రధాని మోడీ వికసిత్ భారత్ 2047 రూపొందిస్తే.. మేం స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన చేశాం. ఎపిని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం. దీని కోసం 10 సూత్రాలను ఆధారంగా చేసుకుని పని చేస్తున్నాం. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నాం. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం... పి4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం. స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్స్, ఏరోస్పేస్ సిటీలను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం." అని సిఎం చెప్పారు. 2026 జనవరి నాటికి ఎపి రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. ఆ తదుపరి రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్ పరికరాలను కూడా ఉత్పత్తి చేసే దశకు చేరుకుంటాం. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పని చేస్తోంది. పనిచేసే యువత భారత్‌కు ఉన్న అతిపెద్ద వనరు. ఇదే దేశాభివృద్ధికి కీలకం. పునరుద్పాదక విద్యుత్ రంగంలో 500 గిగావాట్లను దేశంలో ఉత్పత్తి చేయాలని నిర్దేశిస్తే... అందులో ఎపిలోనే 160 గిగా >>2



మంగళవారం న్యూఢిల్లీలో ఎయిర్ బస్ బోర్డుతో సమావేశంలో కేంద్రమంత్రి రామ్మోహననాయుడు, మంత్రి లోకేష్, ఇతరులు

# రాష్ట్రానికి ఎయిర్‌బస్ ప్రాజెక్టు

## సంస్థ బోర్డుతో చర్చలు జరిపిన మంత్రి లోకేష్

### ఏరోస్పేస్ హబ్‌గా రాష్ట్రం, యూనిట్‌కు పూర్తిగా సహకారం : మంత్రి

**విజయవాడ, సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎయిర్‌బస్ ప్రాజెక్టు ఏర్పాటుకు అన్నివిధాలుగా సహకరిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రధాన యూనిట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ క్లస్టర్‌ను ఏర్పాటుచేస్తే అందుకు అవసరమైన అన్నింటిని అందుబాటులో ఉంచుతామన్నారు. విమానాల తయారీ సంస్థ, ప్రపంచ ప్రఖ్యాత ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ పెట్టుబడుల కోసం రాష్ట్రం మరో ముందడుగు వేసింది. న్యూఢిల్లీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్ బస్ సంస్థ పూర్తిస్థాయి బోర్డుతో ఉన్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీలో ఎయిర్ బస్ ఛైర్మన్ రెనీ ఒబెర్మన్‌తో పాటు ఎయిర్ బస్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు. మేకిన్ ఇండియా, స్వదేశీకరణ అవకాశాల అన్వేషణలో భాగంగా ఎయిర్ బస్ బోర్డ్ మొదటిసారి భారతదేశానికి రావడం జరిగింది. రాష్ట్రంలో ఎయిర్ బస్ ఆధారిత ప్రపంచస్థాయి ఏరోస్పేస్ మ్యానుఫాక్చరింగ్ ఫెసిలిటీతో పాటు దీనికి అనుబంధంగా టైర్1, టైర్2 సరఫరాదారుల సహా ఉత్పత్తి యూనిట్ల రూపంలో కలిసి పనిచేసేలా ప్రతిపాదనను మంత్రి లోకేష్ వారి ముందుంచారు. ఎపిలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భూమి లభ్యతతో పాటు ప్రాజెక్ట్ వేగవంతంగా పూర్తి, >>2



# ఫర్నిచర్, కలపపైనా సుంకాల మోత

## ట్రంప్ పేల్చిన మరో బాంబు

**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్‌ల బాంబు పేల్చారు. ముందుగా చెప్పినట్టుగానే ఫర్నిచర్, కలపపై సుంకాల మోత మోగించారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలతో పాటు అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే ఆ మేరకు తాజాగా కలపపై 10 శాతం, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను తాజాగా విధించారు. ఇవి అక్టోబరు 14వ తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. చైనా సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం దాని ప్రాభవాన్ని కోల్పోయిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే భారీ స్థాయిలో టారిఫ్‌లను వేస్తామని తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో హెచ్చరించారు. ఇక ఇప్పటికే.. సినిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా బయట నిర్మించే సినిమాలపై 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల భారతీయ చిత్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడనున్నట్లు సంబంధిత విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో సోమవారం మరోసారి సుంకాల రూపంలో అంతర్జాతీయ వాణిజ్య భాగస్వాములపై డొనాల్డ్ ట్రంప్ దాడి చేశారు. ట్రంప్ తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ.. దిగుమతి చేసుకుంటున్న కలప, ఫర్నిచర్ ఉత్పత్తులు అమెరికా జాతీయ భద్రతకు విఘాతం కలిగిస్తున్నాయని వాదించారు. ట్రేడ్ యాక్ట్ 1974లోని సెక్షన్ 232 కింద ఈ సుంకాలను విధిస్తున్నట్లు పేర్కొన్నారు. అమెరికా కలప పరిశ్రమ బలహీనపడటం వల్ల కలప మిల్లులు మూతపడే ప్రమాదం ఉందని జాతీయ భద్రత, క్లిష్టమైన మౌలిక సదుపాయాలకు అవసరమైన కలప ఉత్పత్తుల డిమాండ్‌ను తీర్చలేమని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ టారిఫ్‌ల పెంపుతో అప్‌హోల్‌స్టర్డ్ కలప ఉత్పత్తులపై సుంకాలు 30 శాతానికి కిచెన్ క్యాబినెట్‌లపై 50 శాతానికి పెరుగుతాయి. అయితే ఇది అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోని దేశాలకు మాత్రమే వర్తిస్తుందని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. కలప ఉత్పత్తులతో పాటు, పేటెంట్ పొందిన ఫార్మాస్యూటికల్స్, భారీ ట్రక్కుల దిగుమతులపైనా సుంకాలు విధిస్తామని గత వారమే ట్రంప్ ప్రకటించారు. తాజాగా తీసుకున్న ఈ చర్యలు అమెరికాకు కలపను సరఫరా చేసే అతిపెద్ద దేశమైన కెనడాపై అదనపు భారం పడనుంది. మరోవైపు ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు చైనా ఫర్నిచర్‌పై సుంకాలు విధించడంతో ఆ ఉత్పత్తులను ఇప్పుడు మెక్సికో, వియత్నాం నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.

## రాజమండ్రి-తిరుపతి మధ్య విమానం

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాజమండ్రి - తిరుపతి మధ్య అలయన్స్ ఎయిర్ కొత్త విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. ప్రారంభోత్సవం అక్టోబర్ 1, 2025 ఉదయం 9 గంటలకు రాజమండ్రి విమానాశ్రయంలో జరుగుతుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నారు. ఈ కొత్త సర్వీసుతో ప్రజలు సులభంగా, త్వరగా రాజమండ్రి - తిరుపతి మధ్య ప్రయాణించ గలుగుతారు.

## చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపు

### ప్రభుత్వ నిర్ణయం

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో చిరు కాంట్రాక్టర్లకు ప్రభుత్వం దసరా శుభవార్త తెలిపింది. 2014-19 మధ్య పనులు చేసిన చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని నిర్ణయించింది. దాదాపు ఏడేళ్లుగా ఈ బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో రూ.5 లక్షల మేర బిల్లుల చెల్లింపునకు ఆర్థికశాఖ నిర్ణయం తీసుకుంది. ఎపిలో 2019 నుంచి ఇప్పటివరకు చేపట్టిన పనులకు రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపుకు ఎపి ఆర్థికశాఖ నిర్ణయం తీసుకుంది. దీనివలన ఎపిలో దాదాపు రూ.400 కోట్ల మేర చిరు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరనుంది.

## పేదల ఇళ్ల నిర్మాణ అనుమతుల ఫీజు రూపాయే

### పేద, మధ్యతరగతికి తగ్గనున్న భారం

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** పుర,నగరపాలక సంస్థలు,నగర పంచాయితీల్లోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఇళ్ల నిర్మాణ అనుమతుల ఫీజులు భారం కాకుండా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 50 చందరపు గజాల్లోపు విస్తీర్ణంలో చేపట్టే జీ+1,ఆ లోపు భవన నిర్మాణానికి ఫీజు రూపాయింగా నిర్ణయించింది. ధరఖాస్తుతోపాటు ఇంటి నిర్మాణానికి సంబంధించి డ్రాయింగ్‌ను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి >>2

# విద్యార్థులకు టీచర్లే మార్గదర్శకులు



మంగళవారం డిఎస్సీ సక్సెస్ మీట్‌లో మాట్లాడుతున్న మంత్రి కొలుసు పార్థసారథి

## 'సింప్లీ సిటింగ్, మంత్లీ టేకింగ్'లా ఉపాధ్యాయులు ఉండకూడదు..

## మంచి ఉపాధ్యాయుడు ఒక భావితరాన్ని మార్చగలడు: మంత్రి పార్థసారథి

**విజయవాడ, సెప్టెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మంగళవారం నగరంలో మెగా డిఎస్సీ 2025 సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కొలుసు పార్థసారథి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డిఎస్సీ అంటే అందని ద్రాక్ష పండులా ఉండేదని దానిని అందేలా చేసిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో 16 వేల టీచర్ పోస్టులను సకాలంలో పారదర్శకంగా భర్తీ చేశారన్నారు. ఇందులో ఎక్కువగా ఎంపికైన వారు పేద కుటుంబాల నుంచి వచ్చిన వారై ఉంటారని నేను భావిస్తున్నానన్నారు.

డిఎస్సీలో ఉద్యోగం సాధించినవారు ఎంతో బాధ్యతాయుతంగా ప్రభుత్వ స్కూల్స్‌కు వచ్చే పేద విద్యార్థుల పిల్లలకు గుర్తుండే విధంగా విద్యాబుద్దులు నేర్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. స్కూల్లో పాఠాలు నేర్పించడం ఎంతో కష్ట సాధ్యమైన విషయం అని పాఠాలు చెప్పే వ్యక్తి కంటే విద్యార్థుల బ్రెయిన్స్ పది రెట్లు ఎక్కువగా పనిచేస్తామని తెలిపారు. అలాంటి పిల్లలను సక్రమమైన దారిలో పెట్టి విద్యాబుద్దులు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర 2047కు ప్రపంచంలో భారతదేశం నెంబర్ వన్ లాగా ఉండేలాగా విద్యార్థులను టీచర్‌లు సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు.

ఒకప్పుడు టీచర్‌లు అంటే ఒక విధమైన భయం, గౌరవం ఉండేదని నేడు టీచర్‌లు అంటే పరిస్థితి ఎలా ఉందో మనందరం చూస్తూనే ఉన్నామన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఉన్న గౌరవం విద్యార్థుల్లో కొంత తగ్గిందని, ఇది సమాజానికి ఆరోగ్యకరం కాదన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని తెలిపారు. ఎప్పుడైతే ఉపాధ్యాయులు తమ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా, >>2



## ఎన్టీఆర్ బేబీ కిట్‌లో మరో రెండు వస్తువులు

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన వారికి ఉచితంగా అందించే ఎన్టీఆర్ బేబీ కిట్‌లో మరో రెండు అదనపు వస్తువులు చేర్చారు. ఇటీవల ఈ కిట్‌ను పరిశీలించిన సిఎం చంద్రబాబు నాయుడు అదనంగా ఫోల్డబుల్ బెడ్, బ్యాగ్‌ను చేర్చాలని ఆదేశించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ దీని కోసం ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలో ప్రతీ సంవత్సరం సుమారు 3.20 లక్షల మంది తల్లులకు ఎన్టీఆర్ బేబీ కిట్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. శిశు ఆరోగ్య సంరక్షణ కోసం 2016లో టిడిపి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఆతర్వాత వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం కొన్నాళ్లు అమలు చేసి నిలిపి >>2



మంగళవారం జిఎస్టీ అవగాహన ర్యాలీలో ట్రాక్టర్ నడుపుతున్న కలెక్టర్ చదలవాడ నాగరాణి, ట్రాక్టర్‌పై కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ

# జిఎస్టీ తగ్గింపుతో సాగుకు ఊపిరి

### -కేంద్రమంత్రి భూపతిరాజు

### సంస్కరణల అవగాహన ర్యాలీలో ట్రాక్టర్ నడిపి ఆకట్టుకొన్న కలెక్టర్ నాగరాణి


**విజయవాడ సెప్టెంబరు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ పరికరాలపై జిఎస్టీ తగ్గించడం రైతులకు పెద్ద ఊరట కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయని వివరించారు. భీమవరం లూథరన్ స్కూల్ మైదానంలో మంగళవారం 'సూపర్ జిఎస్టీ - సూపర్ >>2

# ప్రకాశం వద్ద తీవ్రస్థాయికి వరద

## నీట మునుగుతున్న ఇళ్లు, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

## నది ఘాట్లలో స్నానాలపై నిషేధం

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ వరద ఉధృతి తీవ్రస్థాయికి చేరుతుంది. ఆనకట్ట వద్దకు 6,86,074 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. ఇక్కడ రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. బ్యారేజీకి చెందిన 69 గేట్లను ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఏడు లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో దసరా శరన్నవరాత్రులకు వచ్చే యాత్రికులు నది ఘాట్లలో స్నానాలు చేయరాదని, జల్లు స్నానం మాత్రమే ఆచరించాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ స్నానాల కోసం నదిలోకి దిగకూడదని హెచ్చరించింది.



ప్రకాశం బ్యారేజీ వద్ద వరద దృశ్యం

**పునరావాస శిబిరాలకు తరలింపు**

ఏకకాలంలో నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో గుంటూరు జిల్లా తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని పలుగ్రామాల్లోకి వరదనీరు చేరింది. పల్నాడు జిల్లా దాచేపల్లి >>2

## వచ్చే ఫిబ్రవరికి ముందే హెచ్-1బి వీసాల్లో మార్పులు

5లో

వార్త

మనుషులందరూ వృద్ధులుగా మారతారు. కాని మంచివారుగా మారటం అరుదు.

-స్వీడన్ బర్గ్

# ఇక 'పైరసీ' ఆటకట్టేనా!

పైరసీ అనగానే చలనచిత్ర ప్రపంచాన్ని ఊపేస్తున్న రక్కసి. దీని బారినపడి తెలుగు చిత్రసీమలో డబ్బు పోసి చిత్రనిర్మాణం సాగిస్తున్న నిర్మాతలకు దాదాపు రూ.3700కోట్ల నష్టం వాటిల్లిందని తేల్చారు. ఇది ఏమంత చిన్న మొత్తం కాదు. సినిమాల మీద ఆధారపడి ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. చిన్నా చితక ఎవరైతేనేం సినీ కార్మికుల ఎంతో మందికి కూడు పెట్టే ఈ రంగం మూలబడితే వారి జీవన విధానానికే గొడ్డలిపెట్టు అవుతుంది. ఏదో సినిమా తీసాక పైరసీ జరిగితే నష్టం కేవలం నిర్మాతకేననుకుంటే పొరపాటు. నష్టాలొస్తే మరో సినిమా తీయడం కష్టం. ఈ నేపథ్యంలో సినీ రంగం కుంటుపడుతుంది. ఎన్నాళ్లుగానో చిత్ర రంగానికి పెను సవాల్‌గా మారిన పైరసీముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోగలగడం అభినందించదగిన విషయం. చాలా సంవత్సరాలుగా అగ్ర కథానాయకుల చిత్రాలు పైరసీకి గురికాగా సినీ హీరోలు మహేష్‌బాబు, చిరంజీవి వంటి వారు 'పైరసీ' మంచి పద్ధతి కాదని సందేశాలు ఇస్తూనే ఉన్నారు. మన భాషా చిత్రాలకే పైరసీ పరిమితంకాలేదు.పరభాషా చిత్రాలను పైరసీకారులు వదలి పెట్టలేదు. దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠాను పట్టుకున్న ఖ్యాతి నగర పోలీసులకు దక్కింది. చెట్టు చాటునో, పుట్ట చాటునో దాగినేరానికి పాల్పడిన వారు దొరకడం సులభమేమో కానీ సినీ థియేటర్లలోఅత్యంత రహస్యంగా కెమెరాలతో పకడ్బందీ ప్లాన్‌తో సినిమాలను కాపీ చేసేవారిని పట్టుకోవడానికే చాలా రోజులు పట్టింది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన దేశంలో మాయచేయడం కష్టమైన పనేం కాదు. మంచికి ఉపయోగపడే పరికరాలే చెడుకు, అక్రమ సంపాదనకు మార్గాలుగా అక్కరకొస్తున్నాయి. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌కు చెందిన యాంటీ వీడియో పైరసీ సెల్ ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. సర్వర్ హ్యాకింగ్‌తోపాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారు. తమిళనాడులోని ఓ ప్రధాన పట్టణం కరూర్‌కు చెందిన ప్రధాన నేరస్తుడు సిరిల్ ఇన్‌ఫంట్ రాజ్, సుధాకరన్‌లు,అశ్వీన్‌కుమార్ (బీహార్) జానా కిరణ్ కుమార్ (హైదరాబాద్) అర్సలన్ అహ్మద్( నార్త్‌గోవా)లతో ఒక ముఠాగా ఏర్పడి పైరసీ కార్యకలాపాలను విజయవంతంగా చేయగలుగుతారని పోలీసుల దర్యాప్తులో తేలింది. వారు పైరసీ చేసిన చిత్రాల సంఖ్య తక్కువేమీ కాదు. వారుగా ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని పైరసీ వీడియోలను రహస్యంగా విక్రయిస్తున్నారు. పైరసీ వద్దంటూ ఎవరెన్ని విజ్ఞాపనలు చేసినా ఎక్కడా ఆగలేదు. కోట్లాది రూపాయల నష్టంతో నిర్మాతలు దిగాలు పడిపోయిన సందర్భాలే ఎక్కువ. కొంతమంది పైరసీ ముఠా నెట్‌వర్క్ సభ్యులు దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్‌లోఉన్నారని తెలిసి అక్కడి వారి వ్యవహారాలను కూడా ఛేదించారు. తాజాగా కుబేర, హరిహర వీరమల్లు, సింగిల్, హిట్ వంటి చిత్రాలను కూడా పైరసీచేశారు. వీరు పైరసీ చేసిన వెంటనే వాటిని తమిళ్ బ్లాస్టర్స్, మూవీ రూల్స్, తమిళ్ ఎంవీసైట్లలో ఉంచుతారు. ఈముఠా నాయకుడు కంప్యూటర్‌సైన్స్ ఇంజినీరింగ్ చేసిన కరూరు నివాసి, 2020 నుంచి నాలుగు వెబ్‌సైట్లు నడుపుతున్నాడు. ఎంతో పకడ్బందీగా ఎవరికీ తెలియకుండా పైరసీ వ్యాప్తి తద్వారా ఈజీమనీ సంపాదించడమే అతని ప్రధాన వ్యాపకం. గత యేడాది ఈపైరసీ అధికస్థాయిలో జరిగినటు నగరపోలీసు కమిషనర్ సి.వి ఆనంద్ మీడియాకు ఈ ముఠా పాల్పడిన చిత్ర విచిత్ర విశేషాలను అందించారు. ఈ ముఠా సభ్యులు రహస్యంగా పైరసీ చేయడం వాటిని విస్తృత పరిచే విషయంలో తీసుకునే జాగ్రత్తలు తదితర పాటించే మెళకువలన్నిటినీ కూలంకషంగా వెల్లడించారు. థియేటర్లలో ప్లే అయ్యే శాటిలైట్ కంటెంట్ ఐడిని, ప్యాస్‌వర్డ్‌లను హ్యాక్ చేస్తున్నారని, ఒకవేళ హ్యాక్ అవకపోతే ఏజెంట్లకు కెమెరాలిచ్చి వాటిని రహస్యంగా రికార్డు చేయిస్తుంటారని లోగుట్టును పోలీసులు గుర్తించారు. పాప్‌కారన్ డబ్బా, కోక్ టిన్, షర్ట్ జేబులో కెమెరాలు, సెల్‌ఫోన్‌లతో కెమెరాలు పెట్టి ఆయా సినిమాలు చిత్రీకరిస్తున్నారు. గత ఏడాదిన్నరలో నిందితుడు జానా కిరణ్ 40 సినిమాలను రహస్యంగా చిత్రీకరించాడు. సినిమా విడుదలైన తొలి రోజునే వాటిని చిత్రీకరించేవాడు. ప్రతి సినిమాకు 300నుంచి 400డాలర్లు బిట్‌కాయిన్స్ రూపంలో తీసుకునేవాడు. ఈటీవి విన్ కంటెంట్‌ను కూడా వదిలిపెట్టలేదు. ఇదిలా ఉండగా గత యేడాది మొత్తం సినిమా ఇండస్ట్రీకి సుమారు రూ.22,400 కోట్ల నష్టం రాగా తెలుగు ఇండస్ట్రీకి సుమారు రూ.3,700 కోట్లు నష్టం వాటిల్లింది. గత ఐదేళ్లలో 500చిత్రాల పైరసీకి పాల్పడిన అంతర్ రాష్ట్రముఠా ఆటకట్టించడం ఇప్పటికైనా నెరవేరడం చాలా మంచిదయ్యింది. డిజిటల్ మీడియాను హ్యాక్ చేయడం, థియేటర్లలో రికార్డు చేసి పైరేటెడ్ సినిమాలను వెబ్‌సైట్‌ల ద్వారా ఇంత విస్తృతంగా పంపిణీ చేయడంలో ఈ ముఠా ఆరితేరింది.ఇలాంటి వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకోగలిగితేనే మరికొందరు మంచి మంచి సినిమాలను నిర్మించగలుగుతారు.. వీరిని అరెస్టు చేసిన సందర్భంలో వెబ్‌కామ్, స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్స్,హార్డ్‌డిస్కులు, ల్యాప్‌టాప్‌లు డాంగెల్స్, పెన్‌డ్రైవ్‌లు వంటి అత్యాధునిక ఎలక్ట్రానిక్ వస్తువులనూ పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. ఐదేళ్లుగా ఈముఠా పోలీసుల కన్నుకప్పి తిరుగుతోందంటేవారు ఏ మేరకు సాంకేతిక నిపుణులో అర్థమవుతోంది. కంటెంట్, రొబస్ట్, ఫోరెన్సిక్స్, వాటర్ మార్కింగ్‌లనే చైన్ కస్టడీని వినియోగిస్తున్నా ఫలితాలు కనపడలేదు. తాజాగా పైరసీ రాకెట్ ముఠాను పట్టివేత సినీ నిర్మాతలను ఆనందంలో ముంచెత్తింది. సినీ రంగం మూడుపువ్వులు ఆరుకాయల చందాన విలసిల్లగల తరుణం ఆసన్నమైంది.

అన్ని స్వర్గాలకంటే కూడా భూమి చాలా ఉన్నతమయినది. విశ్వంలోనే ఇది ఒక గొప్ప పాఠశాల.



స్వామి వివేకానంద

జీవితంలో సంతృప్తిపడడం నేర్చుకున్న వ్యక్తి ఎప్పుడూ ఆనందంగానే ఉంటాడు. అది చేతకాని వ్యక్తి ఎప్పుడూ దుఃఖానికి గురవుతూనే ఉంటాడు.



జార్జ్ ఇలియట్

# మాబ్ సైకాలజీకి మందులేదా?

ఎన్నో దుర్ఘటనలు, ఊరేగింపులలో దేవాలయాలల్లో, పుష్కరాలలో బహిరంగ సభలలో, జనసమూహాలు ఎక్కడున్నా, తొక్కిస లాటలూ జరగటం సర్వసాధారణమయింది. ఇలాంటివాటిని అరికట్టి ప్రజల ప్రాణాలూ, గౌరవ జీవితాలనూ కాపాడటా నికి మార్గాలు లేవా? ఎందుకు లేవు? క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ, మొదట పాలకులు నేర్చుకోవాలి. అలనాడు జరిగిన రైల్వే ప్రమాదానికి కేంద్ర మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి తప్పుకున్నారు. అటు తర్వాత ఎందరో నాయకులు ప్రత్యక్ష బాధ్యత లేకపోయినా బాధ్యత నెత్తిమీద వేసుకొని మార్గదర్శకులుగా ఉన్నారు. ఇప్పుడు అలాంటి దార్శనికత దుర్లభం అయింది. ప్రజల్లోంచి ప్రజాప్రతినిధులోంచి పాలకుల్లోంచి అలాంటి మార్గదర్శకులు వచ్చినప్పుడే మానవ తప్పిదాలను అరికట్టడానికి ఈ ప్రజాస్వామ్యంలో రహదారి ఏర్పడుతుంది.అది సాధ్యమా? సాంకేతిక పరిజ్ఞానాన్నిఅంది పుచ్చుకున్న ఈ కాలంలో ఆన్‌లైన్‌లో ఇలాంటి సమావేశాలు జరుపుకొని తమ సందేశాలను అదించి స్వీయ నియంత్రణతో సక్రమంగా బాధ్యత నిర్వహించుకోవచ్చు కదా! ప్రజలు అప్పుడు క్రమశిక్షణకు కట్టుబడే అవకాశం ఉంటుంది కదా!



రావులపాటి సీతారాం రావు

నాగరిక సమాజ నిర్మాణంలో అసంకల్పితంగా అనాగరికంగా తయారవుతున్నామా అనే సందేహం ఈ మధ్య జరుగుతున్న దుర్ఘటనలు తెలియపరుస్తున్నాయి. కరూర్ దుర్ఘటన (తమిళనాడులో జరిగింది) ఒక్కటి చాలు! ఇలాంటి వాటికి అడ్డం పట్టటానికి. అట్టహాసంగా ప్రతిక్రియా ఉండాలనే తాపత్రయం మన దేశంలో ముఖ్యంగా దక్షిణాదిన రోజురోజుకూ పెచ్చుమీరిపోతున్నది. రాజకీయాల్లోకి సినిమా నటులు వస్తే రాజకీయ ఉన్నత పదవులు వాటంతట అవే వస్తాయనే ఆలోచనలు కాస్త పేరు తెచ్చుకున్న, తెచ్చుకుంటున్న ఏ నటుడికైనా, నటులకైనా ఈ మధ్య ఎక్కువవుతున్నాయి. రాజకీయాల్లోకి ఎవరైనా రావచ్చు. ముఖ్యంగా జన బాహుళ్యంలో పేరున్న జనం మధ్య పెరిగిన ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశిస్తే, వారికున్న విషయ పరిజ్ఞానంతోటి, అపారమైన అనుభవంతోటి సమాజానికి తమవంతుగా, ఇతోధికంగా సేవతోపాటు సహాయ సహకారాలు అందించే అవకాశాన్ని అందిపుచ్చుకోవచ్చు. అంత మాత్రాన వారి రాకతో ప్రతిపక్షాలూ, తమను కాదనుకొనేవారు ఉలిక్కిపడేలా భారీ సభలూ, సమావేశాలు పెట్టి అదుపు చేయలేని సంఖ్యలో జనసమూహాలను రప్పించి అక్కడ ఏదైనా జరుగుతే తమకేమీ సంబంధంలేదని,అది పోలీసుల,ప్రభుత్వాల బాధ్యత అని సుతారంగాచెప్పి తప్పుకోవటం సరికాదేమో! బాధ్యత అనేది కేవలం పోలీసులకూ, ప్రభుత్వాలకే సంబంధించిన సమస్య అనుకుంటే, ప్రజాస్వామ్య పరధులను అవగాహన చేసుకోలేదని భావించక తప్పదు. సినిమా నటులను ప్రేమించనివారు చాలా తక్కువ మంది! నిత్య జీవితంలో వారు భాగమయ్యారు. ఈ మధ్య టివిలూ, మరికొన్ని సౌకర్యాలు వినోదాన్ని, విజ్ఞానాన్ని అందించడానికి దృశ్య మాధ్యమాలు విరివిగా అందుబాటులో ఉండటంతో సినిమాలు చూడటం తక్కువయింది. కానీ పేరుగాంచిన నటుల ఫాన్స్ మాత్రం హెచ్చుసంఖ్యలో జనజీవనంలో భాగం కావటమే కాకుండా, వారు అభిమానించే నటుల మీద యీషణ్మాత్రం కూడా విమర్శలు కానీ, విరుపులు కానీ రానీయకుండా వారి చుట్టూ రక్షణ నిలయాలుగా అభిమాన ఈ సంఘాలు పనిచేయడం ముదావహం. కానీ తప్పొప్పుల విచక్షణ లేకుండా ప్రతిదీ తాము భావించిందే కరెక్టు అని అనుకోవటంలో సమాజంలోని హెచ్చుమందికి ఇబ్బందులు కలుగుతున్నాయి. తమ పేరుతో ఫాన్స్‌సంఘాలు శృతిమించుతున్న సమయాలలో ఈ సంఘాలలో ఉన్న చాలా మంది ప్రసిద్ధులైన నటులు వీరివల్ల ఏ ఇబ్బందులు కలిగినా ఆ సంఘాలను తప్పుపట్టడానికి వెనుకాడటంలేదు. అయినా సరే కొన్నిసార్లు రాజకీయ కార్యకర్తల మాదిరే వెనుకడుగు వేయకుండా తమ మాటే నెగ్గించుకొనే ప్రయత్నం ఈ సంఘాలు చేస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అదృష్టవశాత్తు ఇంతవరకూ ఏ ప్రాముఖ్యత కలిగిన విషయంలోనూ వారు నిర్ణయాత్మకంగా ఉండకపోవడంతో టీ కప్పులో తుపాను మాదిరి ఆ సంఘటనలు చల్లారిపోతున్నాయి. సాధ్యమైనంతవరకూ అభిమాన సంఘాలు ఒక సమస్యను హైటైల్ చేయడం వరకే చేస్తున్నారు. అంతకు మించి ఇబ్బందికరంగా వ్యవహరించకపోవటం గమనార్హం. సమస్యల్లా ఆకతాయిలు విచ్చలవిడిగా తిరిగేవారు, గుంపులు గుంపులుగా నిర్వాహకుల సహకారంతో సభలకు పెద్ద ఎత్తున రావటం మాబ్‌గా రూపాంతరం చెంది ఈ పోలీసుల



మాటకానీ, నిర్వాహకుల మాటకానీ లెక్క చేయకుండా ప్రాణాంతకమైన పరిస్థితులు కల్పించడం ఈ మధ్య ఎక్కువయింది. పైగా కార్యనిర్వాహకులకు పూర్తిగా వారెవరో తెలియదు. పోలీసులు కండిషన్లను లెక్కచేయటం లేదని నిర్వాహకులకు చెబుతున్నప్పుడు వారిని కూడా లెక్కచేయకుండా మాబ్ మెంటాలిటీతో తొక్కిసలాట లాంటి సంఘటనలకు కారణమవుతున్నారు. గుంపులో గోవిందలా వారి పనిఉంది. ఎంత మంది పోలీసులున్నా, బలప్రయోగం చేసినా, పరిస్థితులు అదుపు తప్పటం ఇలాంటి అన్ని సంఘటనల్లోనూ సంభవిస్తున్నాయి. కరూర్ సంఘటన సందర్భంగా నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్‌లోని విషయాలు ఎంతవరకూ వాస్తవాలను ప్రతిబింబిస్తున్నాయో తెలియదు కానీ, ప్రాథమికంగా అనే సాక్షాలుగా కోర్టులలో నిలబడితే, ఇలాంటి ఘటనల్లో అనవసరంగా కోల్పోయిన నిండు ప్రాణాలను,పసి ప్రాణాలను, తల్లుల, తండ్రుల గుండె కోతలను కళ్లముందుంచుతాయి. పోలీసులు ఎలాంటి నిబంధనలు పెట్టి ఈ బహిరంగ సభకు అనుమతి ఇచ్చారో అప్రమత్తం! ఎందుకంటే అలాంటి నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి.శాంతి భద్రతల సమస్యలు ఏర్పడినప్పుడు నిర్వాహకులు, నాయకులూ తమవంతు పాత్రను పోషించకుండా, సమూహాలను నియంత్రించకుండా భారమంతా దేవుడికి వదిలేసి పలాయనం చిత్తశిస్తున్నారు. భారతదేశంలో స్వతంత్ర్యం రాక మునుపు, పరాయి పాలనలో మృగ్గుతున్నప్పుడు జాతిపిత గాంధీ మహాత్ముడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరాకరణోద్యమంలోనైనా, సత్యాగ్రహంలోనైనా సభలూ, సమావేశాలు చేసినప్పుడు ప్రజలు అదుపు తప్పితే ఆ సభలనూ, సమావేశాలనూ ఊరేగింపులనూ వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించి మధ్యలోనే నియంత్రించడానికి, ఆపు చేయడానికి వెనుకాడకపోయేవారు. నిజానికి పరాయి పాలనలో అధికారాలను ధిక్కరించడానికి సహాయ నిరాకరణోద్యమానికి నడుం కట్టినప్పుడు అంతగా నైతిక విలువలను పాటించాల్సిన అవసరం లేదని ఒక్క క్షణమైన ఆలోచించకపోయే నాయకుడు అవటంచేతనే గాంధీ మహాత్మాగా, జాతిపితగా చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. నాయకుడు ముందుండి నడిపించినప్పుడే నాయకులు అని పిలిపించుకోటానికి అర్హత లభిస్తుంది. అప్పుడే సార్థకత నాయకత్వానికి సమకూరుతుంది. స్వతంత్ర భారతదేశంలో మన ప్రజలను మనం పాలించుకుంటున్న రోజుల్లో గతకాలంలోని నాయకులు పాటించిన విలువలను ఇప్పుడు జ్ఞాపకం చేయాలనిపిస్తున్నది. కానీ ఇప్పుడు అవి ఎంతవరకు ఈ కాలపు రాజకీయ ప్రతినిధులూ, నాయకులూ ప్రజలూ పరిగణనలోకి తీసుకోగలరు అని ఆలోచించటానికి కూడా మనస్కరించటం లేదు. కాలం మారిపోయింది. విలువలు అడుగంటాయి. లక్ష్యం సాధించడానికి మార్గం మహత్తరంగా నిర్ణయించుకోవాలన్న నిబంధనలు అటకెక్కాయి. నేనూ,నా అధికారం,నా స్వార్థం నిలువెల్లా ఆక్రమించుకున్నప్పుడు అహం ఏ చిన్న మంచి ఆలోచననైనా మధ్యలోనే త్రుంచేస్తుంది. నా బాధ్యతఅంటూ ఏదీ లేదు. పక్కవాడిదే బాధ్యత, తప్పు నాది కాదు. ఈ సమాజానిదే అన్న ధోరణిలో తప్పించుకొని పోవటానికి అలవాటుపడ్డ వారికి ఎవరేమి చెప్పగలరు. చట్టాలు నిబంధనలూ పరిస్థితులకు అనుగుణంగా మార్చినా ఎవరు పట్టించుకొనే స్థితిలోఉన్నారు?పాతకాలపు సెక్షన్లు 30,144 సి.ఆర్.పి.సి కాగితాలలో, ప్రాథమిక రిపోర్టులలో, దర్యాప్తులలో వినవచ్చేవే. అంతకంటే వాటికి విలువనివ్వటం అనవసరం. ఎప్పుడో నిజానికి అవి అటకెక్కాయి. ఇలాంటి ఎన్నో దుర్ఘటనలు, ఊరేగింపులలో దేవాలయాలల్లో, పుష్కరాలలో బహిరంగ సభలలో, జనసమూహాలు ఎక్కడున్నా, తొక్కిసలాటలూ జరగటం సర్వసాధారణమయింది. ఇలాంటివాటిని అరికట్టి ప్రజల ప్రాణాలూ, గౌరవ జీవితాలనూ కాపాడటానికి మార్గాలు లేవా? ఎందుకు లేవు? క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ, మొదట పాలకులు నేర్చుకోవాలి. అలనాడు జరిగిన రైల్వే ప్రమాదానికి కేంద్ర మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి తప్పుకున్నారు. అటు తర్వాత ఎందరో నాయకులు ప్రత్యక్ష బాధ్యత లేకపోయినా బాధ్యత నెత్తిమీద వేసుకొని మార్గదర్శకులుగా ఉన్నారు. ఇప్పుడు అలాంటి దార్శనికత దుర్లభం అయింది. ప్రజల్లోంచి ప్రజాప్రతినిధులోంచి పాలకుల్లోంచి అలాంటి మార్గదర్శకులు వచ్చినప్పుడే మానవ తప్పిదాలను అరికట్టడానికి ఈ ప్రజాస్వామ్యంలో రహదారి ఏర్పడుతుంది.అది సాధ్యమా? సాంకేతిక పరిజ్ఞానాన్నిఅంది పుచ్చుకున్న ఈ కాలంలో ఆన్‌లైన్‌లో ఇలాంటి సమావేశాలు జరుపుకొని తమ సందేశాలను అదించి స్వీయ నియంత్రణతో సక్రమంగా బాధ్యత నిర్వహించుకోవచ్చు కదా! ప్రజలు అప్పుడు క్రమశిక్షణకు కట్టుబడే అవకాశం ఉంటుందికదా! ●

# అన్ని దానాలలో రక్త దానమే మిన్న

కామిడి సతీష్ రెడ్డి

రక్తదానం ప్రాణదానంతో సమానం. అత్యవసర సమయాలలో శస్త్రచికిత్స సమయంలో రక్తం అవసరం ఉంటుంది. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందక చనిపోయిన వారు అధిక సంఖ్యలో ఉంటున్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంగా జరుపుకుంటారు. 1975 సంవత్సరంలో స్వరూప కృష్ణన్,డా.జె.జి.జొలిల చొరవతో ఈ రక్తదాన దినోత్సవం ప్రారంభం అయినది. రక్తదానం చేయాలని ప్రోత్సహిస్తూ రక్తదానం ఆవశ్యకతను తెలియపరచడం రక్తదాన దినోత్సవం ప్రాముఖ్యతగా చెప్పవచ్చు.నేటికీ గ్రామీణ ప్రాంతాలలో రక్తదానంపై ప్రజలకు యువతకు అవగాహన లేదు. రక్తదానం చేస్తే నీరసించి పోతామని, బలహీనపడి పోతామని అపోహ ప్రజల్లో బలంగా ఉంది. వివిధ స్వచ్ఛందసంస్థలు, రెడ్క్రాస్ లాంటివి గ్రామాల్లో ,పట్టణాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరిస్తున్నారు. ముఖ్యంగా యువత మాత్రం రక్తదానం అంటేనే రెండు అడుగులు వెనక్కి వేస్తున్నారు. ఒకవేళ స్వచ్ఛందంగా రక్తదానం చేసే వారికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల నుండి ప్రోత్సాహం లేకపోవడంచే రక్తదానం చేయడానికి అనేకమంది వెనుకంజ వేస్తున్నసంఘటనలు కోకొల్లలు.ప్రతి ఆరోగ్యవంతుడిలో సుమారు 5నుండి 6 లీటర్ల రక్తం ఉంటుంది. 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు ఉన్న ఎవరైనా రక్తదానం చేయడానికి అర్హులు. ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకు ఓమారు అనగా సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానంచేయవచ్చు. 45 కిలోల బరువు పైన ఉన్న వారు మాత్రమే రక్తదానం చేయడానికి అవకాశం ఉంటుంది. సాధారణంగా ఒక వ్యక్తి నుండి రక్తదాత 350 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. రక్తదానం చేసేవ్యక్తిని వైద్యుల సంరక్షణలో కొన్ని వైద్యపరీక్షలు నిర్వహిస్తారు. హైపటైటిస్ బి, హెచ్ఐవి,రక్తహీనత, బలహీనత, షుగర్,దీర్ఘకాలిక వ్యాధులతో, బాధపడేవారు రక్తదానం చేయడానికి అనర్హులు. ఒకవేళ తెలియక చేసి రక్తం ఉపయోగపడదు. రక్తదానం చేసిన వారికి పూర్తిస్థాయిలో రక్తం 21రోజుల్లో తిరిగి ఉత్పత్తి అవుతుంది.రక్తంలో మొత్తం ఎనిమిది గ్రూపులు ఉన్నాయి 4 నెగటివ్ గ్రూపులు నాలుగు పాజిటివ్ గ్రూపులు రక్తదానం చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీవోనెంబర్ 184ద్వారా ఆ రోజు స్పెషల్ క్యాజువల్ మంజూరు చేయబడుతుంది. ప్రపంచంలో అధిక మొత్తంలో ఓ పాజిటివ్ వారే అధికంగా ఉన్నారు. ఒక యూనిట్ సుమారు 500 మిల్లీ లీటర్లు రక్తంలో మూడు నిండు ప్రాణాలు కాపాడవచ్చు. రక్తదానం చేసేవారు మిగతా వారికన్నా చాలా చురుకుగా ఆరోగ్యంగా ఉంటారు. రక్త గ్రూపులు దేశవ్యాప్తంగా వాని శాతం ఓ పాజిటివ్ 46,ఏ పాజిటివ్ 37శాతం, బి నెగిటివ్ 8శాతం, యే నెగిటివ్ 4 శాతం, నెగిటివ్ 2, ఏబి నెగిటివ్ ఒక శాతం.ఒక శాతం ఏ బి పాజిటివ్. ఒక శాతం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రెడ్ క్రాస్ అనే అంతర్జాతీయ సంస్థ,ఆయా జిల్లాల ఆస్పత్రులకు అనుబంధంగా ఉన్న రక్తనిధి కేంద్రాలు అధిక సంఖ్యలో రక్తాన్ని సేకరిస్తున్నాయి. ప్రతిఏటా వందలాది రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ వేల యూనిట్ల రక్తం సేకరిస్తున్నారు. అలాగే జిల్లా కేంద్రాలు, డివిజన్ కేంద్రాలలో రక్తదాన కేంద్రాలు ఉన్నాయి. అనేక మంది తమ జన్మదినాలు ,పెళ్లి రోజును పురస్కరించుకొని కూడా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ తమ మిత్రులు,బంధువులు, సన్నిహితుల ద్వారా రక్తాన్ని సేకరిస్తున్నారు.బ్లడ్ బ్యాంకులకు అందజేస్తూ తమ దాతృత్వంతో, ఉదారతను చాటుతున్నారు. ప్రైవేటు బ్లడ్ బ్యాంకులలో కల్తీ రక్తాన్ని విక్రయిస్తున్నట్లు కూడా వార్తలు వినవస్తున్నాయి.రెడ్‌క్రాస్,ప్రభుత్వ రక్తనిధి కేంద్రాలలోనామమాత్రపు డబ్బులతో రక్తాన్ని విక్రయిస్తున్నారు. సమాజంలో ఇప్పటివరకు రక్తదానం చేయని వారు అధిక సంఖ్యలో ఉన్నారు. రక్తదానం చేయడం అంటే ఓ మనిషిని బ్రతికించేది. రక్తం ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుంది. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన కొరవడింది.ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కరపత్రాలు, గోడ పత్రికలు, సదస్సుల ద్వారా గ్రామ ప్రజలు యువతలో, మహిళా సంఘాలద్వారా విస్తృత ప్రచారం చేయాలి. రక్తదానం మించిన దానం లేదు అనే నినాదాన్ని విశ్వవ్యాప్తం చేయాలి. ●

# ప్రజావాక్కు



## ఆధారపడటం భవిష్యత్తుకు ప్రమాదం

భారత ఐటీ రంగంఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నా, హెచ్1బివీసాలపై అధిక ఆధారపడటం భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతోంది. ప్రపంచ వలస విధానాలు క్రమంగా కఠినతరమవుతున్న ఈ పరిస్థితుల్లో, స్థిరమైన వ్యూహాలను అవలంబించడం అనివార్యం. స్థానిక నియామకాలనుపెంచడం,రిమోట్‌డెలివరీ విధానాలను అభివృద్ధి చేయడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడంద్వారా సంస్థలు తమ స్వావలంబనను నిర్ధారించుకోవాలి.అదేసమయంలో స్వదేశీ ప్రతిభను పెంపొందించడం అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశం. భారతీయ యువత, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు, తమ ప్రతిభనుప్రదర్శించిస్థానికస్థాయిలో స్టార్ట్‌అప్స్‌ను స్థాపిస్తే, దేశీయఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు, గ్లోబల్ టెక్ రంగంలో మన స్థానం మరింత బలపడుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ఆధిపత్య ధోరణి

సోనమ్ చేసిన తప్పేమిటి తమ ప్రాంతం పైన ఉన్న ప్రేమను తెలియజేయడమే కదూలేదా తనప్రాంతం, అస్తిత్వం నిలుపుకోవదానికి ప్రయత్నించడమేకదా తమ ప్రాంత వనరులపైన తమ అధికారమేఉండాలి అని కోరుకోవడమే కదా, ప్రభుత్వంతో ఇదేతంటా పోరులు చేస్తున్న ఉద్యమానికి సాంఘిక సామాజిక ఆర్థిక కారణాలు ఉంటాయి అయితే ప్రభుత్వం దానిని దేశ రక్షణకు భంగం అంటుంది.శాంతి భద్రతల సమస్యగా చూపడం సామాజిక ఉద్యమ కారులు అయితే వాళ్ళు నడిపే సంస్థలకీ నిధులు వేరే దేశాల నుండి వస్తున్నాయి. ప్రచారంలోకి తేవడం ఆధిపత్య ధోరణి ప్రదర్శించడం పరిపాటిగా మారింది.

- భారత అవినాష్, జనగామ

## నూతన చైర్మన్ ఎంపికలో జాప్యంవద్దు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ ప్రస్తుత చైర్మన్ పదవీ కాలం అక్టోబర్9తో ముగుస్తుంది.పదులసంఖ్యలో నియామకాలు చివరిదశలో ఉన్నాయి.తదుపరి చైర్మన్ ఎంపిక ఆలస్యం అయితే ఇంకొన్ని నెలలు నిరుద్యోగులు తమ ఫలితాల కోసం,నూతన నోటిఫికేషన్ల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితివస్తుంది.ప్రభుత్వం త్వరితగతిన నూతన చైర్మన్ ఎంపిక ప్రక్రియ చేపట్టాలి.

- జి.వి.సాయికుమార్ గుంత, పెనుగొలను

## స్థానిక సంస్థల ఎన్నికలు

అక్టోబర్9న విడుదలకానున్న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాజకీయ వాతావరణాన్ని ఉత్కంఠభరితంగా మార్చబోతోంది. అయితే ఈ ఎన్నికలలో అత్యంత చర్చనీయాంశం బీసీలకు 42శాతం రిజర్వేషన్. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశ్యం సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అధిక ప్రాతినిధిత్వం ఇవ్వడం. కానీ ఈ నిర్ణయం చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ ప్రస్తుతం హైకోర్టులో నిలిచిపోయింది. సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టంచేసింది స్థానిక సంస్థల రిజర్వేషన్ల మొత్తం శాతం 50మించకూడదని. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు అయితే, ఆపరిమితి దాటుతుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజకీయ పరంగా బీసీవర్గాల మన్నన పొందేలా కనిపిస్తోంది. కానీ అది న్యాయస్థానాల పరిశీలనలో ఎంతవరకు నిలబడుతుందన్నది ప్రశ్నార్థకమే.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## భవిష్యత్తు అగమ్యగోచరం

అమెరికా దన్నుతో పాలస్తీనాలోని గాజా సిటీపై పూర్తి పెత్తనం సాధించడానికి ఇజ్రాయల్ కొనసాగిస్తున్న దారుణ మారణ హోమాన్ని చాలాదేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇందుకు సాక్షిగా మొన్న జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఇజ్రాయిల్ అధ్యక్షుడు నెతన్యాహు ప్రసంగం ప్రారంభిస్తుండగా అక్కడ హాజరయిన చాలా దేశాల నాయకులు తమ సీట్లలో నుండి నిరసనను తెలియజేస్తూ బయటకు వెళ్ళిపోయారు. వీరినందరిని ప్రజా వ్యతిరేకులుగా, ఉగ్రవాద సమర్థకులుగా చిత్రీకరించి తన ఉపన్యాసాన్ని కొనసాగించడం జరిగింది. ఉక్రెయిన్ రష్యాల అధినేతలు సంవత్సరం పైగా తమ ఆస్తిపాస్తులను, అమాయక ప్రజలప్రాణాలను పణంగా పెట్టి మారణా యుధాలతో ఆడుకుంటున్నారు.భవిష్యత్తుఅగమ్య గోచరంగా కనుపిస్తున్నది.

- ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## రైతు సమస్యలను పట్టించుకోండి

వ్యవసాయరంగం భారత ఆర్థికవ్యవస్థకు ఆధారస్తంభంగా నిలుస్తోంది.ప్రధానంగా,2013 భూసేకరణ చట్టంప్రకారం, భూమిని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పటికీ పూర్తిస్థాయిలోఅందడం లేదు.అలాగే, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని పునఃసమీక్షించి, రైతుఉత్పత్తులకు అనుకూలమైనవిధంగామార్చాలి.రైతుకువాస్తవలాభంచేకూరేలా చేయాలి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

# సంక్షేమ వసతి గృహాల సమస్యలు పట్టవా?

బి. వీరభద్రం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో 7,65,705 మంది విద్యార్థులు నివాసం ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే 10 నెలల క్రితం డైట్ చార్జీలు పెంచేందుకు అప్పటి బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి, ప్రస్తుత టీజీపీఎస్సీ చైర్మన్ ఆధ్వర్యంలో వేసిన ఉన్నతాధికారుల కమిటీ ప్రతిపాదనల మేరకు డైట్ చార్జీలు 40 శాతం పెంచింది. ఉన్నతాధికారుల కమిటీ జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) సూచనలను పరిగణలోకి తీసుకొని, చివరిసారిగా 2017లో మెస్‌చార్జీలు పెంచినప్పుడు నిత్యావసరాల ధరలు, ప్రస్తుతం రెండు రెట్లు పెరిగిన ధరలను బేరీజు వేసుకొని, సుమారు 22రకాల నిత్యావసరాల ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం పెరుగుదల అధ్యయనం చేసి, పలు సూచనలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు పెంచాలని, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణకు 200శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ఉన్నతాధికారుల కమిటీ ప్రభుత్వం ఎదుట పలు ప్రతిపాదనలతో కూడిన రిపోర్ట్‌ను ఉంచింది. ఉన్నతాధికారుల కమిటీ మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని సూచన చేస్తూనే, ప్రతి నెల వసతిగృహాలకు గ్రీన్ ఛానల్ ద్వారా డైట్ బిల్లులు చెల్లించాలని ఉన్నతాధికారుల కమిటీ కోరింది. రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ ఘటనలు, కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లో విద్యార్థిని మరణించడం కారణంగా ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను దారి మళ్ళించడం కోసం, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నుండి మెస్ చార్జీలు పెంచాలని వస్తున్న ఒత్తిడిల తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగానున్న సంక్షేమ వసతి గృహాల్లో డైట్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి భాజా భజంత్రీలతో అమలుకు సాధ్యంకాని, ప్రభుత్వమే తయారు చేసిన కామన్ మెనూతో హంగూ, ఆర్భాటంగా నూతన డైట్ అమలు ప్రారంభమనీ, ఇక విద్యార్థులకుఆకలి బాధలు ఉండవనీ, ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కావనీ, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణకూ తగు చర్యలు తీసుకొని 200శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్లు ప్రజాప్రతినిధులు అసాధ్యమైన హామీలిచ్చి సన్నాయి నొక్కులు నొక్కారు. 10నెలలైనా చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. పెరుగుతున్న వడ్డీల భారం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారుల కమిటీ చేసిన ప్రతిపాదనలలో కేవలం మెనూ చార్జీలు పెంచడం మాత్రమే కాదు, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెలా



డైట్‌చార్జీలు సంక్షేమ వసతి గృహాలకు చెల్లించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రతీనెల డైట్ చార్జీలు చెల్లించకుండా, విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలతో డైట్ అందించడం సాధ్యపడదు. గతం కంటే నేడు పెరిగిన చార్జీలతో విద్యార్థులకు డైట్ అందిస్తున్న కారణంగా సంక్షేమ వసతి గృహాధికారులకూ డైట్ చార్జీలు సకాలంలో చెల్లించక పోవడంతో అదనపు భారంగా మారింది. ఫైనాన్షియర్స్‌ల దగ్గర వడ్డీలు, ఇఎమ్ఐ లతో పర్సనల్‌లోన్లు, తమ పుస్తెల తాడులమ్మి, తాకట్టు పెట్టి, విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాల్లో రెగ్యులర్ మెనూ ప్రకారం భోజనం అందించాల్సిన దుస్థితి ఏర్పడింది.అద్దె భవనాల కిరాయిలూ, కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించడం లేదు.రాష్ట్రంలో సుమారు 2300ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, 400కు పైగా గురుకులాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ప్రైవేటు బిల్డింగ్ ఓనర్లకు కిరాయిలు చెల్లించకపోగా బిల్డింగులకు తాళాలు వేసినసందర్భాలు లేకపోలేదు. కనీసం కరెంట్ బిల్లులు చెల్లించకపోయినా డిస్కంలు నిరంతరాయంగా పవర్‌సప్లై చేస్తున్నాయి. సంక్షేమ వసతి గృహాలకు, గురుకులాలకు నిత్యవసర వస్తువులు కూరగాయలు, పాలు, కోడిగుడ్లు,చికెన్, అరటిపండ్లు అందించే టెండరుదారులు తమ బిల్లులు చెల్లించకపోవడంతో చేతులెత్తేశారు. కొన్నిచోట్ల 15రోజులకు సరిపడా ఒకేసారి కూరగాయలు వేస్తే మురిగిపోతున్న సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటు టెండర్ దారులకు, బిల్డింగ్ ఓనర్లకుబిల్లులు చెల్లించకపోవడంతో సంక్షేమ వసతి గృహాల అధికారులు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులపైన తీవ్ర ఒత్తిడులు తీసుకొస్తున్నారు. కేజీబీవీలలో చదువుకునే విద్యార్థులు ఇతర గురుకులాలు,ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో పోలిస్తే తీవ్ర వివక్షతను ఎదుర్కొంటున్నారు. ఉపాధ్యాయుల కొరత, మౌళిక సదుపాయాలు, నిధుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఇతర విద్యార్థులతో పోల్చినప్పుడు తమకు కల్పిస్తున్న సదుపాయాలు చాలా పరిమితమైనవి. అక్కడ పనిచేసే ఉద్యోగులు తమని పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవిత భీమా, ఆరోగ్య భీమా తమకు వర్తింపజేయాలని, 20సంవత్సరాలుగా శ్రమదోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వం కేజీబీవీలు పట్ల వివక్ష వీడాలి. ప్రతిఏటా తగ్గుతున్న విద్యార్థుల సంఖ్యపెరుగుతున్న డ్రా పౌట్స్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతియేటా సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థుల సంఖ్యతగ్గిపోతుంది. వసతిగృహాల వ్యవస్థ నిర్వీర్యం అవుతోంది.వసతి గృహాల్లో నాసిరకం భోజనం, అపరిశుభ్ర పరిసరాలు, వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు, అధికారుల నిర్లక్ష్యం, చాలీచాలని తిండి కారణంగా తల్లిదండ్రులు విసుగెత్తి విద్యార్థులను ఇండ్లకు తీసుకెళ్తున్నారు. దీనితో ఏటేటా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది.ప్రభుత్వం తక్షణమే స్పందించి వసతి గృహాలపై దృష్టి సారించి తగు సదుపాయాలు కల్పించాలి. లేనిపక్షంలో సంక్షేమవసతి గృహాలు రానున్న రోజుల్లో ప్రభుత్వ విధానాలతో మూతపడే పరిస్థితి ఏర్పడుతుంది. ●

మన వి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వచ్చే ఫిబ్రవరికి ముందే హెచ్-1బి వీసాల్లో మార్పులు

## అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్




**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** హెచ్-1బి వీసాల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బి వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బి వీసాకు దరఖాస్తు చేసుకునే వారికే అమలు చేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. '2026 నుంచి ఈ ప్రక్రియ అంతా అమలులోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయి' అని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏమిటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. హెచ్-1బి కోసం ప్రస్తుతం ఉన్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. వీసాలపై అమెరికా కాంగ్రెస్‌లో మరో బిల్లు.. హెచ్-1బి, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యుఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సెనెటర్లు చక్‌గ్రాస్లీ, డిక్ దర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరకట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

# అమెరికా ఆనాడు యుద్ధం వద్దని ఒత్తిడి తెచ్చింది..

## కేంద్ర మాజీ హోంమంత్రి చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 26/11 ముంబై ఉగ్రదాడులపై కేంద్ర హోం శాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కీలక సమాచారాన్ని వెల్లడించారు. ముంబై దాడుల అనంతరం తాను కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు తీసుకోవడం నుంచి పాక్‌పై ప్రతిదాడికి అడ్డుపడిన పరిస్థితులను ఆయన ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ముంబై ఉగ్రదాడుల అనంతరం పాకిస్థాన్‌పై సైనిక చర్యకు ఆలోచించినప్పటికీ అంతర్జాతీయ ఒత్తిడులు, ముఖ్యంగా అమెరికా నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగా ఆ నిర్ణయం నిలిచిపోయిందని చెప్పారు. అప్పట్లో పాకిస్థాన్‌పై దాడి చేయాలని తన మనసులో ఉందని, అయితే సైనిక చర్యకు దిగరాదని యూపీఏ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ముంబై ఉగ్రదాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోయిన కొద్ది రోజులకే కేంద్ర హోం మంత్రిగా పి.చిదంబరం బాధ్యతలు చేపట్టారు. అప్పుడు ప్రపంచం అంతా యుద్ధం ప్రారంభించవద్దని చెప్పడానికి ఢిల్లీకి వస్తోందని, నాటి అమెరికా విదేశాంగ కార్యదర్శి కండోలిజా రైస్ ప్రత్యేకంగా తనను, ప్రధానిని కలిసేందుకు ఢిల్లీకి వచ్చారని చెప్పారు. యుద్ధంపై ముందుకు వెళ్లొద్దని తమను కోరారని వెల్లడించారు. పాకిస్థాన్‌కు బదులు చెప్పాలని తన మనసులో ఉందని, దీనిపై ప్రధానమంత్రి, ఇతర ముఖ్య వ్యక్తులతో చర్చించానని చెప్పారు. అయితే భౌతికంగా కాకుండా దౌత్యమార్గాలను ఉపయోగించాలని చివరికి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. చిదంబరం వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందించారు. ముంబై దాడుల అనంతరం హోం మంత్రి భాధ్యతలు తీసుకునేందుకు తొలుత చిదంబరం నిరాకరించారని, పాకిస్థాన్‌పై మిలటరీ చర్యను ఆయన కోరుకున్నప్పటికీ ఆయనపై ఇతరులు విజయం సాధించారని అన్నారు. పాక్‌పై ప్రతీకార చర్యలను కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ అడ్డుకున్నారా, ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అడ్డుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. యూపీఏ ప్రభుత్వంపై కండోలీజా రైస్ ప్రభావం ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. 2008 నవంబర్ 8న ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబాకు చెందిన 10 మంది పాక్ ఉగ్రవాదులు ముంబైలోని పలు కీలక ప్రాంతాల్లో ఒకేసారిదాడులకు దిగారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ రైల్వే స్టేషన్, ఒబెరాయ్ ట్రిడెంట్, తాజ్ మహల్ ప్యాలెస్ అండ్ టవర్ హోటల్, కామా ఆసుపత్రి, నారిమన్ హౌస్‌లపై విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోగా, 308 మంది గాయపడ్డారు. లష్కరే ఉగ్రవాది అజ్మల్ కసబ్ ఒక్కరే ముంబై పోలీసులకు పట్టుబడగా, 2012లో అతన్ని ఉరితీశారు.

# భారత్ జిసిసిలవైపు అమెరికా కంపెనీల ఫోకస్

## వర్క్‌ఫ్రం ఇండియా అంటున్న టెక్ దిగ్గజాలు

## ట్రంప్ హెచ్1బి వీసా ఫీజుల భారం

**బెంగుళూరు,సెప్టెంబరు 30:** అమెరికా అధ్యక్షుడు వీసా ఫీజులు ఒక్కసారిగా లక్ష డాలర్లకు పెంచడంతో ఇపుడు అమెరికా సంస్థలన్నీ కూడా భారత్‌కేంద్రంగా పనులను షిఫ్ట్‌చేసే ఆలోచనలో పడ్డాయి. అమెరికా టెక్ సంస్థలు ఇతరబహుళ జాతి సంస్థలన్నీ కూడా భారత్‌లో అంతర్జాతీయ సామర్థ్య కేంద్రాలు (జిసిసి)లు భారత్ కేంద్రంగా ఉండటంతో వీసా భారం అధిగమించేందుకు క్లిష్టమైన ప్రాజెక్టులన్నింటినీ భారత్‌కు తరలించడమే మేలని భావిస్తున్నాయి. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన భారత్‌లో 1700కిపైగా జిసిసిలున్నాయి. అంటే ప్రపంచం మొత్తం ఉన్న సంస్థల్లో 50శాతానికిపైగా భారత్‌లోనే ఉన్నాయి. లగ్జరీ కార్ డిజైన్లు, డ్యాష్ బోర్డులనుంచి ఔషధాల అన్వేషణవరకూ వీటిల్లోనే జరుగుతోంది. కృత్రిమమేధ, వీసాలపై ఆంక్షలు పెరుగుతుండటంతో అమెరికా సంస్థలు తమ కొలువుల వ్యూహాలను మారుస్తున్నాయి. భారత్‌లోని జిసిసిలతో కలిసి పనులుచేసుకోవాలని చూస్తున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలున్న జిసిసిలతో తమ పనులు చక్కబెట్టుకోవచ్చనిచూస్తున్నాయి. వీసా పెంపుభారంతో ఇపుడు అమెరికాలోని అనేక సంస్థలు తమ వర్క్‌ఫోర్స్ అవసరాలను పునఃసమీక్ష చేస్తున్నాయి. ఐదువేల డాలర్లకు మించిలేని వీసా ఫీజులు ఒకేసారి లక్షడాలర్లకు పెంచడంవల్ల నైపుణ్యం ఉన్న వర్కర్లు లభించడం కష్టంగా మారుతోంది. హెచ్‌వన్‌బి, ఎల్‌వన్ వర్క్ వీసాలకు సంబంధించి కఠిన ఆంక్షలతో కూడిన వీసా బిల్లును సె నేట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులో అనేక లొసుగులు ఉన్నాయని, అవి యాజమాన్యాలకు మేలుచేస్తున్నాయని, అమెరికన్లకు నష్టం కలుగుతోందని చెపుతున్నారు. వీటిన్నింటినీ గమనిస్తున్న అమెరికా సంస్థలు హైఎండ్ పనులు అన్నీ ఎఐతో ముడిపెడుతున్నారు. ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, అనలిటిక్స్ వంటి వాటిని ఇండియా జిసిసిలకు తరలిస్తున్నారు.

# ప్రతీకారం నాపై తీర్చుకోండి..పార్టీ నేతలపై కాదు..

## ఇటువంటి పరిస్థితి ఎప్పుడూ ఎదుర్కోలేదు..

## త్వరలోనే బాధితులను పరామర్శిస్తా: టివికె చీఫ్ విజయ్



**చెన్నై,సెప్టెంబరు 30:** కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనతో తన హృదయం పూర్తిగా బాధతో నిండిపోయిందని టీవీకే అధినేత, నటుడు విజయ్ అన్నారు. తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోలేదన్నారు. తన మనసు పూర్తిగా బాధతో నిండిపోయినట్లు ఆయన చెప్పారు. కరూర్ తొక్కిసలాట ఘటన జరిగిన రెండురోజుల తర్వాత టీవీకే అధినేత, నటుడు విజయ్ తొలిసారి స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఓ వీడియో విడుదల చేశారు. ఈ ఘటనలో తమ తప్పిదమేమీ లేకపోయినా డీఎంకే సర్కార్ తమపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని ఆయన విమర్శించారు. స్టాలిన్ ప్రభుత్వానికి ప్రతీకార వాంఛ ఉంటే తనను ఏమైనా చేసుకోవచ్చన్నారు. తమ పార్టీ నేతలను టార్గెట్ చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. కరూర్ జిల్లాకు చెందిన టీవీకే నేతలపై పోలీసులు కేసులు పెట్టిన నేపథ్యంలో విజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసింది. నాపై అమిత ప్రేమతో ప్రజలు ర్యాలీకి వచ్చారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తాను. వాస్తవానికి మేము ఏ తప్పు చేయకపోయినా, మాపై కేసులు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుందన్నారు. సీఎం స్టాలిన్ మాపై ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. నాపై కోపం, మా నాయకులపై చూపించవద్దు.ఈ ఘటనకు బాధ్యుడిగా పేర్కొంటూ టీవీకే పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా మథియాళన్, కార్యకర్త పౌన్‌రాజ్, యూట్యూబర్ ఫెలిక్స్ జెరాల్డ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిపై హత్యాయత్నం, ప్రజా భద్రతకు ముప్పు కలిగించడం సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. మరోవైపు విజయ్ ఉద్దేశపూర్వక రాజకీయ బలప్రదర్శన వల్లే ఈ ఘటన జరిగిందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# బీహార్‌లో 7.42 కోట్ల మంది ఓటర్లు




## తుది ఓటరు జాబితా విడుదల చేసిన ఎన్నికల కమిషన్

## ముసాయిదా కంటే 18 లక్షల మంది ఓటర్లు అధికం

## అక్టోబరు 6-7 తేదీలో ఎన్నికల షెడ్యూల్?

## నవంబర్ 5-15 మధ్య మూడు దశల్లో పోలింగ్?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడుతున్న వేళ బీహార్‌లో ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న తరుణంలో తుది ఓటరు జాబితా విడుదలైంది. దీంతో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ ముగిసింది. మంగళవారం విడుదలైన తుది జాబితా ప్రకారం, బీహార్‌లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఆగస్టు 1న విడుదల చేసిన ముసాయిదా జాబితా (7.24 కోట్లు)తో పోలిస్తే ఓటర్ల సంఖ్య 18 లక్షలు పెరిగింది. అదే జూన్ 24నాటికి ఎస్ఐఆర్ ప్రకటించిన నాటికి బీహార్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 7.89 కోట్లు. ముసాయిదా జాబితాతో పోలిస్తే వాస్తవంగా 21.53 లక్షలు అదనంగా ఉన్నారని అధికారులు తెలిపారు. కానీ 3.66 లక్షల మంది ఓటర్లు తమ పేర్లు నమోదు ఫారాలను నింపారు కానీ, గుర్తింపు పత్రాలు సమర్పించలేదు.దీంతో వారి పేర్లను తొలగించారు. దీంతో ముసాయిదా జాబితా కంటే 18 లక్షల మంది ఓటర్లు పెరిగారు.జూన్ 24కి ముందు బీహార్‌లో మొత్తం 7.89 కోట్ల మంది ఓటర్లు. ఆగస్టు 1న ఈసీ విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 7.24 కోట్ల మంది ఓటర్లున్నారు. అంటే దాదాపు 65 మంది లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించింది. ఇక అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ 6-7 తేదీల్లో విడుదలయ్యేఅవకాశముందని ఈసీ వర్గాలు తెలిపాయి. 3-4 తేదీల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు బీహార్‌లో పర్యటించనున్నారు. ఆ తర్వాత షెడ్యూల్ విడుదల కానుంది. నవంబర్ 5 నుంచి 15 తేదీల మధ్య మూడు దశల్లో ఎన్నికల ప్రక్రియ ఉంటుందని అధికార వర్గాల సమాచారం.ప్రస్తుత బీహార్ అసెంబ్లీ కాలపరిమితి నవంబర్ 22న ముగియనుంది. అంటే, అంతకు ముందే ఎన్నికల ప్రక్రియ ముగించాల్సి ఉన్నందున అధికారుల ఆ మేరకు ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇడి విచారణకు ఊర్వశి రౌతేలా




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. మంగళవారం ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన ఊర్వశి రౌతేలా, విచారణ అధికారుల ముందు హాజరై, పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ చేసే సమయంలో భారత గేమింగ్, ఆర్థిక చట్టాల గురించి తెలియదా? ప్రమోషన్ చేయడం వల్ల పారితోషకం ఎంత తీసుకున్నారు? ఏ రూపంలో ఎంతెంత అందుకున్నారు? అంటూ సినీ నటిపై ఈడీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానమిచ్చానని, విచారణ అనంతరం ఊర్వశి రౌతేలా మీడియాతో మాటాడుతూ వెల్లడించారు. ఆర్థికపరమైన అంశాలతోపాటు ప్రమోషన్స్‌కు సంబంధించిన అంశాలపైనే ప్రశ్నించారని సినీనటి పేర్కొన్నారు.



# జీవాయుధ ముప్పును సైతం ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి

## సిడిఎస్ అనిల్‌చౌహాన్ పిలుపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** మానవులు సృష్టించిన జీవ ఆయుధాల వల్ల భవిష్యత్తులో సహజంగా లేదా ప్రమాదవశాత్తు ముప్పు పెరగొచ్చని భారతదేశ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్ ) జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. అణ్వాయుధాల నుంచి వెలువడే రేడియో కాలుష్యంతోనూ గండం పొంచి ఉండొచ్చన్నారు. కరోనా (కొవిడ్) మహమ్మారిని ఎదుర్కొనే క్రమంలో యావత్ ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొందని ఆయన గుర్తు చేశారు. ఫ్యూచర్‌లో జీవ ఆయుధాల ముప్పును, అణ్వాయుధాల రేడియో కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు భారత సైనిక దళాలు రక్షణపరమైన సన్నద్ధతతో ఉండాలని పిలుపునిచ్చారు. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ శత వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దిల్లీలోని మానిక్‌షా సెంటర్‌లో నిర్వహించిన శాస్త్రీయ చర్చా కార్యక్రమంలో అనిల్ చౌహాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అణ్వస్త్రాల్యకూ వెరువని భారత్‌ను సిద్ధం చేద్దామని జీవ ఆయుధాలతో దాడి జరిగినప్పుడు, అణ్వాయుధాల నుంచి రేడియో కాలుష్యం వ్యాపించినప్పుడు ఎలా స్పందిం చాలి ఆ రెండు రకాల ముప్పులను ఎదుర్కోవాలి వాటి వల్ల ఇన్ఫెక్షన్ బారినపడే వారికి ఎలాంటి ప్రాథమిక చికిత్స, అత్యవసర చికిత్స అందించాలి అనే సమాచారంతో నిర్దిష్టమైన చికిత్సా విధానాలను మనం ఇప్పుడే సిద్ధం చేసుకోవాలన్నారు.ఆపరేషన్ సిందూర్ ముగిసిన తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక విషయాన్ని క్లియర్‌గా చెప్పారు. న్యూక్లియర్ బెదిరింపులకు భారత్ భయపడదని ఆయన తేల్చి చెప్పారు.



### అబార్షన్ చేయించుకోమన్నాడని

# బాయ్‌ఫ్రెండ్ పీకకోసిన యువతి

**రాయ్‌పూర్, సెప్టెంబరు 30:** చత్తీస్‌ఘడ్‌లో దారుణమైన హత్య జరిగింది. గర్భం దాల్చిన ఓ మైనర్ అమ్మాయి తన బాయ్‌ఫ్రెండ్‌ను కత్తితో గొంతుకోసి చంపేసింది. ఈ ఘటన రాయ్‌పూర్‌లోని ఏవన్ లాడ్జీలో జరిగింది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం బిలాస్‌పూర్‌కు చెందిన 16 ఏళ్ల నిందితురాలు ఈనెల 28వ తేదీన తన బాయ్‌ఫ్రెండ్ మొహమ్మద్ సద్దాంను కలిసేందుకు రాయ్‌పూర్ వెళ్లింది. బీహార్‌కు చెందిన ఎంఎస్ ఇంజినీరింగ్ ఆఫీసర్ అయిన బాధిత వ్యక్తితో కలిసి లాడ్జీలో గడిపింది. ప్రెగ్నెంట్ అయిన ఆ మైనర్‌పై బాధిత వ్యక్తి వత్తిడి తెచ్చాడు. అబార్షన్ చేయించుకోవాలని ఆమెపై ప్రెజర్ పెట్టాడు. దీంతో లాడ్జీ బయట ఇద్దరి మధ్య ఆ రోజు గొడవ జరిగింది. కత్తితో చంపేస్తానని బెదిరించాడతను. అయితే ఆ రోజు రాత్రి లాడ్జీ రూమ్‌లో సద్దాం నిద్రిస్తున్న సమయంలో అతడు బెదిరించిన కత్తితోనే అతని గొంతు కోసేసిందామె. ఆ తర్వాత రూమ్‌ను బయటి నుంచి లాక్ చేసి సద్దాం మొబైల్ ఫోన్‌తో పరారీ అయ్యింది. లాడ్జీ రూమ్ తాళంచెవులను సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద పడేసింది. మరుసటి రోజు బిలాస్‌పూర్‌లో స్వంత ఇంటికి వెళ్లిన తర్వాత జరిగిన నేరం గురించి ఆ మైనర్ తన తల్లికి చెప్పింది. కోని పోలీసు స్టేషన్‌కు వెళ్లి నిందితురాలి తల్లి మర్డర్ గురించి ఫిర్యాదు చేసింది. ఏవన్ లాడ్జీకి వెళ్లిన రాయ్‌పూర్ పోలీసులు.. అక్కడ నిర్జీవంగా పడి ఉన్న సద్దాం మృతదేహాన్ని వెలికితీశారు. బీహార్‌లో ఉన్న సద్దాం ఫ్యామిలీతో కాంటాక్ట్ అవుతున్నట్లు పోలీసులు తెలిపారు. బాధిత వ్యక్తికి చెందిన ఫోన్ తమ వద్ద ఉన్నట్లు చెప్పారు. కేసు రిజిస్టర్ చేసి మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మైనర్ అమ్మాయి మూడు నెలల గర్భిణి అని తెలిసింది. అబార్షన్ చేయించుకోవాలన్న ఇష్టం లేదని ఆ అమ్మాయి పేర్కొన్నది. పెళ్లి చేసుకోవాలని లేదని, గర్భస్రావం చేయించుకోవాలని సద్దాం వత్తిడి చేసినట్లు విచారణలో వెల్లడైంది. చివరకు ఆమె బాయ్‌ఫ్రెండ్ ప్రాణాలు తీసింది.




# లడఖ్ ప్రజలను మోసగించిన ప్రధాని మోడీ

## రాహుల్ గాంధీ ఆరోపణ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 30:** లడఖ్ ప్రజలతో చర్చలు జరపాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ మంగళవారం డిమాండ్ చేసారు. హింసా రాజకీయాలను ఆపాలని విన్నవించారు. ఇటీవల లేహ్‌లో నలుగురు ప్రాణాలను బలిగొన్న హింసపై న్యాయపరమైన విచారణను జరిపించాలన్నారు. కాల్పుల్లో మరణించిన బాధితుల్లో ఒకరు సైనికుల కుటుంబానికి చెందినవారని రాహుల్ తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. తండ్రి సైనికుడు, కొడుకు కూడా సైనికుడే వారి రక్తం దేశభక్తితో ప్రవహిస్తుంది. అయినప్పటికీ, లద్దాఖ్‌తోపాటు అతడి హక్కుల కోసం నిలబడినందుకు బీజేపి ప్రభుత్వం దేశ ధైర్యవంతుడైన కొడుకును కాల్చి చంపింది. ఈ రోజు దేశానికి సేవ చేసినందుకు లభించే ప్రతిఫలమా?'అని రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో విమర్శించారు. "లద్ధాఖ్‌లో జరిగిన హత్యలపై న్యాయ విచారణ జరగాలని దోషులకు సాధ్యమైనంత కఠినమైన శిక్ష విధించాలి అనేది మా డిమాండ్ అన్నారు. మోడీ జీ, మీరు లద్దాఖ్ ప్రజలను మోసం చేశారని రాహుల్ ఆరోపించారు. లద్దాఖ్ ప్రజలు తమ హక్కులను డిమాండ్ చేస్తున్నారని, అందుకు వారితో చర్చించాలని కోరారు. హింస, భయ రాజకీ యాలను ఆపాలని అన్నారు. అంతకుముందు సెప్టెంబర్ 24న లేహ్‌లో నిరసనల సందర్భంగా హింస చెలరేగింది. స్థానిక బీజేపీ కార్యాల యానికి నిప్పు పెట్టారు. ఈ ఘర్షణల్లో నలు గురు మరణించారు. అయితే లద్దాఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని, ఆ ప్రాంతాన్ని ఆరో షెడ్యూలు పరిధిలో చేర్చాలని కోరడంతో పాటు పలు డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్య మం ఇటీవల హింసాత్మకంగా మారాయి.

# ఇంగ్లీషు రాయడం రాయని ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్




**సిమ్లా, సెప్టెంబరు 30:** అతడొక ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్. కానీ థౌజెండ్ స్పెల్లింగ్ రాయరాదు. హండ్రెడ్ స్పెల్లింగ్ రాదు. సిక్స్‌కు సిక్స్‌టీన్‌కు తేడా తెలియదు. కనీసం సెవెన్ స్పెల్లింగ్ కూడా చక్కగా రాయడం రాలేదు. ఆయన రూ.7,616ను (సావెన్ థర్స్‌డే సిక్స్ హారేంద్ర సిక్స్ రూపీస్ ఓన్లీ) అని రాశాడు. ఈ చెక్కు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ఓ ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్ మిడ్‌డే మీల్ వర్కర్స్‌కు ఇవ్వాల్సిన నగదుకు సంబంధించి రూ.7,616 చెక్కు ఇచ్చాడు. అయితే ఆ చెక్కులో నగదుకు సంబంధించి ఇంగ్లిష్‌లో అన్నీ తప్పులే రాశాడు. దాంతో బ్యాంకు అధికారులు స్పెల్లింగ్ మిస్టేక్స్ ఉన్నాయంటూ ఆ చెక్కును నగదుగా మార్చకుండా రిజక్ట్ చేశారు. ఆ చెక్కును సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది. నెటిజన్‌ల నుంచి రకరకాల కామెంట్స్ వస్తున్నాయి.

# బిజెపి సీనియర్‌నేత సంజయ్‌కుమార్ మల్హోత్రా కన్నుమూత


విజయ్ కుమార్ మల్హోత్రా(ఫైల్)

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ విజయ్ కుమార్ మల్హోత్రా మంగళవారం ఉదయం తన 94వ ఏట కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా వయసు సంబంధిత సమస్యలతో ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం ప్రాణాలు కోల్పోయినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఆయన మరణవార్తను ఎక్స్ వేదికగా తెలిపారు. మల్హోత్రా జీవితం మొత్తం దేశానికి, ప్రజలకు అంకితం అయినదని అన్నారు. అది ఆయన నిరాడంబరతకు, ప్రజా సేవకు నిదర్శనమని కూడా సచ్‌దేవా తెలిపారు. జనసంఘ్ రోజుల నుంచి ఆయన ఢిల్లీలో పార్టీ సిద్ధాంత తాలను విస్తరించడానికి అలుపెరుగని కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు ఆయన మృతి పట్ల ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. మల్హోత్రా చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.

## సంక్షిప్తంగా..

# పాకిస్థాన్‌లో భారీ పేలుడు, కాల్పులు..


**ఇస్లామాబాద్, సెప్టెంబరు 30:** పాకిస్థాన్‌లోని క్వెట్టా ప్రాంతం భారీ పేలుడుతో దద్దరిల్లింది. అక్కడే కాల్పుల మోత వినిపించింది. ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆ భద్రతా సిబ్బంది లక్ష్యంగా దాడి జరిగినట్లు తెలుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నగరంలో పారామిలిటరీ బలగాలకు చెందిన ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయం సమీపంలో పేలుళ్ల ఘటన జరిగింది. దాంతో దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఇళ్లు,భవనాల కిటికీ అద్దాలు పగిలిపోయాయి. అప్పటికే ఆందోళన చెందుతున్న ప్రజలకు కాల్పుల మోత వినిపించింది. ఈ వరుస ఘటనలు స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించాయి. దాడులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు బలగాలు గాలింపు చేపట్టాయి. అత్యంత తీవ్రతతో జరిగిన పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు జరుగుతోంది. క్షతగాత్రులను వెంటనే దగ్గరలోని ఆస్పత్రులను తరలించారు. దాంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితిని విధించారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 13 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

# కూలిన స్కూల్ భవనం:శిథిలాల కింద 65 మంది విద్యార్థులు



**జకార్తా, సెప్టెంబరు 30:** ఇండొనేసియాలో నిర్మాణంలో ఉన్న ఓపాఠశాల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోగా దాదాపు 65 మంది విద్యార్థులు శిథిలాల్లో చిక్కుకున్నారు. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం జావాలోని సిడోర్జో పట్టణంలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల ఇస్లామిక్ పాఠశాల భవనం సోమవారం కుప్పకూలింది. మధ్యాహ్న సమయంలో భారీ సంఖ్యలో విద్యార్థులు పాఠశాల భవనంలో ప్రార్థనల కోసం గుమిగూడారు. అదే సమయంలో భవనం కూలిపోవడంతో స్థానికులు 79 మంది విద్యార్థులను రక్షించారు. ఇంకా దాదాపు 65 మంది విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. విద్యార్థులంతా 12 నుంచి 17 యేళ్లలోపు ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనాస్థలంలో విద్యార్థుల కుటుంబాల రోదనలు మిన్నంటాయి. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. శిథిలాలలో చిక్కుకొన్న విద్యార్థుల సంఖ్యను నిర్ధారించడానికి పోలీసులు పాఠశాల అధికారుల సాయం తీసుకుంటున్నట్లు సమాచారం.

# ఇజ్రాయెల్ గాజా యుద్ధం ముగింపు స్వాగతిస్తున్నాం: ప్రధాని మోడీ



**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం ముగింపున కు ట్రంప్ సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ట్రంప్ ప్లాన్‌ను పలు దేశాలు స్వాగతిస్తున్నాయి. తాజాగా గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ కూడా స్వాగతిం చింది. గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి మోడీ తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెల కొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఆ పోస్టు వైరల్ అవుతోంది. ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే.

# మంత్రి బాలాజీని అరెస్టు చేయాలంటూ టివికె కార్యకర్త ఆత్మహత్య

**విల్లుపురం(తమిళనాడు),సెప్టెంబరు 30:** తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ జిల్లాలో టీవీకే ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటన రాజకీయ పరంగా తీవ్ర దుమారం రేపుతోంది. విల్లుపురం జిల్లాకు చెందిన అయ్యప్పన్ (51) టీవీకే పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నారు. మూడు రోజుల క్రితం తన వృద్ధ తల్లిదండ్రులను చూసేందుకని మైలం గ్రామానికి వెళ్లారు. అయితే, ఇంట్లో ఎవరూ లేని సమయంలో గదిలో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. గమనించిన ఆయన తల్లి మునియమ్మల్ చుట్టుపక్కల వారికి సమాచారం అందించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయ్యప్పన్ గదిలో సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. అందులో పార్టీ చీఫ్ విజయ్ ప్రచారం సందర్భంగా 41 మంది ప్రాణాలు కోల్పోయిన కరూర్ తొక్కిసలాటకు డీఎంకే మంత్రి సెంథిల్ బాలాజీ, పోలీసులే కారణమని అయ్యప్పన్ సూసైడ్ నోట్‌లో రాశారు.

# తిరుమల సమాచారం

## చంద్రప్రభపై 'సర్వజగద్రక్షకుడు'



**తిరుమల,సెప్టెంబరు30 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరునికి అత్యంత వేడుకగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో మంగళవారం రాత్రి చంద్రప్రభవాహనంపై సర్వజగద్రక్షకుడు భక్తులను కటాక్షించాడు. శ్రీవారికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉదయం సూర్యప్రభలో ఊరేగిన శ్రీనివాసుడు రాత్రి నిశాకరుడైన చంద్రప్రభతోకూడిన వాహనంపై విహారించాడు. చంద్రుడు భగవంతుని మారు రూపమే. గీతాచార్యుడు తాను చుక్కలలో చంద్రుడని తెలియజేశాడు. రసస్వరూపుడైన చంద్రుడై భగవానుడు ఓషధులను పోషిస్తున్నాడని అర్థం. చల్లనిదేవరప్రభతో శ్రీమలయప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనమండపం వద్ద వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివారిని చంద్రప్రభవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి రాత్రి 7గంటలకు వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డుసభ్యులు శాంతారాం, దివాకర్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ దంపతులు, జెఈఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ మురళీకృష్ణ, తిరుపతి జిల్లాఎస్పీ లంకెల సుబ్బరాయుడు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిఎఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## సూర్యప్రభపై శ్రీమన్నారాయణుడు



**తిరుమల,సెప్టెంబరు30 ప్రభాతవార్తప్రతినిధి:** సూర్య భగవానుడు సకలరోగనివారకుడు, ఆరోగ్యకారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. సప్తగిరులపై అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఉదయం సప్తఅశ్వాలు లాగుతున్నట్టుగా రూపొందించిన సూర్యప్రభవాహనంపై చేతిలో గత,మరోచేతిలో బాణం ధరించి భక్తులను అభయమిచ్చాడు. సూర్యనారాయణుడు సూర్యప్రభామధ్యస్థుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులనుఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. చంద్రుడుకూడా సూర్యతేజంవల్లనే ప్రకాశిస్తూ ప్రతి పొందుతున్నారు. సూర్యప్రభవాహనం పై వచ్చిన బద్రినారాయణుడిని దర్శించుకున్న భక్తులకు ఇతోధిక భోగభాగ్యాలు ,సత్సంతానసంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. **శాస్త్రోక్తంగా రెండోస్నపన తిరుమంజనం:** ఏడుకొండలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు మంగళవారం మధ్యాహ్నం 1గంట నుండి 3గంటలవరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి విశేష స్నపనతిరుమంజనం జరిగింది.

## భక్తితో బంగారుగొడుగు ఊరేగింపు



**తిరుమల,సెప్టెంబరు 30 ప్రభాతవార్తప్రతినిధి:** బంగారుదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలలో వినిమయదశోమి బుధవారం (నేటి)ఉదయం జరిగే రథోత్సవానికి పైన బంగారుగొడుగు అలంకరించడం సాంప్రదాయం. ఈ గొడుగునుకల్యాణకట్ట మిరాశీదారులు అందజేస్తారు. మంగళవారం సాయంత్రం ఈ గొడుగు ఊరేగింపు కల్యాణకట్ట వద్దనుండి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ ప్రత్యేక పూజలుచేశారు. మిరాశీదారులు పంతులుగ రామనాథమ్ ,వంశస్తులు, కల్యాణకట్ట డిప్యూటీ ఈఓ వెంకటయ్య,సివిఎస్ఓ మురళీకృష్ణ తదితరులు ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయ అధికారులకు అందజేశారు.

## రేపటి 'చక్రస్నానమహోత్సవం'కు సకల ఏర్పాట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సప్తగిరుల్లో వెలసిన శ్రీనివాసుడికి జరుగుతున్న తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాల వైభవం గురువారం అక్టోబర్ 2వతేదీ రేపు ఉదయంతో ముగిపుకునేవకోనుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా రేపురాత్రి అశ్వవాహనంగా ,చివరి ఘట్టంగా చక్రస్నానమహోత్సవం శాస్త్రోక్తంగా జరుగుతుంది. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని వున్న పుష్కరిణిలో జరుగుతుంది. గురువారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు శ్రీమలయప్పస్వామివారికి ఉభయదేవేరులకు తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు,పెరుగు, నెయ్యి,తేనె కొబ్బరిబొండం ఇత్యాది పవిత్రసుగంధ ద్రవ్యాలతో ఈ అభిషేకం చేస్తారు. ధూపదీపాలతోస్వామివారు ప్రసన్నుడవుతారు. చక్రస్నా సమయంలో భక్తులు,అర్చకులు, అధికారులు అందరూ పవిత్ర స్నానం చేస్తారు. ఇప్పటికే టిటిడి అధికారులు టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్,జెఈఓ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, పోలీసు యంత్రాంగం పుష్కరిణి వద్ద గట్టి ఏర్పాట్లు చేసింది. ఆదివారం రాత్రి గరుడసేవ విజయవంతం తరవాతోనే చక్రస్నానం విజయవంతంగా నిర్వహించనున్నారు.

## కట్టెదురా వైకుంఠము ..కాణాచైన కొండ

### వాహనసేవల ముందు ఆడెదరదివో అప్సరసలు...



**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామివారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజూ కళాకారులు రకరకాల ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నారు. స్వామివారి సేవలో అప్సరసలే ఆనాడు పాలసముద్రంలో శ్రీమహావిష్ణువును తమ నాట్యభంగిమలతో ప్రసన్నంచేసుకున్నారు. ఈ రీతిలో తిరుమలలో దేశంనలుమూలల నుండి వచ్చిన కళాకారులు తమకు తోచిన కళాప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శిస్తున్నారు. స్వామివారి చెంత తమ ప్రదర్శనలతో ఆనందపరవశులవుతున్నారు. ఒకరేమిటి వందలసంఖ్యలో నిష్ణాతులైన కళాకారులు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశ్శా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుండి విచ్చేసి రోజువారీగా జరిగే ఆయా వాహనసేవలకు అనుగుణంగా తమతమ నైపుణ్యాలనుప్రదర్శిస్తున్నారు. మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహనసేవలో 20కళాబృందాలు 490మందికి పైగా కళాకారులు కూడా తమతమ రీతిలో విద్యార్థులు కూడా సూర్యమండలంలాగా దుస్తులు ధరించి నృత్యాలు చేశారు.


## విద్యుత్ హై టెన్షన్ టవర్ పైనుంచి పడి వ్యక్తి మృతి

### కర్ణాటక కడూరుకు చెందిన శివానిగా గుర్తించిన పోలీసులు

**రేణిగుంట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం గురవరాజు పల్లె సబ్ స్టేషన్ సమీప పొలాల్లోని 220 కె.వి హై టెన్షన్ విద్యుత్ టవర్ పై నుండి పడి మంగళవారం కర్ణాటక రాష్ట్రం కడూరుకు చెందిన శివాని మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు కర్ణాటక రాష్ట్రం కడూరు కు చెందిన శివాని తన బావ మిత్రులతో కలిసి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. శ్రీవారి దర్శనానంతరం వీరంతా తిరుగు ప్రయాణం కోసం రేణిగుంట రైల్వే స్టేషన్ చేరుకున్నారు. స్టేషన్ బయటకు వెళ్లి మద్యం సేవించి వస్తానని బంధువులకు చెప్పి వెళ్ళాడు. అతను ఎక్కాల్సిన ట్రైన్ వెళ్లిపోవడంతో ట్రైన్ ఎక్కలేకపోయాడు. బంధువులకు ట్రైన్ మిస్ అయిందని చరవాణి ద్వారా చెప్పడంతో వేరే ట్రైన్‌లో రావాలని వారు చెప్పినట్లు సమాచారం. అయితే స్టేషన్ రెండవ వైపు నుండి బయటకు వచ్చిన శివాని తిన్నగా గురవరాజు పల్లె చేరుకొని మద్యం మత్తులో అక్కడున్న హై టెన్షన్ విద్యుత్ టవర్ ఎక్కాడని అందరూ అంటున్నారు. స్థానికులు అర్బన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే అర్బన్ సీఐ జయచంద్ర, ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో అక్కడకు చేరుకొని అతనిని స్తంభం పై నుండి దిగాల్సిందిగా కోరారు.

ఎట్టకేలకు పైనుండి కిందికి దూకాడు. పోలీసులు హుటాహుటిన అతనిని దగ్గర్లోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కు తరలించినా అతని ప్రాణాలు నిలువలేదు. రేణిగుంట పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు.

# ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి



### కూటమినేతలకు సిఎం చంద్రబాబు సూచన

**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం చేసే సంక్షేమం.అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఎన్డీఏ పక్షాలకు ఆదేశాలు జారీ చేసారు. కూటమిలోని టీడీపీ ,జెఎస్పీ, బిజెపి ఈ విషయంలో వ్యూహాత్మక కార్యాచరణ చేపట్టాలన్నారు.కూటమి నేతలతో సిఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నేతలకు దిశా నిర్దేశం చేశారు జీఎస్టీ సంస్కరణల ఉత్సవ్ ప్రచారం, పెన్షన్లు, విద్యుత్ సమర్థ నిర్వహణ వంటి అంశాలపై కీలక ఆదేశాలు ఇచ్చారు. చేసిన పనులను ప్రజలకు చెప్పుకున్నప్పుడే.. ప్రజల్లో ప్రభుత్వం పట్ల పాజిటివిటి పెరుగుతుందని అన్నారు. ప్రజలతో మమేకం కావడమే కాదు.. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలి. ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలే పార్టీకి ప్రతినిధులు. అని అన్నారు. పార్టీకి ప్రతినిధుల్లాంటి వారు తమ వ్యవహార శైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. అయితే కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తోందన్నారు. పీక్ లోడ్ లో కరెంట్ కొనుగోలు చేయకుండా స్వాపింగ్ విధానాన్ని అనుసరించాం. దీంతో తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. సోలార్, విండ్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై ఫోకస్ పెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సిఎం అన్నారు. జనాభాలో 13 శాతం మందికి పెన్షన్ల ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.. అతి పెద్దదైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా పెన్షన్ల నిమిత్తం కేవలం రూ.5.500 కోట్లు మాత్రమే ఇస్తున్నారని సిఎం తెలిపారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.33 వేల కోట్లకు పైగా నిధుల్ని పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తోంది. ఆటోడ్రైవర్ల సేవలో పథకం కింద ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ధర్మవరం అభివృద్ధి నా లక్ష్యం: మంత్రి సత్యకుమార్



**అనంతపురం, సెప్టెంబరు 30 ప్రభాతవార్త బ్యూరో:** ప్రతి గ్రామం, ప్రతి పట్టణము అభివృద్ధి దిశలో ముందుండాలని, ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఇప్పటికే జరుగుతున్న రహదారుల పనుల పురోగతిని సమీక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో పనులు చేయాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధం, మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా, ప్రజారోగ్యం వంటి అంశాలపై సవివరంగా విచారించారు. పట్టణంలో చెత్త సేకరణ, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్రకార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రినియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చేయని తప్పుకు బలి చేశారు: సీనియర్ నటి హేమ




**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** చేయని తప్పుకి నన్ను బలి చేశారంటూ టాలీవుడ్ సీనియర్ నటి హేమ కన్నీరు పెట్టుకున్నారు. మంగళవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు. "ఈ రోజు దుర్గమ్మ దర్శనానికి వచ్చాను, ప్రతీ ఏడాది వస్తాను. అయితే, ఈ సంవత్సరం ఓ ప్రత్యేకత ఉంది. గత ఏడాది మీరందరూ నాపై వేసిన నీలప నిందలు దుర్గమ్మ తుడిచిపెట్టింది. నేను చేయని తప్పుకి మీరందరూ నన్ను బలి చేశారు. కొన్ని నెలల క్రితం బెంగుళూరులో రేవ్ పార్టీలో నటి హేమ కూడా పట్టుబడినట్లు అక్కడి పోలీసులు ప్రకటించారు.ఆ కథనం అప్పట్లో టాలీవుడ్‌లో తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు, హేమ డ్రగ్స్ సేవించిందని, టెస్ట్ రిపోర్ట్ లో కూడా పాజిటివ్ గా వచ్చిందని పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత విచారణకు పిలిచి పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు.ఆ తర్వాత హేమపై నమోదైన కేసులో కోర్టు స్టే విధిం చడంతో ఆమెకు ఊరట దక్కింది. ఈ విషయాన్నే హేమ ప్రస్తావిస్తూ ఆ సమయంలో నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చి ఈరోజు నన్ను గుడికి వచ్చేటట్టు ఆ దుర్గమ్మ చేసింది. ఆ సమయంలో నేను దాని నుండి బయటపడడం నావల్ల కాలేదు. ప్రతిక్షణం దుర్గమ్మ తల్లి నేనున్నాను నువ్వు ముందుకెళ్లు అని నన్ను బతికిచ్చింది. ఎన్ని జన్మలెత్తినా దుర్గమ్మ ఆశీస్సులు అండదండలు నేనుమర్చిపోలేను. దయచేసి మీరు ఏదైనా వార్త వేసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని వేయండి అంటూ మీడియా ప్రతినిధులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈరోజు నేను గుడిలో ఉండిచెప్తున్నాను. నేను ఈ తప్పుచేయలేదు అని హేమ మరోసారి స్పష్టం చేశారు.

## సియోల్‌లో లొట్టే గ్రూప్ ప్రతినిధులతో మంత్రులు భేటీ



**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో ఏపీ మంత్రులు పి. నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, ఉన్నతాధికారులు సమావేశమయ్యారు.ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, రిటైల్, కెమికల్స్, అతిథ్యం వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే (Lotte) గ్రూప్‌లను ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు రావాలని మంత్రులు ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం ఉందని లొట్టె గ్రూప్ ప్రతినిధులకు ఏపీ మంత్రులు వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి సానుకూల అంశాలను లొట్టే గ్రూప్ ప్రతినిధులకు మంత్రులు వివరించారు.అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14,15 తేదీల్లో విశాఖ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 30 వ సిఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఆంధ్రప్రదేశ్ లో సుస్థిర ప్రభుత్వంతో అభివృద్ధి దిశలో తొలి అడుగులు పడుతున్న వేళ వ్యూహాత్మక పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలపై మంత్రులు తెలిపారు.సమావేశంలో పాల్గొన్న అధికారులు ఎం.టీ.కృష్ణ బాబు, ఇండియన్ ఎంబసీ, ఈడీబీ అధికారులు పాల్గొన్నారు.

## తాడేపల్లి ప్యాలెస్‌కు విద్యా కానుక నిధులు:మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం విద్యా కానుక నిధుల్ని తాడేపల్లి ప్యాలెస్ పనుల కోసం వాడుకుందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. జగన్ ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్ పెట్టిన రూ.400 కోట్ల బకాయిలతో కలిపి మొత్తం రూ.1,788 కోట్ల బోధనా రుసుముల్ని కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించిందన్నారు. పది లక్షల మందికి పైగా విద్యార్థులకు సర్టిఫికెట్లు విడుదల య్యేలా చూసిందని పేర్కొన్నారు. ఫీజుల కోసం కళాశాలలు విద్యార్థుల్ని ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మంగళగిరి లోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.'జగన్‌రెడ్డి రూ.2,382 కోట్ల బోధనా రుసుములు,రూ.989 కోట్ల వసతిదీవెన,రూ.450 కోట్ల ఫీజ్ భోధనా రుసుములు బకాయి పెట్టారు. ట్యాబ్‌ల పేరుతో నిధులు దారిమళ్ళించారు. వీటి మీద అసెంబ్లీలో చర్చకు రమ్మంటే పారిపోయారు' అని ధ్వజమెత్తారు. పాత ఫీజు రీయంబర్స్‌మెంట్ విధానం అమలు చేసి తల్లిదండ్రులపై భారాన్ని తగ్గించడమే కాకుండా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యా ర్థులకు సిఎం చంద్రబాబు, విద్యాశాఖమంత్రి లోకేష్ అండగా నిలిచారన్నారు. ఇప్పటికే 10 లక్షల మందికి పైగా విద్యార్థుల సర్టిఫికెట్లు విడుదలయ్యేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చామన్నారు.

## నవంబర్ నుంచి విద్యుత్ చార్జీల తగ్గింపు:సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 30.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు మేలు జరిగేలా కీలక అడుగు పడింది. దేశ చరిత్రలో తొలి సారి ట్రూడౌన్ తో విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తున్నాం. ఈ నిర్ణయంతో నవంబర్ నుంచి రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు తగ్గుతాయి అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు. 15 నెలల్లో విద్యుత్ వ్యవస్థల సమర్థ నిర్వహణతో వచ్చిన సత్ఫలితాల కారణంగానే ఈ ఘనత సాధించాం. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ విధానం ద్వారా పీక్ డిమాండ్ ఉన్న సమయాల్లో అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్ల విధానానికి చెక్ పెట్టాం. స్వల్ప కాలిక కొనుగోళ్లలో ఎక్కువ రేటుకు విద్యుత్ కొనుగోలు చేసే అవసరం లేకుండా పవర్ స్వాపింగ్ ఉపయోగపడింది. పిఎం కుసుమ్ స్కీంలో భాగంగా రైతులకు సౌర విద్యుత్ ను ఉచితంగా అందిస్తున్నాం. పిఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ విద్యుత్ అందుతోంది. ఈ పథకంలో బీసీ వినియోగదారులకు గరిష్టంగా రూ. 98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం.యూనిట్ కు 13 పైసలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.

## ఐదు వేల గుడులకు నిధులు భక్తులవే

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలో నిర్మించబోయే ఐదు వేల గుడులకు సంబంధించిన నిధులు భక్తుల నుండి వచ్చినవేనని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. మంగళవారం స్థానిక మంత్రి వారి క్యాంపు కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల కాల పరిమితిలో రాష్ట్రంలోని దళిత గిరిజన వాడలలో 5 వేల గుడులు నిర్మించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో దేవాదాయ శాఖ మనుగడ కోల్పోయిందని మంత్రి ఆనం ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అనేక దేవాలయాల్లో ఎన్నో అవాంఛనీయ సంఘటనలు జరిగాన్నారు. భగవంతునికి రక్షణ, భద్రత లేకుండా ఉండిందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు విజయవాడలో కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా వేల జ్యోతుల కాంతిలో విరాజిల్లుతుందని తెలిపారు. హిందూ ధర్మ మనోభావాలు దెబ్బతినకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. హిందూ ధర్మంతో పాటు సనాతన ధర్మాన్ని కాపాడే విధంగా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆ దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టామన్నారు. దూపదీప నైవేద్యాలకై సుమారు 5523 దేవాలయాలకు నెల పది వేల రూపాయలు చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని, అదే విధంగా అర్చకులకు కూడా జీతం పెరుగుదల జరిగిందన్నారు. వేద అధ్యాయం చేసిన వేద విద్యార్థులకు నెలకు సాంభావన కింద నెలకు 3వేల రూపాయలు చొప్పున దాదాపు 600 మందికి మూడు సంవత్సరాలు పాటు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇది నిరంతర పక్రియ అని తెలిపారు.

## సీమ మీదుగా మరికొన్ని పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సమయంలో ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ రాయలసీమ జిల్లాల మీదుగా షోలాపూర్ ధర్మవరంషోలాపూర్,బెంగళూరు బీదర్ బెంగళూరుల మధ్య మరికొన్ని పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. షోలాపూర్ నుంచి ధర్మవరం వెళ్ళే నెంబర్ 01437 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ అక్టోబర్ 02న గురువారం రాత్రి 11 30 గంటలకు షోలాపూర్ నుంచి బయలుదేరి శనివారం తెల్లవారు జామున 0330 గంటలకు ధర్మవరం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ధర్మవరం నుంచి షోలాపూర్ వెళ్ళే నెంబర్ 01438 రైలు అక్టోబర్ 04న శనివారం ఉదయం 0630 గంటలకు ధర్మవరం నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 1030 గంటలకు షోలాపూర్ చేరుకుంటుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో వికారాబాద్, యాద్గీర్,క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు,గుత్తి,తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప,రాజంపేట,రేణిగుంట, తిరుపతి,పాకాల,పీలేరు, మదనపల్లె, మొలకలచెరువు,కదిరి స్టేషన్ లతో పాటు మహారాష్ట్రలోని ముఖ్యమైన స్టేషన్ లలో నిలుస్తాయి. బీదర్‌బెంగళూరు ప్రత్యేక రైళ్లు: బీదర్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నెంబర్ 07063 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు అక్టోబర్ 04న శనివారం మధ్యాహ్నం 0240 గంటలకు బీదర్ నుంచి బయలుదేరి, ఆదివారం ఉదయం 0500 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బీదర్ వెళ్ళే నెంబర్ 07064 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు అక్టోబర్ 05న ఆదివారం రాత్రి 1030 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలుదేరి, సోమవారం మధ్యాహ్నం 0240 గం టలకు బీదర్ చేరుకుంటుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో యలహంక, హిందూపురం,ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, అదోని,మంత్రాలయం, రాయచూరు, క్రిష్ణా, యాద్గీర్, వాడి, షాహ బాద్,గుల్బర్గా,హుమ్నాబాద్ స్టేషన్ లలో నిలుస్తాయి.



కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మకు జ్ఞాపికను అందిస్తున్న విజయవాడ ఉత్సవ్ నిర్వహకులు

## రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతం విజయవాడ


### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

**విజయవాడ, సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతంగా విజయవాడ నగరానికి ప్రత్యేక గుర్తింపు ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. పున్నమి ఘాట్‌లో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ వేడుకలకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విజయవాడ చరిత్రకు అద్భుతమైన ఘట్టానికి తెరదీసిన వ్యక్తి ఎంపీ కేశినేని శివనాథ్" అని ప్రశంసించారు. మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ విజయవాడకు గొప్ప చరిత్ర ఉంది. కృష్ణమ్మ చెంత వెలసిన అమ్మవారితో పాటు దేశంలో రాజకీయ చైతన్యం కలిగిన ప్రాంతంగా ఈ నగరానికి ప్రత్యేక గుర్తింపు ఉంది."నవరాత్రుల సందర్భంలో ఇక్కడి అమ్మవారి సాక్షిగా ఇలాంటి ఉత్సవాలు ఇప్పటివరకు జరగకపోవడం ఆశ్చర్యకరం. దసరా సందర్భంగా మైసూరు, కలకత్తా ఉత్సవాలను చూసేందుకు ప్రజలు దేశం నలుమూలల నుంచి వెళ్తారు. ఇకపై విజయవాడ కూడా ఆ స్థాయిలో ఉత్సవాలకు వేదిక కావాలన్నారు. చాలా తక్కువ సమయంలో ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌ను అభినందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడకు ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని విజయవాడ ఉత్సవ్ వంటి వేదికల ద్వారా దేశం మొత్తం ఎదుట ప్రదర్శించాలన్నది నా లక్ష్యమన్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ నవరాత్రి సందర్భంలో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్, కేవలం వినోదం మాత్రమే కాకుండా ప్రజల ఐక్యతకు ప్రతీక అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి అంటే విజయవాడే గుర్తొస్తుంది

### ప్రగతి సంకల్పానికి ఇలాంటి ఉత్సవాలే ప్రేరణ

### విజయవాడ ఉత్సవ్‌లో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



**విజయవాడ,సెప్టెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయదశమి' అనగానే మైసూరు,కోల్‌కత్తా గురించి మాట్లాడుకుంటాం. ఈ 11 రోజుల ఉత్సవ్ పూర్తయ్యాక దేశంలో ఎక్కడైనా విజయదశమి ప్రస్తావన వస్తే విజయవాడ గురించి మాట్లాడుకునే స్థాయిలో నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడైనా దసరా ఉత్సవాలు చేయాలంటే విజయవాడ ఉత్సవాలే నమూనాగా నిలుస్తాయి. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు జరగాలంటే మానవ,దైవ సంకల్పాలు మమేకం కావాలి' అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. ఉత్సవాల 8వ రోజైన విజయవాడ ఉత్సవ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అంతరించిపోతున్న కళలకు జీవం పోయడమే ఉత్సవ్‌కు గొప్ప విజయం .శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మొదలు అనంతపురం వరకు అన్ని ప్రాంతాల కళల పరిరక్షణ, కళాకారులను గౌరవించడమే కేంద్ర బిందువుగా కార్యక్రమం జరుగుతోంది. ఉత్సవ్‌లో హెలిరైడ్ ద్వారా నా ప్రానినిథ్యం కూడా ఉన్నందుకు ఆనందంగా ఉంది. డ్రోన్ ప్రదర్శన చూస్తే నాకు గతంలో ఇదే పున్నమి ఘాట్‌లో ప్రపంచ రికార్డు సృష్టించిన డ్రోన్ సమ్మిట్ గుర్తొస్తోంది. ఈ విజయదశమి మెగా కార్నివాల్ వాక్ కార్యక్రమంతో మరో గిన్నిస్ రికార్డు సాధిస్తాం' అని రామ్మోహన్‌నాయుడు చెప్పారు. రాజధాని ఏర్పాటు కావాలన్నా,రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కేవలం సిఎం చంద్రాబు విజన్‌తో 24 గంటలూ పని చేస్తే సరిపోదు.రాష్ట్రం లోని 5 కోట్ల మంది ఆంధ్రులు కలిసి వస్తేనే సాధ్యమవుతుంది. ముఖ్యమంత్రి చాలా పెద్ద లక్ష్యాలు పెడుతున్నారు కదా అవి చేరుకోవడం సాధ్యమవుతుందా అనుకోవచ్చు. దానికి ఈ ఉత్సవమే పెద్ద సమాధానం. ప్రగతి సంకల్పానికి ఇలాంటివే ప్రేరణ.అభివృద్ధి అటే భవిష్యత్తుకు సంబంధించే కాదు, మన కళలు,సాంప్రదా యాలు, ఆచారాలు, చరిత్రను కాపాడుకోవడం కూడా. ఉపరాష్ట్రపతిని ఈ ఉత్సవాలకు ఆహ్వానించేందుకు వెళితే నేను ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి తిరుపతి రావాలనుకున్నాను. అమ్మవారి నుంచి ఆహ్వానం వస్తే రాకుండా ఎందుకు ఉంటానంటూ ముందు విజయవాడే వచ్చారు'అని పేర్కొన్నారు.

# నిజరూపంతో దుర్గమ్మ అనుగ్రహం

- విజయవాడంతా ఉత్సవాల శోభ
- 98వేల మంది భక్తులకు దర్శనం
- భవానీలకు ప్రాధాన్యం: కలెక్టర్ లక్ష్మీషా
- వేదసభలో వేదనాదాలతో ఆధ్యాత్మిక శోభ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గమ్మవారు నిజ రూపంలో భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం 5 గంటలకు 98 వేలమంది భక్తులు దుర్గమ్మవారిని దర్శించుకున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. రూ.40లక్షల ఆదాయం సమకూరిందన్నారు.



దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భవానీ మాలధారులకు మరింత ప్రాధాన్యత కల్పిస్తామని కలెక్టర్ లక్ష్మీషా తెలిపారు. నగరవ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలతో తావులేకుండా భద్రత కల్పించే చర్యలు తీసకున్నామన్నారు. దుర్గమ్మ వారి ఆలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆధ్యాత్మిక ఆనందంలో భక్తులను ఓలలాడించాయి.

### వేదసభలో వేదనాదం

ఆలయంలో మంగళవారం జరిగిన వేదసభలో వేదనాదంతో ప్రాంగణ మంతా మార్మోగింది. వేదపండితులు చతుర్వేదాలను శ్రీ అమ్మవారి సన్నిధిలో పఠిస్తుంటే ఆలయమంతా ఆధ్యాత్మిక ఆనందం వెల్లివిరిసింది. 450 మంది వేదపండితులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వైభవంగా నగరోత్సవం

సాయంసంధ్యాకాలంలో శ్రీ గంగాభవాని సమేత మల్లేశ్వర స్వామివార్ల నగరోత్స వం వైభవంగా జరిగింది. నగర వీధుల్లో విహరిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను కటాక్షించారు. కమీషనర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు. దుర్గమ్మవారిని దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు దంపతులు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు, తదితర ప్రముఖులు దర్శించుకున్నారు.



వేదసభ నిర్వహిస్తున్న దృశ్యం



## సిద్ధిధాత్రి అలంకరణలో జ్ఞాన ప్రసూనాంబ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నవమి, మంగళవారం రావటంతో శక్తి ఆలయాలు కిటకిట లాడాయి. వివిధ ఆలయాల్లో అలంకారాలు ఆకట్టుకుంటున్నాయి. మహిళలు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో ఆకట్టుకున్నారు. బొమ్మల కొలువులో సిద్ధిధాత్రి దేవిగా దర్శనమిచ్చారు. కనకాచలంపై వెలసిన దుర్గమ్మకు మహిషాసుర మర్దిని అలంకరణ చేసి, అభిషేకాలు జరిపారు.



## భక్తిశ్రద్ధలతో శివయ్య ఆయుధ పూజ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో మంగళవారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో ఆయుధ పూజల్ని నిర్వహించారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి దంపతులు హాజరు కాగా ఆలయ పారోహితులు అర్ధగిరి పర్య వేక్షణలో కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్, పారోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు విశ్వనాథ్ శర్మ, అవినాష్ శర్మ, శ్రీనివాస్‌శర్మ, శివప్రసాద్ అర్ధగిరి, డిప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మణిద్వీప మహాసంస్థానంలో వైభవంగా నవరాత్రి పూజలు

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 30 ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహాసంస్థానంలో దేవి నవరాత్రి పూజలు అత్యంత వైభవంగా ఆశ్రమ వ్యవస్థాపకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయే శ్వరీ దేవి నిర్వహిస్తున్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో 9వ రోజైన మంగళవారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహాలక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు, శ్రీ మహాగణపతి, శ్రీ సుబ్ర మణ్యేశ్వరల స్వాములకు ఆశ్రమ వ్యవస్థాపకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయే శ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, మహా మంగళహారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అను గ్రహ బాషణం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకున్నారు.

## పాఠశాలలకు లక్ష నోట్ పుస్తకాలు విరాళం

**విజయవాడ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ పథకానికి హైదరాబాద్‌కు చెందిన కేఎల్ఎస్ఆర్ ఇన్ ఫ్రాటెక్ లిమిటెడ్ సుమారు రూ.40 లక్షల విలువైన లక్ష నోట్ పుస్తకాలను, పెన్నులను విరాళంగా అందించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వీటిని అందజేయనున్నారు. ఈ మేరకు నోట్ పుస్తకాల పంపిణీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. పుస్తకాల ట్రక్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్‌తో పాటు కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా టెక్ లిమిటెడ్ ఎండీ కేఎల్ శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ కే.ప్రీతమ్ రెడ్డి, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో కొత్త నిబంధనలు

- కూలీలకు ఇ-కెవైసి, ఆధార్ లింక్
- చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా నేటి నుంచి అమలు

**కుప్పం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** వలసల నివారణ, పేదలకు ఉపాధి కల్పించే నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విషయం విదితమే. ఈ పథకం అమలులో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల అమలుకు ఆయా రాష్ట్రాలకు సూచించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్తూరు, కర్నూలు జిల్లాలు ఈ నూతన నిబంధనల అమలు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికయ్యాయి. అక్టోబర్ 1 నుంచి ఈ కొత్త నిబంధనలు ఈ రెండు జిల్లాల్లో అమలవుతాయి. తదనంతరం అన్ని జిల్లాల్లో అమలుచేస్తారు. ప్రధాన ంగా ఈ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సంబంధించి ఇ-కెవైసి తీసుకుని వారి ఆధార్ కార్డుతో లి ంక్‌చేస్తారు. తద్వారా ఎవరైతే ఇకెవైసి చేయించుకున్నారో ఆయా కూలీలు మా త్రమే క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాల్సి ఉ ంటుంది. తద్వారా జాబ్‌కార్డులు పొందిన, ఇ కెవైసి చేయించుకున్న కూలీలే పనులు చేపడతారు. దీంతో అక్రమాలకు చెక్ పెట్టే అవకాశం ఉంటుంది. ఒకరి బదులు మరొకరు కూలీలుగా పనిచేసే అవకాశం ఉండదు. ఇందుకు ఉపాధి యాప్ కూడా అంగీకరించదు. అలా వచ్చి పనులు చేసేవారికి కూలీనగదు చెల్లించరు. రాష్ట్రంలో సుమారు 70లక్షలకు పైగా ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు ఇదివరకే మంజూరు చేశారని సమాచారం. అయితే జాబ్ కార్డులు పొందిన కూలీలంతా పలుచోట్ల పనులకు హాజరు కావడం లేదని ప్రభుత్వాలు గుర్తించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో బుధవారం నుంచి చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో ఈ నిబంధనలను అధికారులు అమలు చేయనున్నారు.



## పండుగ బట్టలు కొని తిరిగివెళ్తూ...

### ఆటోను ఢీకొన్న బియ్యం లారీ ముగ్గురు దుర్మరణం

**పత్తికొండ, సెప్టెంబరు 30 ప్రభాత వార్త:** కర్నూలు జిల్లా పత్తికొండలో ఆగి ఉన్న ఆటోను వెనుక నుండి బియ్యం లారీ ఢీ కొంది. దీంతో ముక్కెళ్ళ గ్రామానికి చెందిన భూమిక (36), శిరీష(65), నిఖిత(3) మృతి చెందారు. మంగళవారం పత్తికొండలో పండుగ బట్టలు, సరుకులు తీసుకొని స్వగ్రామం ముక్కెళ్ళకు వెళ్ళడానికి ఆటోలో కూర్చున్నారు. ఇంతలో ఆ ఆటోని లారీ రూపంలో మృత్యువు కబళించింది. కళ్ళ ముందరే ఘటన చోటుచేసుకోవడం, ముగ్గురు మృతి చెందిన వార్త దావానంలా గ్రామానికి చేరడంతో విషాదఛాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజాస్వామ్యాన్ని ఈసీ పరిరక్షించాలి

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో:** కేంద్ర ఎన్నికల కమిషన్ పార దర్శకంగా, జవాబుదారీతనంగా మెలగాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి, రాజకీయాల తో భాగస్వామ్యం కాకూడదని జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి అభిప్రాయ పడ్డారు. మంగళవారం స్థానిక పెన్షనర్స్ భవన్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ పనితీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కె.అల్తాఫ్ అధ్యక్షత వహించగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రామకృష్ణారెడ్డి, జెవివి రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఇస్మాయిల్, జైభారత్ సంస్థ నాయకులు కుల్లాయప్ప అతిథులుగా పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థ అనేక ఆరోపణలు ఎదుర్కొంటూ అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు. తద్వారా నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక లాంటి పరిణామాలను భవిష్యత్తులో చవిచూసే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు సాంబశివుడు, సుబ్బరాయుడు, టివి రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక నాయకులు సాకే హరి, ఓపిడిఆర్ నాయకులు జి.సి. ప్రకాష్, రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు వెంకటేష్, చంద్రప్ప, రాందాసు, లక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ శంకర్ గౌడ్, భీమన్న, బయపరెడ్డి, తరిమెల రాజు, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాహుల్, టి.యన్.రసూల్, కవులు షేక్ రియాజుద్దీన్, డాక్టర్ అంకె రామలింగయ్య, ఫణిభూషణ్, రోగప్ప పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**విజయవాడ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని మంగళవారం ఆ ఉద్యోగుల సంచాలకులు ఎమ్. శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని జెఎసి నేతలు గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శిని కోరామని, ప్రభుత్వం తరఫున గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని శివప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం సానుకూల దృక్పథాన్ని అనుసరించి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులందరూ తమ విధులకు హాజరై ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకము లేకుండా సక్రమంగా నిర్వహించాలని కోరారు.

# బతుకకమ్మ వరల్డ్ గిన్నీస్ రికార్డు



**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి:** ప్రభుత్వ ఆధ్యర్యంలో నిర్వహించిన అతి పెద్ద బతుకమ్మ గిన్నీస్ వరల్ రికార్డు సాధించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావును అధికారులను అభినందించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా మంగళవారం టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కలిశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్ట్మెంట్ ఎండీ వల్లూరు క్రాంతి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో సీఎంను కలిసి మంత్రి, ఉన్నతాధికారులు ధన్యవాదాలు తెలిపారు. అతి పెద్ద బతుకమ్మగా, అతి పెద్ద జానపద నృత్యం గా గిన్నిస్ రికార్డు మన తెలంగాణ బతుకమ్మ సృష్టించింది.

# శ్రీదుర్గమ్మ భక్తులకు అలుపెరగని సేవలు

**విజయవాడ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** బెజవాడ ఇంద్రకీలాద్రి దసరా నవరాత్రులలో అమ్మవారి దర్శనానికి మన రాష్ట్రం నుంచే కాక దేశంలోని సుదూర ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులకు అవసరమైన సేవలందించడానికి దేవస్థానం, జిల్లా యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పలు ఏర్పాట్లు చేశాయి. చిన్నారులకు వేడి పాలు, బిస్కెట్లు అందిస్తున్నారు. రద్దీగా ఉండే క్యూలైన్లలో ప్రతి ఒక్కరికి అందేలా విశేష కృషి చేస్తున్నారు. మొదటి ఎనిమిది రోజులలో 1,75,000 బిస్కెట్ ప్యాకెట్లను, మూడు లక్షల అరవై వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. 6,600 లీటర్ల పాలను 70 వేల కప్పుల ద్వారా భక్తులకు అందించారు. భక్తులకు 8 రోజులలో 35 లక్షల మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు దర్శనంలో ఇబ్బందులు కలగకుండా బ్యాటరీ కార్లు, చక్రాల కుర్చీలు ఏర్పాటు చేశారు. అధికార యంత్రాంగంతో పాటు వందలాది మంది సేవకులు స్వచ్ఛందంగా రేయింబవళ్లు భక్తులకు సేవలందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చైర్మన్‌గా ఉండే రెడ్ క్రాస్ సంస్థ రోజుకు మూడు షిఫ్టుల్లో వృద్ధులకు, దివ్యాంగులకు సేవలందిస్తోంది. అటు పోలీసు యంత్రాంగం "సేవాదళ్" పేరిట ఒక బృందాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సాయపడుతోంది. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ భక్తులకు పాలు అందించడంలో చురుకైన పాత్ర పోషిస్తోంది. లిటిల్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థకు చెందిన "శక్తి సేవ" వాలంటీర్లు దేవాలయంలోని వివిధ విభాగాలలో సేవలందిస్తున్నారు. నగరపాలక సంస్థ కు చెందిన 1490 మంది పారిశుద్ధ్య కార్మికులు వివిధ ప్రాంతాలలో సేవలందిస్తున్నారు. దేవాలయ ప్రాంగణంలోని మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుతూ భక్తుల మన్ననలు పొందుతున్నారు. రేయింబవళ్లు అలుపెరగకుండా అందిస్తున్న సేవలపై భక్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



## ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లకు హోంమంత్రి అనిత క్లాస్!

**విజయనగరం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా చింతలవలసలోని 5వ బెటాలియన్ సమీపంలో ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న మైనర్లను హోంమంత్రి వంగలపూడి అనిత గమనించారు. తన కాన్వాయ్‌ను అక్కడే ఆపించి, మైనర్లను సుతిమెత్తగా మందలించారు. వాహనాలను చట్టవిరుద్ధంగా మైనర్లకు ఇవ్వడం నేరమని గుర్తు చేసిన హోంమంత్రి, ఈ ఘటనను తల్లిదండ్రులకు తెలియజేయాలంటూ పోలీసులను ఆదేశించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ వాహనాలను నడిపే వయస్సు రాకముందే పిల్లలకు స్కూటీలు, బైకులు ఇవ్వడం వల్ల వారు తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారన్నారు. ఇది కేవలం ఒకరి వ్యక్తిగత సమస్య కాదని, సమాజంలోని రహదారి భద్రతకు ముప్పుగా మారుతుందని ఆమె వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో చట్ట నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆమె సూచించారు.

# సిపిఎస్ వద్దంటూ అక్టోబర్ 1న ఎక్స్‌వార్

**హైదరాబాద్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 1న 11 గంటల నుంచి సిపిఎస్ వద్దు యుపిఎస్ వద్దు ఒపిఎస్ ముద్దు అంటూ హాష్‌టాగ్‌తో దేశ ప్రధాని, కేంద్ర ఆర్థికమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రుల, ఆర్థిక మంత్రి లను టాగ్ చేస్తూ దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు ఎక్స్ అకౌంట్ ద్వారా తమ మెసేజ్‌లతో వినతులు తెలుపుతారని సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ తెలిపారు.

అదే విధంగా ఇటీవల ఉపాధ్యాయులకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌లో ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల్లో టిఈటి ఉత్తీర్ణత కాకుంటే ఉపాధ్యాయుడిని తన ఉద్యోగం నుండి తొలగించడం అనేది ఉద్యోగిగా తనకు ఉన్న ఫండమెంటల్ రూల్స్‌ను ఉల్లంఘించడమేనని, అందు కోసం ఆర్‌టిఈ చట్ట సవరణకు ట్విట్టర్ ఎక్స్ ద్వారా తమ వినతిని తెలుపుతారని స్థితప్రజ్ఞ తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయుల్లో సిపిఎస్ యూపిఎస్ పట్ల ఉన్న వ్యతిరేకత తెలుపుతారన్నారు. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ గత సంవత్సరం 2024 ఆగస్టులో కేంద్ర క్యాబినెట్ ఆమోదం పొందిన నేటి వరకు యుపిఎస్, ప్రభుత్వ ఉద్యోగులను ఎందుకు ఆకర్షించలేదో కేంద్ర ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవలని, ఉద్యోగులు యుపిఎస్‌ని కాదు, ఓపిఎస్‌ని మాత్రమే కోరుకుంటున్నారని ఇటీవల ఎన్. ఎంపిపిఎస్‌కు పిఎఫ్ఆర్‌డిఏ ఆర్‌టిఐ ద్వారా ఇచ్చిన ఈ సమాధానాన్ని చూస్తే అర్థం అవుతుందని స్థితప్రజ్ఞ అన్నారు.

సెప్టెంబర్ 24వ తేదీ వరకు 25 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో కేవలం యూపిఎస్‌ను కేవలం 70,670 మంది మాత్రమే ఎంచుకున్నారని ఇటీవల ఆర్‌టిఐ ద్వారా తెలిసిందన్నారు. ఇప్పటికి ఉద్యోగుల సంక్షేమాన్ని సామాజిక భద్రతను షేర్ మార్కెట్ పాలు చేయకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# పత్తి ధరలు పతనం



### మండీల్లో రూ.1,500 కోత ప్రైవేటు వ్యాపారుల దోపిడీ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి మార్కెటింగ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో మండి ధరలు ఎమ్మెస్పీ కంటే తక్కువగా పడిపోవడంతో పత్తి రైతులు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు కేంద్రాలపైనే ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుత 2025-26 పత్తి మార్కెటింగ్ సీజన్ అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభం కానుండటంతో, మండి ధరలు కనీస మద్దతు ధర కంటే చాలా తక్కువగా పడిపోవడంతో, తెలంగాణ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా వరంగల్, ఆదిలాబాద్ మరియు నల్గొండ వంటి జిల్లాల్లోని మండీలకు, కనీస మద్దతు ధరలకు మధ్య వ్యత్యాసం నెలకొంది. ఇప్పటికే కొనుగోళ్లు ప్రారంభించిన ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరలతో రైతులను దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి తగినట్లుగా ప్రపంచ వ్యాప్తంగా పత్తి ఉత్పత్తి 1.3 శాతం తగ్గి 117.2 మిలియన్ బేళ్లకు చేరుకోవడం, బ్రెజిల్ నుండి అధిక సరఫరా కారణంగా అంతర్జాతీయ ధరలు ఉత్పత్తి ఖర్చుల కంటే తక్కువగా ఉండటంతో తెలంగాణ మండి ధరలు మరింత దిగజారాయి. ఫలితంగా ఆయా జిల్లాల్లో దాదాపు 6 లక్షల మంది రైతులు భారీగా నష్టపోతున్నట్లు ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని జమ్మికుంట, భైంసా వంటి మార్కెట్లలో పత్తి మండి ధరలు క్వింటాలుకు రూ.6,333 నుండి రూ.6,805కు మధ్య ఉన్నాయి, మీడియం స్టేపుల్ పత్తికి కనీస మద్దతు ధర రూ.7,710 కంటే రూ.1,435 వరకు తక్కువగా ఉందని రైతులు చెబు తున్నారు. ఇక లాంగ్ స్టేపుల్ రకాలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఎమ్మెస్పీ రూ. 8,110గా నిర్ణయించబడినా, మండి ధరలు గణనీయంగా తక్కువగా ఉన్నాయి. కాగా ఇటీవల జరిగిన సమావేశంలో రాష్ట్ర అధికారులు మరియు సిసిఐ ప్రతినిధులు ఎమ్మెస్పీ కంటే రూ.1,099 తేడాతో మండీల్లో కొనుగోలు చేస్తున్న విషయాన్ని గుర్తించారు. ఈ నేపథ్యంలో రైతులను అమ్మకాల ఇబ్బందులు, వ్యాపారుల దోపిడీ నుండి రక్షి ంచడానికి త్వరితగతిన పత్తి సేకరణ చేయాలని కోరారు. ఇక ఈ సీజన్‌లో తెలంగాణ వ్యాప్తంగా 45.85 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. తద్వారా 53 నుండి 55 లక్షల బేళ్ల చొప్పున పత్తి దిగుబడి వస్తుందని అంచనా వేస్తోంది. అనుకూలమైన పరిస్థితులలో అయితే ఇది 70 లక్షల బేళ్లను తాకే అవకాశం ఉందని భావిస్తోంది. ఈ ఉత్పత్తిలో 80శాతం సిసిఐ కేంద్రాలకు చేరే అవకాశం ఉందని లెక్కకడుతోంది. గత సీజన్‌లో తెలంగాణలో 508 కేంద్రాలలో 40 లక్షల బేళ్ల మేర 210.20 క్వింటాళ్ల పత్తిని కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేసి జాతీయ సేకరణలో అగ్రస్థానంలో ఉంది. మరోపక్క స్లాట్ బుకింగ్‌లు, ఆధార్‌లింక్డ్ చెల్లింపులతో పాటు, స్థానిక కేంద్రాలలో పర్యవేక్షణ కమిటీల కోసం కేంద్రం కపాస్ కిసాన్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఇది న్యాయమైన నాణ్యత తనిఖీలు మరియు ఖచ్చితమైన బరువులను నిర్ధారించడానికి సహాయపడుతుంది. ఇదే సమయంలో దీనివల్ల చెల్లింపుల్లో జాప్యం, నాణ్యత వంటి వాటితో తిరస్కరించే అవాకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పూజల కోసం తిరుణ్ణామలైకు వెళ్తే రక్షకభటులే కాటేశారు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన ఇద్దరు యువతులు తిరుణ్ణామలై(అరుణాచలం)లో వెలసిన అగ్నిలింగం దర్శనానికి వెళ్ళినారు. అక్కడ ఇద్దరు కానిస్టేబుల్స్ వారిని అటకాయించి అత్యాచారానికి పాల్పడినట్లు మంగళవారం సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పికి కూడా సమాచారం అందినట్లు తెలిసింది. ఆ యువతులు శ్రీకాళహస్తికి చెందిన వారుగా భావిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల తిరుణ్ణామలైకు పౌర్ణమి సందర్భంగానే కాకుండా సాధారణ రోజుల్లో కూడా తిరుపతి జిల్లా నుంచి తండోపతండాలుగా మహిళా భక్తులు తరలి వెళుతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి చెందిన తల్లి, కూతురు తిరుణ్ణామలై ఆలయానికి వెళ్ళి వారిని గస్తీలో ఉన్న కానిస్టేబుల్స్ సురేష్‌రాజ్, సుందర్‌లు వారిని భయపెట్టి అత్యాచారానికి పాల్పడినట్లు సమాచారం అందింది. బాధిత మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్‌కెళ్లి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు సమాచారం. అత్యాచారానికి పాల్పడిన కానిస్టేబుల్స్‌ను అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. బాధితురాళ్లను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు. ఈ సంఘటనకు సంబంధించి వేలూరు సారాకా డిఐజి, తిరుణ్ణామలై ఎస్పి సుధాకర్, అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ సతీష్ ఆస్పత్రికి వెళ్ళి బాధితురాల నుంచి వివరాలు సేకరించారు. ఈ సంఘటనను తమిళనాడు పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రేమికుడి ఎదుటే మైనర్‌పై గ్యాంగ్ రేప్



అత్యాచారం కేసు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ సాయినాథ్

**చిత్తూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం చిత్తూరు మురకంబట్టుకు సమీపంలోని నగరవనంలో ఓ మైనర్‌పై ముగ్గురు యువకులు అత్యాచారం చేశారు. ప్రేమికుడి ఎదుటే మైనర్ బాలికను బెదిరించి ఒకరి తరువాత ఒకరు అత్యాచారం చేశారు. ఈ ఘటన సెప్టెంబర్ 25వ తేదీ జరుగగా బాధితురాలి ప్రేమికుడు సోమవారం చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వెలుగు చూసింది. ముగ్గురు నిందితులపై ఎస్ఐ మల్లికార్జున్ పోక్సో, ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలిలా వున్నాయి. ప్రేమికులు సెప్టెంబర్ 25న నగరవనంలో ప్రశాంతంగా కూర్చొని మాట్లాడుతున్న సమయంలో అక్కడికి మురకంబట్టుకు చెందిన మహేష్, కిషోర్, సంతపేటకు చెందిన హేమంత్‌కుమార్‌లు వచ్చి తాము ఇక్కడ ఫారెస్ట్ సిబ్బంది అని ఇక్కడ మీరెం చేస్తున్నారని ఆ ప్రేమికులను బెదిరించారు. వారి వద్ద వున్న విలువైన వస్తువులను లాక్కున్నారు. మేడం పిలుస్తున్నారు రమ్మని యువకుడిని అందులో ఒకరు తీసుకెళ్ళారు. ఒంటరిగా వున్న మైనర్ బాలికపై ఇద్దరు యువకులు బెదిరించి అత్యాచారం చేశారు. ఆ తర్వాత అక్కడికి వచ్చిన యువకుడు అత్యాచారం చేశాడు. ఈ విషయంను బాధితురాలు ప్రేమికుడు తన గ్రామస్తులకు తెలిపాడు. ఈ ఘటన పాల్పడిన ముగ్గురిని వదలకూడదని నిర్ణయించిన గ్రామస్తులు నందనవనం పార్కుపై నిఘా ముమ్మరం చేశారు. అత్యాచారంకు పాల్పడిన ఇద్దరు యువకులు సోమవారం పార్కు పరిసరాల్లో కన్పించడంతో గ్రామస్తులు వారిపై దాడి చేశారు. అటు మైనర్ ప్రేమికుడు తాలుకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పూర్వపరాలు విచారించడంతో మైనర్‌పై అత్యాచారం వెలుగు చూసింది. ఈ మేరకు చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ ఆధ్వర్యంలో చిత్తూరు వన్‌టౌన్ సీఐ మహేశ్వర్, చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ నాయుడు రంగంలోకి దిగి నిందితుల కోసం గాలింపులు చేపట్టారు.



## దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన తలంపులమ్మ తల్లి

**తుని ( రౌతులపూడి ) , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
లోవ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ తలంపులమ్మ అమ్మవారి దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రులు ఉత్సవములలో 9వ రోజు ఆశ్వయుజ శుద్ధ అష్టమి పర్వదిన సందర్భముగా దుర్గా దేవి అలంకారములో దర్శనమిచ్చారు.దుర్గా పూజ మరియు నవరాత్రి వంటి ప్రధాన పండుగలలో శ్రీ అమ్మవారి ఆలయములు భక్తుల రద్దీతో సందడిగా ఉంటాయి. శ్రీ తలుపులమ్మ అమ్మవారి ఆలయం శరన్నవరాత్రులలో భవాని మాలధారణ ధరించిన భక్తుల శరణఘోషతో మారుమ్రోగుతుంది. శరన్నవరాత్రులు ఉత్సవములలో 9వ రోజు దుర్గా దేవి అవతార అలంకారములోని శ్రీ అమ్మవారికి ఆలయ వేదపండితులు, అర్చకులు ప్రత్యేక పూజాది కార్యక్రమములు నిర్వహించారు. దుర్గను దుర్గతినాశిని అని కూడా పిలుస్తారు, దీని అర్థం "బాధలను తొలగించేది", ఇది ఆమె భక్తుల రక్షకురాలిగ, త్రిమూర్తులు – బ్రహ్మ, విష్ణు, శివుడు – మరియు ఇతర దేవతల సమిష్టి శక్తుల నుండి, వారు తమ శక్తులను కలిపి ఆమెను పది చేతులు కలిగిన భయంకరమైన యోధురాలు రూపంలో సృష్టించారు. శ్రీ దుర్గా దేవిని చెడుపై రక్షణ, బలం మరియు విజయం యొక్క స్వరూపంగా సింహం లేదా పులిపై స్వారీ చేయుచూ రాక్షస శక్తులను ఓడించి విశ్వ క్రమాన్ని పునరుద్ధరించడానికి బహుళ చేతులతో ఆయుధాలు ధరించిన అమ్మగా భక్తులు పూజిస్తారు. చెడుపై మంచి శక్తికి చిహ్నం, ఆమె భక్తులకు బలం, జ్ఞానం మరియు శ్రేయస్సును అందచేసే దేవతగా కొలుస్తారు. దుర్గ అంటే దుర్గమైనది దుర్గ. దుర్గతులను తొలగించేది దుర్గ దుర్గతులను దూరం చేసి సద్గతులను ప్రసాదించే తల్లి గత జన్మ వాసనలలోని దుర్గుణాలను సద్గుణాలుగా చేసి భక్తులకు సంతోషాలను అందించే దేవిగా పూజలందుకొంటుంది. ఆలయ కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో ఆలయ పంచలోహ విగ్రహ మంటపం నందు వేదపండితులు మరియు అర్చకులు భక్తులచే నిర్వహించిన సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక చండీ హెూమ కార్యక్రమము నందు భక్తులు పాల్గొన్నారు. అనంతరము భక్తులకు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు అందచేసినారు.నేడు మహర్నవమి రోజున అమ్మవారు శ్రీ మహిసాసురమర్దని గాను ఎల్లుండి దశమి రోజున శ్రీ రాజ రాజేశ్వరి దేవి అవతారములో దర్శనమిస్తారు. అక్టోబర్2న శమీపూజా కార్యక్రమముతో శరన్నవరాత్రిలు పూర్తి అగునని కార్యనిర్వహణాధికారి పి. విశ్వనాథరాజు తెలిపారు.

## పేద, మధ్యతరగతి వర్గాలు వినియోగించే నిత్యావసర వస్తువులపై జీఎస్టీ తగ్గింపు : సర్పంచ్, వేముల శ్రీనివాస్



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
జీఎస్టీ తగ్గింపు, స్లాబుల కుదింపు, ప్రయోజనాలు పేద, మధ్యతరగతి వర్గ ప్రజలకు ఎంతో ఉపయోగమని గ్రామ సర్పంచ్, వేముల శ్రీనివాస్ అన్నారు. సూపర్ జి. ఎస్. టి కార్యక్రమంలో భాగంగా వెలిచేరు గ్రామ పంచాయతీ నందు మంగళవారం జీ ఎస్టీ తగ్గుదల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెలిచేరు గ్రామ సర్పంచ్ వేముల శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు నాగిరెడ్డి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి యామిని కూటమి నాయకులు గంటా శివరామకృష్ణ, వరద సూరిబాబు, కొప్పుల సత్య నారాయణ లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి దసరా కానుకగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన జీ ఎస్టీ తగ్గుదలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ నూతన జీఎస్టీ స్లాబుల అమలు తరువాత అందుబాటులోకి వచ్చిన ధరలను పరిశీలించారు. గతంలో ఉన్న జీఎస్టీ ఐదు స్లాబుల విధానం నుంచి రెండు స్లాబుల విధానానికి తీసుకురావడం జరిగిందన్నారు.
ప్రస్తుతం 5శాతం,18శాతం స్లాబులు మాత్రమే అమల్లో ఉన్నాయన్నారు. 5 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 0 శాతానికి, 18 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 5 శాతానికి పన్ను తగ్గించడంతో నూటికి 99శాతం పేద, మధ్య తరగతి వర్గాలు వినియోగించే నిత్యావసర వస్తువులు ధరలు తగ్గాయని వారు అన్నారు. ప్రధానంగా నిత్యవసర వస్తువులు, కిరాణా, స్టేషనరీ, పాల ఉత్పత్తులు మరీ ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు తగ్గాయని తెలియజేశారు.

## జీఎస్టీ 2.0 తగ్గింపు ధరల ప్రయోజనాలు ప్రజలకు అందాలనేది ప్రభుత్వం ఆకాంక్ష

**- కొత్తపేట రిలయన్స్ స్మార్ట్ పాయింట్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించిన ఎమ్మెల్యే**

**కొత్తపేట ( కోనసీమ బ్యూరో ) , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దసరా కానుకగా జీఎస్టీ తగ్గింపు, స్లాబుల కుదింపు, పలు వస్తువులపై జీఎస్టీ రద్దు తదితర అంశాలకు సంబంధించిన ప్రయోజనాలు ప్రజలకు అందాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం కొత్తపేట లోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ను ఆయన సందర్శించారు. నూతన జీఎస్టీ స్లాబుల అమలు తరువాత అందుబాటులోకి వచ్చిన ధరలను పరిశీలించారు. తగ్గిన ధరలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనందరావు మాట్లాడుతూ గతంలో ఉన్న జీఎస్టీ ఐదు స్లాబుల విధానం నుంచి రెండు స్లాబుల విధానానికి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం 5శాతం, 18శాతం స్లాబులు మాత్రమే అమల్లో ఉన్నాయన్నారు. 5 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 0 శాతానికి, 18 శాతం టాక్స్ ఉన్న ఉత్పత్తుల మీద 5 శాతానికి పన్ను తగ్గించడంతో నూటికి 99శాతం పేద, మధ్యతరగతి వర్గాలు వినియోగించే నిత్యావసర వస్తువులు ధరలు తగ్గాయని ఆయన అన్నారు. ప్రధానంగా నిత్యవసర వస్తువులు, కిరాణా, స్టేషనరీ, పాల ఉత్పత్తులు మరీ ముఖ్యంగా ఆహార పదార్థాల



ధరలు తగ్గాయని తెలియజేశారు. జీఎస్టీ తగ్గుదలతో సెలూన్, జిమ్ వంటి సేవా రంగాల ధరలు సైతం సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. వ్యవసాయ రంగానికి చెందిన పరికరాల ధరలు తగ్గాయని దీనితో రైతులకు లబ్ధి జరగనుందన్నారు. టీవీలు,ఫ్రిజ్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల ధరలు తగ్గాయని, సిమెంటుపై 28 శాతం ఉన్న టాక్స్ ను 18 శాతానికి తగ్గించడంతో పది శాతం పన్ను వినియోగదారులకు ఆదా అవుతుందన్నారు. నిర్మాణ రంగానికి చెందిన వస్తువులు ధరలు తగ్గడంతో ఆ రంగం మరింత పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గుదలతో రాష్ట్రంపై 8వేల కోట్ల ఆర్థిక భారం పడనుందని అయితే ఆ ఎనిమిది వేల కోట్లు ప్రజలకు లబ్ధి జరగనుందని తెలిపారు. అత్యవసర మందులపై టాక్స్ ఎత్తివేయడంతో ప్రజలకు లబ్ధి జరుగుతుందన్నారు. జీవిత, ఆరోగ్య బీమాకు టాక్స్ రద్దు చేయడంతో ఆ మేరకు వినియోగదారులకు బీమా సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని వ్యాఖ్యానించారు. జీఎస్టీ స్లాబుల కుదింపు వల్ల రూ.500లు దొరికే కొన్ని వస్తువులు రూ.300 లు నుంచి రూ. 350లు వరకు లభించడం గమనించామన్నారు.జీఎస్టీ స్లాబుల కుదింపు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫలితాలు సామాన్యులకు అందాలనే తలంపుతో అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సభలు సమావేశాలు, క్యాంపెయినింగ్ లతో ప్రజలను చైతన్యవంతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు సైతం ఇందుకు సహకరించాలని కోరారు. ఎమ్మార్పీ రేట్ల మీద ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు వ్యాపార వర్గాలు జీఎస్టీ పర్సంటేజ్ తగ్గించి అమ్మకాలు జరపక పోయినా, తగ్గిన జీఎస్టీ వినియోగదారులకు అందకుండా చేసినా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకు ంటుందని వ్యాపార వర్గాలకు తెలియ జేయడం జరిగిందన్నారు.
ప్రజలకు లబ్ధి జరగాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుం దన్న అంశాన్ని వ్యాపార వర్గాలు సైతం అర్థం చేసుకోవాలన్నారు. జీఎస్టీ తగ్గుదల తో అమ్మకాలు పెరుగుతాయని తద్వారా వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని, వ్యాపార వర్గాల వారు ఇప్పటి వరకు 10 వస్తువులమైన వారు 20 వస్తువులు అమ్మడం ద్వారా వ్యాపా రాభివృద్ధి జరిగి లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జీఎస్టీ తగ్గుదలను ప్రజలకు అందకుండా సొంత లాభానికి వాడుకుంటే శిక్షార్హులు అవుతారని ఆయన వ్యాఖ్యా నించారు .నంబూరి రెడ్డియ్య,కంఠంశెట్టి శ్రీను,బూసి జయలక్ష్మి భాస్కరరావు ,పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,తమ్మన సాయిప్రసాద్ ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు, గుబ్బల మూర్తి, యల్లమిల్లి జగన్మోహన్,సంపతి కనకేశ్వర రావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండేపల్లిలో ఘనంగా మహా చండీయాగం

**గండేపల్లి , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
దేవీ నవరాత్రులు పురస్కరించుకుని గండేపల్లి శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి దేవస్థానంలో మంగళవారం మహా చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు దుర్గావతుల సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వీజ శుద్ధ దుర్గాష్టమి పర్వదినం దేవీ నవరాత్రి సందర్భంగా గ్రామం అంతా సుభక్షంగా ఉండేందుకు మహా చండీయాగం గ్రామస్తులు కొంత మంది సహాయంతో ఈ కార్యక్రమం మహా వైభవంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాన్ని చాగంటి సత్యనారాయణ, కృష్ణమోహన్ దంపతులు పీటల మీద



కూర్చుని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు, యలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, ఇప్పెర్ల బాబి,బొల్లం రెడ్డి రామకృష్ణ,గ్రామానికి చెందిన నాయకులు,మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యప్రభ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించిన శ్రీనివాసుడు

**- సూర్య ప్రభ రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు**



**గండేపల్లి , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడు తిరుమల వీధుల్లో విహరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని సూర్య ప్రభ రథయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడని అన్నారు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్య మండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం అని ఇంతటి మహాతేజః పూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు.

## ఘనంగా దుర్గాష్టమి పూజలు



**మామిడికుదురు , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
శ్రీదేవి శరన్నవరాత్ర మహెూత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు మంగళవారం దుర్గాష్టమి సందర్బంగా కనకదుర్గమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మగటపల్లి గాయత్రి త్రిశక్తి పీఠంలో వేదనభట్ల రామశర్మ ఆశీస్సులతో బ్రహ్మశ్రీ చెరుకుమిల్లి లక్ష్మణశాస్త్రి, గోవిందవర్జుల రామశర్మ ఆధ్వర్యంలో సామూహిక లక్ష కుంకుమార్చన, చండీ పారాయణ, మహాలింగార్చన,గోపూజ,హెూమాలు ఘనంగా నిర్వహించారు.600 మంది ముత్తయిదువులు ఈపూజల్లోపాల్గొన్నారు. పాశర్లపూడి బాడవ అమ్మవారి సన్నిధిలో కుమారీ పూజ,సువాసినీ పూజ,సమీపూజ,గోపూజ ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహంచారు.పెదపట్నంలంక కనక దుర్గమ్మ వారి ఆలయంలో పలు ప్రత్యేక పూజలు జరిగాయి.ఈ ఆలయంలో కనకదుర్గమ్మ మహాగౌరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు .మామిడికుదురులో విజయదుర్గమ్మకు పారిజాత పుష్పాలతో విశేష అర్చన జరిపించారు.పెదపట్నం లో కనకదుర్గమ్మ కు గాజులతో విశేషంగా అలంకరించారు.గ్రామాల్లోని పలు కనకదుర్గమ్మ వారి ఆలయాల వద్ద శరన్నవరాత్ర ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో ఘనంగా దుర్గా హెూమం



**గండేపల్లి , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త )**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో శరన్నవరాత్రి పూజా కార్యక్రమంలో ఆదిత్య అధినేతలు లక్ష్మీ రాజ్యం శేషారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ ఉత్సవాలలో భాగంగా 9వ రోజు దుర్గాష్టమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించి దుర్గా హెూమం విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య అధి నేతల కుటుంబ సభ్యులు మేడపాటి భాస్కర చంద్రా రెడ్డి దంపతులు ఆదిత్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు సానా సతీష్ బాబు ఫౌండేషన్ చేయూత

**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
విద్యుత్ వైర్లు తగలడంతో గుడిసె దగ్ధమై సర్వం కోల్పోయిన వేమగిరి చిన్ని కుటుంబాన్ని సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ కుటుంబ సభ్యుల ను పరామర్శించి చేయూతనందించారు. పత్తిపాడు నియోజక వర్గం ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణం చేత పూర్తిగా కాలిపోయిన వేమగిరి చిన్ని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్ని ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఢిల్లీలో ఉన్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తక్షణ సహాయం అందించాలని ఫౌండేషన్ సభ్యులకు సూచించారని



తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదం జరగకుండా పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తుందని ఆయన అన్నారు. గ్రామ కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి సహాయం అందించినందుకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కు, ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీలంక నుండి కాకినాడ సురక్షితంగా చేరుకున్న మత్స్యకారులు

**- ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
శ్రీలంక సముద్ర జలాలలో నావిగేషన్ సిస్టం పనిచేయకపోవడం వలన జాఫ్నా జైలులో 52 రోజుల పాటు నిర్బంధంలో ఉన్న నలుగురు మత్స్యకారులు కే .శ్రీను, కర్రి నూకరాజు, సిహెచ్ నాగేశ్వరరావు, పంతాడి బ్రహ్మానందం కూటమి ప్రభుత్వం కృషి తో కాకినాడకు సురక్షితంగా చేరుకున్నారు. కాకినాడకు చెందిన మత్స్యకారుల విడుదలకు కృషి చేసిన కూటమి ప్రభుత్వానికి కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు శనివారం శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే కొండబాబు ఆధ్వర్యంలో మత్స్యకారుల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.శ్రీలంక నుండి విడుదలై కాకినాడ చేరుకున్న మత్స్యకారులకు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు , పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ , ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్ , జనసేన నాయకులు తుమ్మల బాబు ఘనంగా స్వాగతం పలికారు.

## పలు సొసైటీలో కంప్యూటరైజేషన్ పై అవగాహన కార్యక్రమం

**కె.గంగవరం , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
గంగవరం గ్రామం పిఏసిఎస్ భవనంలో సొసైటీ అధ్యక్షులు నేమాని సత్యనారాయణ (పిండి కొట్టు సత్తిబాబు) ఆధ్వర్యంలో రైతులకు ఈ ప్యాక్ కంప్యూటరైజేషన్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ రుణాలు, క్రాప్ లోన్, రైతు నేస్తం దరఖాస్తు గురించి పూర్తిగా వివరించారు. డైరెక్టర్లు గంగా పాత్రల కాశీ విశ్వనాథం, అల్లూరి శ్రీనివాస్, సీఈఓ పవన్, సూపర్వైజర్ స్థానిక రైతులు పాల్గొన్నారు. అలాగే సత్యవాడ గ్రామ పిఏసిఎస్ నిర్వహించిన మహాజన సభ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సలాది సీతారాం మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు, క్రాప్ లోన్,రైతు నేస్తం కొరకు సివిల్ స్కోర్ పై అవగాహన నిర్వహించారు. చాలా



మంది నిరుద్యోగ రైతులకు సివిల్ స్కోర్ పై అవగాహన లేదని దయచేసి రైతుల విషయంలో సివిల్ స్కోర్ ను తప్పించి రుణాలు ఇప్పించవలసిందిగా రైతులు తరపున సంబంధిత అధికారులకు వివరిస్తానని తెలిపారు . రైతులు తమ రుణాలు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది పట్టాభిరామయ్య (రమేష్), సర్పంచ్ సూర్య కళావతి వెంకన్న, పామర్తి ఆనందరాయుడు, డిసిసిబి సిబ్బంది,కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు


## శ్రీ పీఠం మహాశక్తి యాగంలో ఉపసర్పంచ్ వసంత్




**గండేపల్లి , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
శరన్నవరాత్రులను పురస్కరించుకుని కాకినాడ శ్రీ పీఠంలో జరుగుతున్న మహాశక్తి యాగంలో మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ పాల్గొన్నారు.స్వామి పరిపూర్ణానంద శ్రీ పీఠంలో గత ఎనిమిది రోజులుగా యాగం నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ పీఠంలోని ఆలయాలను దర్శించుకున్నారు. ఆయన వెంట వసంత్ యువసేన సభ్యులు ఉన్నారు.

## దేదీప్యమానం దుర్గమ్మ దివ్య రూపం

**శంఖవరం , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
మండలంలోనెలకొన్న అమ్మవారు ఆలయాల్లో శరన్నవరాత్రి మహెూత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. సీతయ్యమ్మ పేట పంచాయతీలో గల దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా మంగళవారందుర్గాష్టమి కావడంతో అమ్మవారు దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.దుర్గమ్మ అవతారం కావడంతో ఆలయ పూజారి కాకర్ల కామేశ్వర శివప్రసాద్ అమ్మవారికి తెల్లవారుజామున ఆలయంలో సహస్రం అష్టోత్తర పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దుర్గాదేవి రూపంలో సుందరంగా అలంకరించారు అమ్మవారి అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులుభారీగా తరలివచ్చిఅమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు చేపట్టారు.అదేవిధంగా విశ్వేశ్వర స్వామి ఆలయంలో గలకాశీ విశాలాక్షి అమ్మవారిని దుర్గాదేవి అలంకరించి పిల్లలచే పూజలు నిర్వహించారు



## జపాన్ ఓపెన్ ఛాంపియన్ అల్కరాజ్



**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ 2025 ఛాంపియన్‌గా కార్లోస్ అల్కరాజ్ నిలిచాడు. ఫైనల్లో టేలర్ ఫ్రిట్జ్‌ను ఓడించి 8వ టైటిల్ గెలుచుకున్నాడు. ఈ విజయంతో ఈ నెలలో శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన లావర్ కప్‌లో ఫ్రిట్జ్ చేతిలో జరిగిన అద్భుత ఓటమికి అల్కరాజ్ ప్రతీకారం తీర్చుకున్నాడు. మంగళవారం జరిగిన జపాన్ ఓపెన్ ఫైనల్‌లో ప్రపంచ నంబర్ వన్ అల్కరాజ్ 6-4, 6-4 తేడాతో టేలర్ ఫ్రిట్జ్‌ను ఓడించాడు. ఆరుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన ఈ ఆటగాడు త్వరగా 4-1 ఆధిక్యాన్ని సాధించాడు. దీనితో ఫ్రిట్జ్ నిరాశతో తన రాకెట్‌ను నేలపై పడేశాడు. అల్కరాజ్ తర్వాత సర్వ్‌లో కొద్దిసేపు తడబడినప్పటికీ, అతను తన మొదటి టోక్యో టైటిల్‌ను గెలుచుకున్నాడు.

## ప్రో కబడ్డీ లీగ్‌లో గుజరాత్, ఢిల్లీ చిరస్మరణీయ గెలుపు

**న్యూఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) సీజన్ 12లో గుజరాత్ జెయింట్స్, దబాంగ్ ఢిల్లీ కెసి చిరస్మరణీయ విజయాలను సాధించాయి. జెయింట్స్ జట్టు తమ ఐదు మ్యాచ్‌ల పరాజయ పరంపరను 33-27 తేడాతో యుపి యోధాస్‌పై విజయంతో ముగించింది. మొహమ్మద్రెజా షాద్లోయి, అంకిత్ దహియా కీలక ప్రదర్శనలు గుజరాత్ తొలి దశలోనే వెనుకబడిన తర్వాత మ్యాచ్‌ను తన ఆధిక్యంలోకి తీసుకెళ్లాయి. షాద్లోయ్ రైడ్ ఆల్ అవుట్ చేసి హాఫ్ టైం స్కోరును 21-16తో ఐదు పాయింట్లు పెంచే ముందు టోన్‌ను సెట్ చేసింది. భవానీ రాజ్‌పుత్ చివరి సూపర్ రైడ్ అంతరాన్ని 29-26కి తగ్గించినప్పటికీ, దహియా నిర్ణయాత్మక టాకిల్స్, షాద్లోయ్ చివరి మల్టీపాయింట్ రైడ్ అవసరమైన ఆరు పాయింట్ల విజయాన్ని నిర్ధారించాయి. కాగా రెండవ మ్యాచ్‌లో, టేబుల్‌టాపర్స్ దబాంగ్ ఢిల్లీ కెసి డిఫెండింగ్ ఛాంపియన్స్ హర్యానా స్టీలర్స్‌పై 38-37 తేడాతో విజయం సాధించింది. అషు మాలిక్ తన 100వ పికెఎల్ ప్రదర్శనలో సూపర్ 10తో ముందుండి నడిపించగా, ఫజెల్ అత్రాచలి డిఫెన్స్‌ను బలోపేతం చేశాడు. మూడవ క్వార్టర్‌లో ఢిల్లీ రెండు ఆల్ అవుట్‌లను సాధించి 30-19తో ఆధిక్యాన్ని నెలకొల్పింది. వినయ్ 18 రైడ్ పాయింట్లు, జైదీప్ హై ఫైవ్ ద్వారా హర్యానా ఉత్సాహంగా పునరాగమనం చేసింది, చివరి నిమిషాల్లో లోటును కేవలం రెండుకు తగ్గించింది. నీరజ్ నర్వాల్ కౌంటర్ మరియు కీలకమైన ఫైనల్ టాకిల్ ఢిల్లీకి సీజన్‌లో ఎనిమిదో విజయం కోసం నిలుపుకునేలా చేసింది.





## జపాన్ ఓపెన్.. రన్నరప్‌గా బోపన్న జోడీ

### ఫ్రాన్స్ చేతిలో 5-7 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ల్లో రోహన్ బోపన్న మరియు అతని జపాన్ భాగస్వామి టకేరు యుజుకి ఓటమిపాలై రన్నరప్‌గా నిలిచారు. టోక్యోలో జరిగిన వైల్డ్‌కార్డ్ ద్వయం కోసం డ్రీమ్ రన్ రెండవ సీడ్ హ్యూగో నైస్ (మొనాకో)-ఎడ్వర్డ్ రోజర్‌వాస్సెలిన్ (ఫ్రాన్స్) చేతిలో 5-7, 5-7 తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో గట్టి పోటీ ఎదురై అనేక బ్రేక్ పాయింట్లు, సుదీర్ఘ ర్యాలీలు జరిగాయి. కానీ నైస్ మరియు రోజర్‌వాస్సెలిన్ అనుభవం మరియు స్థిరత్వం చివరికి గెలుపును తెచ్చిపెట్టాయి.
క్వార్టర్ ఫైనల్స్‌లో వారు మూడవ సీడ్ మాక్సిమో గొంజాలెజ్ (అర్జెంటీనా) మరియు ఆండ్రెస్ మోల్టెని (అర్జెంటీనా) లను 7-6(5), 7-6(4) తేడాతో ఓడించారు. సెమీఫైనల్ మ్యాచ్ మరో నాటకీయ థ్రిల్లర్‌గా సాగింది. వారు టాప్ సీడ్స్, యుఎస్‌ఎకు చెందిన క్రిస్టియన్ హారిసన్ మరియు ఇవాన్ కింగ్‌లను 4-6, 6-3, 1-0 (18-16) తేడాతో ఓడించి మూడు మ్యాచ్ పాయింట్లను కాపాడుకున్నారు. 43 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియన్ ఓపెన్ మరియు మయామి మాస్టర్స్ టైటిళ్లను గెలుచుకున్న ఈ భారత స్టార్, ఇప్పుడు 64 కెరీర్ టూర్‌లెవల్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. మరియు 26 ఎటిపి డబుల్స్ టైటిళ్లతో సహా 537 టూర్‌లెవల్ డబుల్స్ విజయాలను సాధించాడు.

## వెస్టిండీస్ సిరీస్‌లో టీమిండియా నుంచి 11 మంది ఔట్

### ఛాంపియన్ టీమ్‌లో నలుగురికే ఛాన్స్



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 గెలిచిన తర్వాత టీమిండియా ఇప్పుడు స్వదేశంలో కొత్త సిరీస్ ఆడటానికి సిద్ధమవుతోంది. ఈ సిరీస్ కోసం భారత జట్టు జట్టును ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఛాంపియన్ జట్టు నుంచి నలుగురు ఆటగాళ్ళు మాత్రమే బరిలోకి దిగనున్నారు. ఆసియా కప్‌లో విజయం సాధించిన తర్వాత, టీం ఇండియా ఇప్పుడు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌పై దృష్టి పెట్టింది. శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలో, యువ, అనుభవజ్ఞులైన ఆటగాళ్ల బృందం అక్టోబర్ 2 నుంచి మైదానంలోకి దిగుతుంది. ఈ సిరీస్ భారత్‌లో జరుగుతుంది. ఇక్కడ కెప్టెన్సీ మాత్రమే కాకుండా ఆటగాళ్లను కూడా అప్‌డేట్ చేస్తారు. వాస్తవానికి ఆసియా కప్ విజేత భారత జట్టు నుంచి నలుగురు ఆటగాళ్ళు మాత్రమే ఈ సిరీస్‌లో ఆడతారు. మిగిలిన 11 మంది ఆటగాళ్ళు భారత టెస్ట్ జట్టులో లేరు. ఈ నలుగురు ఆటగాళ్ళు శుభ్‌మాన్ గిల్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్. వీరితో పాటు, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దుబే, సంజు శాంసన్, హర్షిత్ రాణా, రింకు సింగ్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జితేష్ శర్మ కూడా టెస్ట్ జట్టులో లేరు. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది. రెండవ మ్యాచ్ అక్టోబర్ 10న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రారంభమవుతుంది. ఈ సిరీస్ టీమిండియాకు కీలకం కానుంది. టీమ్ ఇండియా గత ఏడాది న్యూజిలాండ్‌తో జరిగిన చివరి స్వదేశీ టెస్ట్ సిరీస్, అక్కడ భారత జట్టు క్లీన్ స్వీప్‌ను చవిచూసింది. అయితే, ఆ సమయంలో రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ ఈ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో శుభమాన్ గిల్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. వెస్టిండీస్‌తో జరిగే ఈ టెస్ట్ సిరీస్ కోసం టీం ఇండియా జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, ఎన్ జగదీశన్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్ ఉన్నారు.

## ఖతార్ క్లాసిక్ స్క్వాష్‌లో అభయ్ ఓటమి, క్వార్టర్ ఫైనల్‌కు సుబ్రమణ్యం



**న్యూఢిల్లీ:** ఖతార్ క్లాసిక్ స్క్వాష్-2025లో భారత్ ప్లేయర్ అభయ్ ఓటమిచెందాడు. ఖతార్‌లోని దోహాలో జరుగుతున్న క్లాసిక్ స్క్వాష్‌లో భారత ఆటగాడు అభయ్ సింగ్ ఐదు గేమ్‌ల థ్రిల్లర్‌లో ఈజిప్టు ప్రపంచ 15వ ర్యాంకర్ ఫేర్స్ డెస్సౌకీ చేతిలో పరాజయం చెందాడు. గత రౌండ్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ మరియు ప్రస్తుత ప్రపంచ 5వ ర్యాంక్‌లో ఉన్న ఈజిప్ట్‌కు చెందిన కరీం గవాద్‌ను ఓడించిన ప్రపంచ 35వ ర్యాంక్‌లో ఉన్న అభయ్, డెస్సౌకీపై రెండుసార్లు ఆధిక్యంలోకి వెళ్లాడు. కానీ ఆ తర్వాత ఈజిప్షియన్ ఆటగాడు 66 నిమిషాల్లో 11-13, 11-5, 9-11, 11-3, 11-3 తేడాతో గెలిచాడు. అనేక ఆసియా క్రీడల పతక విజేత అయిన 27 ఏళ్ల అభయ్, తదుపరి అక్టోబర్ 5 నుండి న్యూయార్క్‌లో జరిగే పిఎస్‌ఎ కాంస్య ఈవెంట్‌లో ఆడనున్నాడు. అంతకుముందు, భారత్‌కే చెందిన రమిత్ టాండన్ మొదటి రౌండ్‌లో ఈజిప్ట్‌కు చెందిన టాప్ సీడ్ మోస్తఫా అసల్ చేతిలో 3-0 తేడాతో (4-11, 5-11, 4-11) ఓడిపోయాడు. కాగా మహిళల విభాగంలో, ఏడో సీడ్ మలేషియా శివసంగారి సుబ్రమణ్యం రెండవ రౌండ్‌లో బెల్జియంకు చెందిన నేలే గిలిస్‌ను 3-0 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో చోటు దక్కించుకుంది. ప్లాటినం స్థాయి టోర్నమెంట్‌లో శివసంగారి 11-8, 11-6, 11-5 తేడాతో గెలిచింది.

## వరల్డ్ పారా అథ్లెటిక్స్‌ఛాంపియన్‌షిప్..

### సంజయ్‌కి స్వర్ణం, సందీప్, యోగేష్‌కు రజతం



**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025, పురుషుల జావెలిన్ త్రో ఎఫ్ 44లో సందీప్ సంజయ్ సర్గర్ స్వర్ణంతో మెరవగా, సందీప్ చౌదరి రజతంతోను, పురుషుల డిస్కస్ ఎఫ్ 56లో యోగేష్ కథునియా వరుసగా మూడో రజతం సాధించాడు. న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మంగళవారం జరిగిన ఈ పోటీలో సంజయ్ తన వ్యక్తిగత బెస్ట్ 62.82 మీటర్లతో స్వర్ణం సాధించగా, చౌదరి సీజన్ బెస్ట్ 62.67 మీటర్లతో రజతం సాధించాడు. ఇక బ్రెజిల్‌కు చెందిన ఎడెనిల్సన్ రాబర్టో 62.36 మీటర్లు విసిరి కాంస్యం గెలుచుకున్నాడు, ఇది ఎఫ్42 విభాగంలో ప్రపంచ రికార్డు. ఈ పోటీలో పాల్గొన్న మరో ఇద్దరు భారతీయులు పుష్పేంద్ర సింగ్ (61.94 మీ.), మహేంద్ర గుర్జార్ (57.84 మీ.) వరుసగా 4, 7 స్థానాల్లో నిలిచారు. కాగా ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో రెండుసార్లు రజత పతక విజేత, అర్జున అవార్డు గ్రహీత అయిన భారత్ పారా అథ్లెట్ యోగేష్ కథునియా తన విజయాల జాబితాలో మరో ప్రశంసను జోడించాడు. తన రెండవ ప్రయత్నంలో సాధించిన 42.49 మీటర్ల అత్యుత్తమ త్రో తో, కతునియా రెండవ స్థానంలో నిలిచాడు. బ్రెజిల్‌కు చెందిన క్లాడినీ బాటిస్టా 45.67 మీటర్ల త్రోతో స్వర్ణం సాధించిన తర్వాత రెండవ స్థానంలో నిలిచాడు. గ్రీస్‌కు చెందిన కాన్‌స్టాంటినోస్ జౌనిస్ 39.97 మీటర్ల దూరంతో మూడో స్థానంలో కాంస్యం గెలుచుకున్నాడు. ఫ్రాన్స్, జపాన్‌లలో వరుసగా జరిగిన 2023, 2024 ఎడిషన్‌లలో పోడియంను పూర్తి చేసిన తర్వాత, పురుషుల డిస్కస్ ఎఫ్ 56లో యోగేష్ వరుసగా ఇది మూడో రజతం.

## భారత్ ఆర్థికవృద్ధి 6.5% మాత్రమే!

### ఆసియా అభివృద్ధి బ్యాంకు అంచనా

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 30:** భారత్ ఆర్థికవృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.5శాతంగా మాత్రమే ఉంటుందని ఆసియా అభివృద్ధి బ్యాంకు అంచనావేసింది. తొలిత్రైమాసికంలో 7.8శాతం వృద్ధినమోదయినా మొత్తం ఏడాదికి వృద్ధిరేటు 6.5శాతం మాత్రమేనని తెలిపింది అమెరికా సుంకాలు, భారత్ ఎగుమతులు తగ్గుతుండటంతో రెండో అర్ధసంవత్సరంలో ఈ ప్రభావం ఉంటుందని ఎడిబి వెల్లడించింది. ఏప్రిల్‌లో విడుదలచేసిన నివేదికలో భారత్ వృద్ధి ఏడుశాతం అని ప్రకటించిన ఎడిబి ఇపుడు తాజాగా 6.5శాతం ఉన్నట్లు తెలిపింది. తొలిత్రైమాసికంలో జిడిపి వృద్ధి 7.8శాతంగా ఉంది. వినియోగం పెరగడం, ప్రభుత్వ వ్యయం పెరగడంవల్లనే వృద్ధి ఎగువకు వెళ్లిందని అయితేఅమెరికా ట్యారిఫ్‌లవల్ల ఎగుమతులు తగ్గి వృద్ధిక్షీణిస్తుందని ప్రత్యేకించి రెండో అర్థభాగంలోను, 2027లోను ఈ క్షీణత నమోదవుతుందని అంచనావేసింది.




అయితే ఈప్రభావాన్ని దేశీయ డిమాండ్, సర్వీస్ ఎగుమతులు కొంతమేర భర్తీచేయగలవని తెలిపింది. అలాగే ఆర్థికలోటు కూడా బడ్జెట్ అంచనాలు 4.4శాతంకంటే ఎక్కువ ఉంటుందని ఎడిబి తెలిపింది. పన్నురాబడుల వృద్ధిమందగించడం, జిఎస్టీ కోతలు వంటివి వాస్తవ బడ్జెట్‌ను కొంతమేర ప్రభావితంచేస్తాయి. నికరంగాచూస్తే ఆర్థికలోటు జిడిపిలో 4.7శాతంవరకూ ఉంటుందని అలాగే కరెంటు ఖాతా లోటు 0.6శాతం మేర పెరుగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 0.9శాతంగా ఉంటుందని, 2027లో 1.1శాతానికి నమోదవుతుందని ఎడిబి అంచనావేసింది. ఇక పన్నురాబడులు కూడా 7.5శాతం తగ్గినట్లు అంచనా వేసింది. సెంట్రల్‌బ్యాంకునుంచి అందిన డివిడెండ్ల కారణంగా 4.8శాతం పెరిగి 2.7 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. వ్యయం కూడా 20.2శాతంపెరిగిందని తెలిపింది. సబ్సిడీలు 9.6శాతం మేర తొలిత్రైమాసికంలో తగ్గాయి. ఎరువుల సబినసడీలు మాత్రం 36.9శాతంపెరిగాయి. ఇక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రభావం కూడా జిడిపి వృద్ధిపై ఉంటాయని ఎడిబి స్పష్టంచేసింది.

## రూ.5.98 లక్షలకోట్లకు పెరిగిన ఆర్థికలోటు!

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 30:** కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలవరకుగాను జమాపద్దులు నివేదిక విడుదలచేసింది. మొత్తంగా ఆగస్టు నెలాఖరునాటికి రూ.12.83 లక్షలకోట్లు రాబడులు సాధించింది. 2025-26 బడ్జెట్ అంచనాల్లో 36శాతం రాబడులు సాధించినట్లు కేంద్రం స్పష్టంచేసింది. ఈ మొత్తంలో 8.10 లక్షలకోట్లు పన్ను రాబడులు కాగా రూ.4.40 లక్షలకోట్లు పన్నేతర రాబడులు ఇక 31,970 కోట్లు రుణాలకిందకు రాని ఇతర రాబడులుగా ఉన్నాయి. ఈ మొత్తంలో 5.30 లక్షలకోట్లను రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల్లో వాటాగా బదలీచేసింది. ఈమొత్తం గత ఏడాది కంటే 74,431 కోట్లు ఎక్కువ ఉన్నట్లు కూడా తేలింది. ఇక ప్రభుత్వం ఆగస్టువరకూ చేసిన మొత్తం వ్యయం చూస్తే 18.81 లక్షలకోట్లుగా ఉంది. 2025-26 బడ్జెట్ అంచనాల్లో 37.1శాతం వరకూ వ్యయం జరిగినట్లు తేలింది. ఈ మొత్తంలో 14.49 లక్షలకోట్లు రెవెన్యూ ఖాతాలో ఉంటే మరో 4.32 లక్షలకోట్లు మూలధన వ్యయం ఖాతాలో ఉంది. మొత్తం రెవెన్యూ వ్యయంలో రూ.5.29 లక్షలకోట్లు వడ్డీచెల్లింపులు, రూ.1.50 లక్షలకోట్లు మేజర్ సబ్సిడీలకు వెళుతోంది. ఇక మొదటి ఐదునెలల్లో ఈ ఏడాది ఆర్థికలోటు 5.98 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదయిన 27శాతానికి మించి 38.1శాతంగా ఉన్నట్లు ప్రభుత్వ నివేదికలు చెపుతున్నాయి.

### నవంబరునుంచి ఎస్‌బిఐ కార్డ్ ఛార్జీలు పెంపు!





**ముంబయి,సెప్టెంబరు 30:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ ఎస్‌బిఐ కార్డ్ రుసుములు పెంచుతున్నట్లు తెలిపింది. ఫీ స్ట్రక్చర్, ఇతర ఛార్జీలను సవరించినట్లు నవంబర్ 1 నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు ఎస్‌బిఐ కార్డ్ తెలిపింది. ఎడ్యుకేషన్ సంబంధిత పేమెంట్లు, వాలెట్ లోడింగ్ వంటి ఎంపిక చేసిన ట్రాన్సాక్షన్లకు ఈ కొత్త ఛార్జీలు వర్తిస్తాయని ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు యూజర్లు తప్పనిసరిగా కొత్త ఛార్జీలు తెలుసుకోవాలని సూచించింది. క్రెడ్, చెక్, మొబి క్విక్ వంటి థర్డ్ పార్టీ యాప్స్ ద్వారా చేసే ఎడ్యుకేషన్ సంబంధిత పేమెంట్లపై కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. ట్రాన్సాక్షన్ మొత్తంలో 1 శాతం ఫీజు ఉంటుందని ఎస్‌బిఐ కార్డ్ తెలిపింది. నేరుగా స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలకు నేరుగా పిఒఎస్ ద్వారా పేమెంట్లు చేస్తే ఎలాంటి ఛార్జీలు ఉండవని తెలిపింది. రూ.1000 దాటి వాలెట్ లోడింగ్ ట్రాన్సాక్షన్లు చేస్తే 1 శాతం ట్రాన్సాక్షన్ అమోంట్ ఛార్జీ పడుతుంది. ఎంపిక చేసిన మెర్చంట్ కోడ్స్ పరిధిలోని ట్రాన్సాక్షన్లకు కొత్త ఛార్జీలు వర్తిస్తాయని ఎస్‌బిఐ కార్డ్ తెలిపింది. క్యాష్ పేమెంట్స్, చెక్ పేమెంట్స్, కార్డ్ రీప్లేస్మెంట్, లేట్ పేమెంట్ వంటి వివిధ సేవలకు ఫీ, ఛార్జీలు వసూలు చేస్తోంది ఎస్‌బిఐ కార్డ్. అయితే, ఆయా ట్రాన్సాక్షన్ల ఛార్జీలను ప్రస్తుతానికి మార్చలేదు. ప్రస్తుతానికి క్యాష్ పేమెంట్ ఫీ రూ.250గా ఉంది. అలాగే పేమెంట్ ఆలస్యమేతం 2 శాతం ఛార్జీలు పడతాయి.

## రూ.11,500 కోట్లకు ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ

### అక్టోబరు ఏడున మార్కెట్లకు రాక





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఎల్జీ ఎలక్ట్రానిక్స్ అక్టోబరు ఏడో తేదీ ఐపిఒకు వస్తున్నట్లుప్రకటించింది. ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఇప్పటికే డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. ఇష్యూధరను బుధవారం ప్రకటిస్తామని యాంకర్ బుక్ వివరాలు కూడా అక్టోబరు ఆరోతేదీ వెల్లడిస్తామని వెల్లడించారు. ఆఫర్ ఫర్ సేల్ కింద 10,18,15,859 ఈక్విటీ వాటాలను రూ.10 ముఖవిలువతో ఐపిఒకు తెస్తోంది. దక్షిణకొరియా ప్రమోటర్ సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇంక్ ఈ అమ్మకాలు చేపట్టింది. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఈ ఐపిఒనుంచి 1.3 బిలియన్ లేదా 11,500 కోట్ల రూపాయలు సమీకరించాలని నిర్ణయించింది. కంపెనీ విలువలు తొమ్మిది బిలియన్ డాలర్లుగా నిర్ణఇంచారు. అంతకుముందు 15 బిలియన్ డాలర్లనుంచి విలువలను కుదించారు. భారత సంస్థలో 15శాతం వాటాను విక్రయించాలనిచూస్తోంది. టాటాక్యాపిటల్ తర్వాత మూడో అతిపెద్ద కంపెనీగా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వస్తోంది. టాటాక్యాపిటల్ రూ.15,500 కోట్లతో వస్తున్న సంగతి తెలిసిందే. అలాగే హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ 12,500 కోట్లు జూన్‌లోనే రాబట్టింది. హుండై మోటార్ తర్వాత రెండో దక్షిణకొరియా ఐపిఒగా చెపుతున్నారు. హుండై గత ఏడాదే 27,800 కోట్లనిధులు సమీకరించింది. ఇపుడు ఎల్జీ హ్యావెల్స్ హ్యావెల్స్ ఇండియా, వోల్టాస్, విర్ల్‌పూల్ ఇండియా, బ్లూస్టార్ ఇతరులతో పోటీగా ఉంది. 50శాతం వాటాలు అర్హత పొందిన సంస్థాగత బిడ్డర్లకు కేటాయించారు. 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లు, మిగిలిన 15శాతం ఇతరులకు కేటాయించారు. యాక్సిస్ క్యాపిటల్, సిటీగ్రూప్ గ్లోబల్‌మార్కెట్స్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ, జెపిమోర్గాన్ ఇండియా బిఒఎఫ్ఎ సెక్యూరిటీస్ లీడ్‌మేనేజర్లుగా ఉన్నారు. కెఫిన్ టెక్నాలజీస్‌రిజిస్ట్రారుగా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ నియమించుకుంది.



## పెరుగుతున్న విదేశీ రుణభారం

**ముంబయి, సెప్టెంబరు 30:** భారత విదేశీ రుణ భారం పెరుగుతోంది. 747.2 బిలియన్ డాలర్లకు చేరింది. 2025 మార్చి నెలాఖరుతోపోలిస్తే 11.2 బిలియన్ డాలర్లు పెరిగినట్లు ఆర్‌బిఐ తన నివేదికలో పొందుపరిచింది. విదేశీ రుణాలు జిడిపి నిష్పత్తితో పోలిస్తే 18.9శాతంగా ఉన్నాయి. మార్చి నెలాఖరుకు 19.1శాతం ఉన్న ఈ నిష్పతి వాటా జూన్ నెలాఖరునాటికి కొంతమేర సర్దుబాటు అయి 18.9శాతంగా ఉంది. డాలరుతో రూపాయి మారకం విలువల వల్లకూడా కొంతమేర ఎక్కువభారం ఉన్నట్లు కనిపించింది. అంతేకాకుండా ఇతర మేజర్ కరెన్సీలు యెన్, యూరో వంటి వాటి ప్రభావం కూడా ఉంది. స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్)లు 5.1 బిలియన్ డాలర్ల వరకూ ఉంది. డాలర్ రూపాయి విలువలను పరిగణనలోనికి తీసుకుంటే బాహ్యరుణాలు 6.2 బిలియన్ డాలర్లు పెరిగాయని ఆర్బీఐ తన నివేదికలోస్పష్టంచేసింది. ఇక దీర్ఘకాలిక రుణ భారం కూడా 611.7 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 2025తో పోలిస్తే జూన్ చివరినాటికి 10.3బిలియన్ డాలర్లు పెరిగినట్లు ఆర్బీఐ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి.

## ఎనిమిదోరోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలే!

### ఆర్బీఐ సమీక్షపైనే ట్రేడర్ల ఫోకస్



**ముంబయి, సెప్టెంబరు 30:** ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు ఎనిమిదోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఎన్ఎస్ఇ నెలవారీ ఫ్యూచర్ ఆప్షన్ల కాలపరిమితి ముగియడం, ఆర్‌బిఐ ఎంపిసి సమీక్ష వివరాలకోసం ఆతృత వంటివి సూచీలను వెనక్కినెట్టాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే మొగ్గు చూపించారు. నిఫ్టీ 24,650 దిగువననే ముగిసింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా షేర్లు దిగజారితే పిఎస్‌యు బ్యాంకులు, మెటల్, ఆటో కౌంటర్లు లాభాల్లో ముగిసాయి. మార్కెట్లకు రానున్న రోజుల్లో కంపెనీ రాబడులు,ట్యారిఫ్ విధానాలు కీలకం అవుతున్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 97.32 పాయింట్లు క్షీణించి 80,267.62 వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 23.80 పాయింట్లు క్షీణించి 24,611.10 వద్ద ముగిసింది. బిఎస్ఇలో 2047 కంపెనీల షేర్లు పెరిగితే 2046 షేర్లు క్షీణించాయి. మొత్తం 175 కంపెనీల షేర్లు మాత్రం యధాతథంగా ఉన్నాయి. మిడ్‌క్యాప్‌సూచీ 0.04శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచీ స్థిరంగా కొనసాగింది. పదేళ్ల బెంచ్‌మార్క్ బాండ్లు 0.08శాతంపెరిగి 6.57కు చేరాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి చెలామణి 88.76గా నడిచింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో కొంతమేరక్షీణించింది. 0.31శాతంతగ్గి 1,15,085 కి చేరింది. అమెరికా పదేళ్ల బాండ్ల మార్కెట్‌లో 0.22శాతంక్షీణించి 4.132 వద్దనే రాబడులు నిలిచ్చాఇయ. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు 62 సెంట్లు తగ్గి బ్యారెల్‌కు 66.47 డాలర్లుగాక ఒనసాగింది. విదేశీ మార్కెట్లలో యుఎస్ డౌజోన్స్ సూచీ 112 పాయింట్లు క్షీణించింది. యూరోపియన్ మార్కెట్లు మంగళవారం క్షీణతలోనే ముగిసాయి.ఆసియా మార్కెట్లు మాత్రం మిశ్రమంగా ఉన్నాయి. ఇక ఆనంద్‌రాఠి షేర్లు 445.65గాబిఎస్ఇలో నడిచాయి. 414 వద్దలిస్ట్ అయితే 7.64 ప్రీమియంతో కొనసాగింది. సోలార్ వరల్డ్ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లుకూడా బిఎస్ఇలో 323.20గా ఉన్నాయి. 15.51 డిస్కౌంట్‌ధరకే వెళ్లాయి. ఇక శేషసాయి టెక్నాలజీస్ 411.50కి కొనుగోళ్లు జరిగాయి. 423 ఇష్యూధర అయితే 3.31 డిస్కౌంట్‌కేవెళ్లాయి. డిసిఎక్స్ సిస్టమ్స్ 2.42శాతంపెరిగాయి.భెల్ 1.97శాతం పెరిగితే అతిశయ్ కంపెనీ 1.61శాతం, డిసిఎక్స్ సిస్టమ్స్ 2.42శాతం పెరిగాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.

"అది 'Engineering' అయినా, 'B.Sc. Degree' అయినా, మా అబ్బాయికి కావలసింది 'Campus Drive'లో 'ఉద్యోగం'"
ఇదే ప్రతి తల్లి , తండ్రి కోరిక, ఆకాంక్ష...

ఇంజనీరింగ్ కంటే ఒక సంవత్సరం ముందుగానే, అంటే 3 సంవత్సరాలకే...
5వ సెమిస్టర్‌లో ఉండగానే, 6వ సెమిస్టర్ రాకుండానే ఉద్యోగాలు అందిస్తున్న సంస్థ...
ఒక్క విద్యాసంవత్సరం (2024-25)లోనే అత్యధిక 37 MNC కంపెనీలచేత Campus Drives నిర్వహించిన సంస్థ...
ఈ విద్యాసంలో ఇప్పటివరకు రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే అత్యధికంగా 92% విద్యార్థులకు
15120+ PLACEMENTS సాధించిన సంస్థ...

ADITYA ENLIGHTENS THE NESCIENCE
ఆదిత్య డిగ్రీ కాలేజి

OUR BEST PACKAGES & PLACEMENTS

| | | | | | |
|---|---|---|---|---|---|
| TCS | - 1954 | EY (Ernst & Young) | Rs. 13.50 Lakhs | BHANZU | Rs. 7.00 Lakhs |
| WIPRO | - 1689 | IMPERIAL | Rs. 12.50 Lakhs | FRACTAL | Rs. 6.50 Lakhs |
| INFOSYS IT | - 586 | INTELLIPAAT | Rs. 09.00 Lakhs | TEACHNOOK | Rs. 6.00 Lakhs |
| LTIMINDTREE | - 215 | ACMEGRADE | Rs. 08.50 Lakhs | ZOLOSTAYS | Rs. 6.00 Lakhs |
| DELOITTE | - 170 | MYCAPTAIN | Rs. 08.30 Lakhs | EDUHOLIC | Rs. 5.50 Lakhs |
| ACCENTURE | - 147 | EDU-VERSITY | Rs. 8.00 Lakhs | MILEKAL | Rs. 5.10 Lakhs |

ఉద్యోగాలు సాధించిన ప్రతి విద్యార్థి వివరములు కాలేజీ వెబ్‌సైట్ (www.aditya.ac.in/degree) లో పూర్తిగా ఇవ్వబడ్డాయి.

New Courses @ ADITYA
B.Sc. ✦ COMPUTER SCIENCE ✦ DATA SCIENCE ✦ ARTIFICIAL INTELLIGENCE ✦ ANIMATION ✦ FISHERIES ✦ B.COM (C.A.)
BCA ✦ GENERAL ✦ DATA SCIENCE
BBA ✦ GENERAL ✦ BUSINESS ANALYTICS ✦ DIGITAL MARKETING

మొదటి సంవత్సరం, మొదటిరోజు నుండి క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ఇవ్వడం 'ఆదిత్య' ప్రత్యేకత
'ఆదిత్య' డిగ్రీ అంటేనే కార్పొరేట్ ఉద్యోగాలు అంటేనే లక్షల జీతాలు
కాకినాడలో బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదు.
బస్సు సదుపాయం కలదు.

ADITYA DEGREE COLLEGES
KAKINADA | RAJAMAHENDRAVARAM

| Co-Ed. | WOMEN'S | ASCS | ASMS | Co-Ed. | WOMEN'S | B-SCHOOL | ANIMATION |
|---|---|---|---|---|---|---|---|
| 79970 86667 | 70369 66663 | 94404 42223 | 99891 76661 | 90003 76664 | 99639 76665 | 73966 62337 | 79978 16664 |

| AMALAPURAM Co-Ed. | TUNI Co-Ed. | PALAKOL Co-Ed. | ELURU Co-Ed. | ELURU Co-Ed. | BHIMAVARAM Dirusumarru Road | BHIMAVARAM J.P. Road | TADEPALLIGUDEM Co-Ed. |
|---|---|---|---|---|---|---|---|
| 79972 76665 | 79976 76665 | 91771 76660 | 79970 76664 | 79970 76663 | 73863 66602 | 79972 56662 | 79972 76661 |


# యూరియా సరఫరా పై అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు

**- పిఎసిఎస్ చైర్ పర్సన్ సూర్యనారాయణమూర్తి**
**- అంబాజీపేట సొసైటీ మహాజనసభ**



**అంబాజీపేట , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
యూరియా సరఫరాపై వైసీపీ చేస్తున్న సత్య ప్రచారాన్ని రైతులు,ప్రజలు నమ్మొద్దని అంబాజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రీ సభ్య కమిటీ చైర్పర్సన్ అరిగెల సూర్యనారాయణమూర్తి (సూరిబాబు) అన్నారు. అంబాజీపేట సొసైటీ కార్యాలయంలో మహాజనసభ చైర్ పర్సన్ సూరిబాబు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియాను అవసరమైన మేరకు రైతులే పట్టుకువెళితే యూరియా కొరత రాదని, రైతులు, కౌలు రైతులు కాని వారు కూడా ఆధార్ కార్డును చూపించి తీసుకెళు తున్నారని, ఆధార్ కార్డు స్థానంలో పట్టాదార్ పాస్ పుస్తకం, లేదా జిరాక్స్ కాపీ చూపించమని అడుగుతున్న తమ సిబ్బందిపై నిజమైన రైతులు కాని వారు తిరగబడుతున్నారన్నారు. ప్రతి చోట ఇదే విధానాన్ని అవలంబించి, కృత్రిమ కొరత సృష్టించి కూటమి ప్రభుత్వంపై నిందారోపణలు చేస్తున్నారని ఆరోపించారు.సంఘంలో 12 14 మంది సభ్యులు ఉన్నారని, వారు సొసైటీ ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని చైర్పర్సన్ సూరిబాబు కోరారు. మండల వ్యవసాయాధికారి కె.ధర్మ ప్రసాద్ మాట్లాడుతూ మండలానికి గతంలో 600 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసే వారిని, ఈ ఏడాది 896 మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం అందించిందన్నారు. ప్రతి యూరియా బస్తాపై సుమారు రూ.1700 లు సబ్సిడీ ఉండటంతో రూ. 240 కే యూరియా బస్తా రావడంతో ప్రస్తుత పంటతోపాటు రాబోయే పంటకు కూడా కొనుగోలు చేసి దాచుకుంటున్నారని తెలిపారు. మండలంలో ఎక్కువగా సాగు చేస్తున్న అరటి తోటలతో పాటు కొబ్బరి తోటలకు యూరియానే వినియోగించడంతో సరపరా కొంత ఆలస్యం అయ్యిందన్నారు. యూరియా ను అధికంగా వాడడం వలన నీటి కాలుష్యం పెరుగుతుందని, దాని స్థానంలో నానో యూరియా, నానో డిఏపి ఉపయోగించాలన్నారు. ప్రస్తుతం యూరియా అందుబాటులో ఉందన్నారు. వ్యవసాయ యంత్ర పరికరాలపై గతంలో ఉన్న 13 శాతం జిఎస్టి, ఇప్పుడు 5 శాతానికి తగ్గించడంతో ధరలలో వ్యత్యాసం ఉండడంతో వ్యవసాయ యంత్ర పరికరాలు కొనుగోలు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని ఏఓ ధర్మ ప్రసాద్ తెలిపారు. డిసిసిబిలో కుదవపెట్టిన బంగారంపై ఎక్కువ శాతం వడ్డీని వేస్తున్నారని, దాంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాకలగరువు ఎంపీటీసీ సభ్యుడు వాకపల్లి దొరబాబు సభా దృష్టికి తీసుకువచ్చారు. కమర్షియల్, నేషనల్ బ్యాంకుల కన్నా సొసైటీల ద్వారా డిపాజిట్లపై 8.5 శాతం వడ్డీని ఇస్తున్నామని,అందుకే బంగారం రుణంపై 9.9 వడ్డీ వేస్తున్నారని డిసిసిబి అంబాజీపేట బ్రాంచ్ మేనేజర్ బి.నాగేశ్వరరావు సభ్యులకు వివరించారు. పలువురు సభ్యులు వివిధ అంశాలను సభా దృష్టికి తీసుకు వచ్చారు. అంతకుముందు సొసైటీ సీఈవో కుంపట్ల అయ్యప్ప నాయుడు సొసైటీ లావాదేవీల ఆర్థిక నివేదికను సభకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యులు ఉందుర్తి సత్యనారాయణ,పితాని వెంకట సత్యప్రసాద్, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచిలు నాగాబత్తుల శాంతకుమారి,మద్దింశెట్టి దొరబాబు, రైతులు ముత్యాల జమీలు, మేడిది శ్రీనివాసరావు,మైపాల తాతాజీ,గూడాల ఫణి, వడ్లమాని పద్మావతి, అరిగెల బలరామమూర్తి, కొర్లపాటి కోటబాబు, దొమ్మేటి సత్యమోహన్, పొట్టుపోతు స్వామినాయుడు, పితాని ఆనందరావు, వాసంశెట్టి శ్రీనివాసరావు, గణపతి బాబి,పేరాబత్తుల పెద్ద సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత



**అంబాజీపేట , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గాష్టమని పురస్కరించుకొని స్థానిక బస్ స్టేషన్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు చంద్రమౌళి సుబ్రమణ్య శర్మ బ్రహ్మత్వంలో ఆయన కుమారులు ధనుష్, కామేశ్వరశర్మలు అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరిగా ప్రత్యేకంగా అలం కరించారు.అలాగే మాచవరం శివారు కోరివారి అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ భువనేశ్వరీ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని 'మహాచండీ 'గా ఆలయ అర్చకులు డి. ప్రవీణ్ శర్మ అలం కరించారు. మంగళవారం కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకున్నారు.

**కుంకుమ పూజలు..11 కేజీల లడ్డు పాట రూ.76,200లు..**

దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమిని పురస్కరించుకుని మంగళవారం శ్రీ వీణా శ్యామలాంబ సమేత చంద్రశేఖరస్వామి కల్యాణ మండపంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.ప్రముఖ వేద పండితులు యలమంచలి సుబ్రహ్మణ్య శర్మ బ్రహ్మత్వంలో కుంకుమ పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ అన్న ప్రసాద వితరణ జరిగింది. అనంతరం అమ్మవారి లడ్డు పాటను నిర్వహించారు. సుమారు 10 మంది యువకులు బృందంగా ఏర్పడిఅమ్మవారి వద్ద ఉంచిన ప్రసాదంలడ్డును రూ.76,200లకు పాడుకున్నారు.కాగా 11కేజీల లడ్డును అంబాజీపేటకు చెందిన దినేష్ టూర్స్, ట్రావెల్స్ ఏజెన్సీ నిర్వాహకులు యంగలి శ్రీనివాసరావు అమ్మవారికి భక్తితో సమర్పించారు.

# వాడపల్లి వెంకన్నే సర్వస్వం..స్వామివారి సేవలో తరిస్తూ

**- భక్తి ప్రపత్తిని చాటుకున్న మహా భక్తురాలు,సరిదేభాను**



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మహా భక్తురాలు సొంతిల్లు లేదు స్వామివారి ఆలయమే ఇల్లుగా భావించి దేవాలయంలో ఏదో మూల పడుకుంటూ స్వామివారి సేవ చేసుకుంటూ నా అంటూ ఎవరూ లేకపోయినా వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారే నా కుటుంబం అనుకుంటూ ఆయన సేవలో తరిస్తున్న ఒక మహా భక్తురాలి దాతృత్వం అందరికీ ఆదర్శం. సరిదే భాను వాడపల్లి దేవాలయంలో ఒక చిరుద్యోగి దేవాలయంలో పనిచేసుకుంటూ అక్కడే ఉంటూ తనకు వచ్చిన జీతాన్ని దాచుకుంటూ స్వామివారి నుండి తీసుకున్న జీతాన్ని స్వామివారికి విరాళంగా ఇస్తూ మొదటిసారిగా లక్ష రూపాయలు స్వామివారికి నిత్యాన్నదానానికి విరాళం ఇచ్చి మరొక్కసారి 50,000 విరాళం ఇచ్చి మళ్లీ ఇప్పుడు 50,116 విరాళం స్వామివారి నిత్యాన్నదానానికే ఇచ్చి స్వామి వారి పట్ల తనకున్న భక్తి ప్రపత్తిని చాటుకున్న మహా భక్తురాలు సరిదే భాను. సాధారణ ఇంటిలో జన్మించి సాధారణ ఉద్యోగిగా సాధారణ జీవితం గడుపుతూ సంపాదన మొత్తాన్ని స్వామి వారికి ఇచ్చిన సరిదే బాను ను ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారినల్లం సూర్య చక్రదరరావు ఆ భక్తురాలు దాతృత్వానికి దుస్సాలువతో సత్కరించి, స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

# విశాలాక్షి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**శంఖవరం , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకత సంతరించుకుంటుంది. మండలంలోని కత్తిపూడి లో వేంచేసి ఉన్న కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని నిత్యం వివిధ రూపాల్లో ఆలయ పురోహితులు ర్యాలీ సుబ్రహ్మణ్యం కుమార్ శర్మ అలం కరిస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారికి ప్రీతికరమైన దుర్గాష్టమని పురస్కరించుకుని ఆలయంలో సహస్ర అష్టోత్తర పూజలు నిర్వహించారు. అమ్మవారిని గాజులతో సుందరంగా అలంకరించారు ప్రతి సంవత్సరం దుర్గాష్టమి రోజున ఆలయంలో విద్యార్థులచే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా విద్యార్థులచే సరస్వతి పూజలు మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించామని పురోహితులు తెలిపారు అదేవిధంగా అక్షరాస్య కార్యక్రమం నిర్వహించే విద్యార్థులకు ఆలయ కమిటీ తరఫున ఉచితంగా పలకలు బహుకరించామని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# శ్రీ బగళాముఖిదేవి అమ్మవారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసిన మురళీ రాజు



**ప్రత్తిపాడు , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరు మురళి రాజు కుటుంబ సమేతంగా కాకినాడ శ్రీపీఠంలోని శతకోటి కుంకుమార్చనలో పాల్గొన్నారు.కాకినాడ శ్రీ పీఠం లో విజయదశమి దేవీ శరన్న నవరాత్రులు మహోత్సవంలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం వెళ్లిన మురళి రాజుకు శ్రీ పీఠం ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. నవరాత్రులు సందర్భంగా జరుగుచున్న మహాశక్తి యాగం,హోమములు,విశేష పూజ,శతకోటి కుంకుమార్చన,లక్ష నిమ్మకాయల పూజ పాల్గొని శ్రీ బగళాముఖిదేవి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ విశేష పూజల్లో ముదునూరి సతీమణి ప్రత్తిపాడు మాజీ జడ్పిటిసి ముదునూరి లోవ లక్ష్మి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అలరించిన శ్రీనిజ నృత్యం



**కాజులూరు ( కోనసీమ బ్యూరో ) , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
దేవీ నవరాత్రుల లో భాగం గా కాజులూరు మండలం కోలంక గ్రామం లో మంగళవారం శ్రీ దేవీ భక్తమండలి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా శ్రీనిజ భరతనాట్యం ప్రేక్షకులను అలరించింది.ఈ సందర్భం గా గ్రామస్థులు శ్రీనిజ ను అభినందించారు.

**బాణాసంచా పేలి ఇద్దరు మృతిచెందిన ఘటనపై మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి**

**కోనసీమ బ్యూరో , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త )**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం నియోజకవర్గం,అయినవిల్లి మండలం విలస గ్రామంలో బాణాసంచా పేలి ఇరువురు మృతి చెందిన ఘోర ప్రమాదం పై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కిరాణా షాపులో దీపావళి మందు సామాగ్రి పేలి భార్యాభర్తలు మృతి చెందడం, వారి కుమారుడికి తీవ్రగాయాలు కావడం పట్ల మంత్రి సుభాష్ విచారం వ్యక్తం చేశారు. విలస గ్రామానికి చెందిన కంచర్ల శ్రీనివాసరావు (50), సీత (48) లు మందు గుండు సామాగ్రి పేలి మృతి చెందిన విషయం తనను కలిసి వేసిందని ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారి కుమారునికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ తో మంత్రి మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రెవిన్యూ పోలీస్ అధికారులు చర్యలు గైకొనాలని ఆదేశించారు.

# ఏడువరాల భక్తులతో శోభిల్లిన వాడపల్లి

**- స్వామీవారి నిత్యాన్న పథకానికిరూ,2, 87,755లు విరాళం**
**- స్వామివారి ఒక్క రోజు ఆదాయం,రూ,5.46,లక్షలు**



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి మంగళవారం అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం మేలుకొలుపు,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఐశ్వర్య హెూమం, అష్టోత్తర శతనామావళి, నిత్య కళ్యాణం లలో ఏడు వారలు పూర్తి ఐన భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించు కుని అన్నప్రసాదాలు స్వీకరించారు. రాజమండ్రి ,హుకుంపేట చెందిన గాదిరాజు అనిల్ కుమార్ శర్మ వారి కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి రూ. 2,87, 755లు. అలాగే సఖినేటిపల్లి చెందిన సోమిశెట్టి సీతారత్నం వారి కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి రూ. 50,116లు విరాళంగా అందించారు.వారికీ ఆలయ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్.కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు,సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్, వై, శ్రీనివాస్ లు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేసారు. శనివారం వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా డిప్యూటీ కమీషనర్, కార్యనిర్వాహ్నాధికారి నల్లం సూర్య చక్రదరరావు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనందరావు ఆదేశాలతో మరిన్ని ఏర్పాట్లు చేసేవిధంగా కృషిచేస్తున్నారు.



# విలస ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే గిడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



**అంబాజీపేట , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన విషాదకర బాణాసంచా పేలుడు ఘటనపై పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అయినవిల్లి మండలం విలస గ్రామంలో ఉన్న కిరాణా షాపులో మంగళవారం సాయంత్రం జరిగిన బాణాసంచా పేలుడుతో భార్యాభర్తలు మృతి చెందడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కంచర్ల శ్రీనివాసరావు (50), సీత (48)దంపతులు మృతి తనను తీవ్రంగా కలచి వేసిందని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా అన్ని విధాలా ఆదుకొంటానని, గాయపడిన వారి కుమారుడు ప్రదీప్ కు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. హైదరాబాదులో ఉన్న ఆయన ప్రమాదం విషయం తెలిసిన వెంటనే క్షతగాత్రునికి ఉత్తమ వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఘటనా ప్రాంతంలో తగిన సహాయక చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి తోడుగా నిలవాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.

# విలస గ్రామంలో ఘోర ప్రమాదం..దీపావళి మందు సామాగ్రి పేలి భార్యాభర్తలు మృతి

**- కుమార్డుకి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు**





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త ) :**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస గ్రామంలో మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. ఓ ఇంటిలో ఉన్న దీపావళి మందు గుండు సామాగ్రి పేలి భార్యాభర్తలు కంచర్ల శ్రీనివాసరావు ( 50), సీత (48)మృతి చెందడంతో పాటు కుమార్డుకి తీవ్ర గాయాలయ్యాయి.దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.విలస గ్రామానికి చెందిన శ్రీనివాసరావు తన ఇంట్లో కిరణా షాప్ నిర్వహిస్తూ దీపావళి మందు గుండు సామాగ్రి నిల్వ చేశారు. మందు గుండు పేలుడు ధాటికి ఇల్లు ధ్వంసం కాగా, మృతదేహాలు ప్రహరీ గోడ మధ్యలో చిక్కుకుపోవడంతో బయటికి తీసేందుకు కష్టతరంగా మారిందన్నారు. తీవ్రంగా గాయపడిన కుమారుడుని అమలాపురం ఆసుపత్రికి తరలించారు.సంఘటనా స్థలాన్ని కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, పి. గన్నవరం సిఐ రుద్రరాజు భీమరాజులు పరిశీలించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps